# క్రిస్మస్ కాంతులు

"ప్రభువు దూత వారియొద్దకు వచ్చి నిలిచెను; ప్రభువు మహిమ వారిచుట్టూ ప్రకాశించెను" లూకా. 2:9.

గ్రంథకర్త

## యం. దేవదాసు అయ్యగారు

గుంటూరు -2021 చందా : 30.00

Bible Mission HQ Guntur

| | | | | |
|---|---|---|---|---|
| మొదటి | ముద్రణ | 2011 | ప్రతులు | 5000 |
| రెండవ | ముద్రణ | 2016 | ప్రతులు | 3000 |
| మూడవ | ముద్రణ | 2018 | ప్రతులు | 3000 |
| నాల్గవ | ముద్రణ | 2021 | ప్రతులు | 1000 |


ఇది దేవుడు, యం. దేవదాసు అయ్యగారికి బయలు పరచిన

# బైబిలు మిషను ప్రచురణ


ముద్రణ :

బైబిలు మిషను ప్రెస్, పెదకాకాని, గుంటూరు - 522 509.

ఫోన్ : 9949121777.


Bible Mission HQ Guntur

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. మహిమకాంతి | - | 1-3 |
| 2. క్రిస్మసు సంతోషము | - | 4-6 |
| 3. క్రిస్మసు సంభాషణ | - | 7-9 |
| 4. క్రిస్మసు సంభాషణ-2 | - | 10-12 |
| 5. క్రిస్మస్ మహోత్సవ సందేశం | - | 13-16 |
| 6. బేత్లెహేము బాలుని కథ | - | 17-19 |
| 7. క్రిస్మసు పంక్తి | - | 20-21 |
| 8. క్రిస్మసు - క్రీస్తు | - | 22-23 |
| 9. క్రిస్మసు పితామహులు | - | 24-27 |
| 10. క్రిస్మసు శుద్ధి | - | 28-29 |
| 11. క్రిస్మసు సిద్ధి | - | 30-33 |
| 12. జెకర్యా-దూత | - | 34-39 |
| 13. దేవుని బూర | - | 40-42 |
| 14. క్రిస్మసు వార్తా హరులు | - | 43-45 |
| 15. యేసుప్రభువు బిరుదులు | - | 46-49 |
| 16. యేసుప్రభువు వంశవృక్షము | - | 50-53 |
| 17. స మా ధా న ము | - | 54-55 |
| 18. వాగ్ధాన క్రిస్మసు | - | 56-57 |
| 19. క్రీస్తుజన్మ సమస్యలు | - | 58-59 |
| 20. క్రిస్మసు బోధ | - | 60-61 |
| 21. దైవ నక్షత్రము | - | 62-63 |
| 22. తూర్పుజ్ఞానుల విశ్వాసక్రియ | - | 64 |
| 23. ఒక క్రిస్మసు కథ | - | 65-66 |
| 24. జ్ఞానుల క్రిస్మసు | - | 67-70 |
| 25. నూతన సంవత్సరము | - | 71-73 |
| 26. నూతన సంవత్సర ప్రసంగము | - | 74-76 |
| 27. నూతన సంవత్సరము | - | 77-79 |
| 28. నూతన సంవత్సరము | - | 80-83 |
| 29. నూతన సంవత్సరము | - | 84-87 |
| 30. క్రిస్మస్ సంభాషణ (డ్రామా) | - | 88-89 |


Bible Mission HQ Guntur

### డిసెంబరు - 1వ తేదీ

# మహిమ కాంతి

### యెషయా 60:1-6; యోహాను 1:1-14; హెబ్రీ. 1:3-4.

సూర్యునిచుట్టూ గూడు, చంద్రునిచుట్టూ గూడు, నీళ్ళలో రాయివేస్తే చుట్టూ గుండ్రము ఏర్పడును. క్రిస్మస్ కథలోకూడా అట్టిది ఒకటి గలదు. ప్రభువు మహిమ వారిచుట్టు ప్రకాశించినది. సూర్యుని కాంతి ఎండ, చంద్రుని కాంతి వెన్నెల, దేవుని కాంతి మహిమ. గొల్లల దగ్గర దూత నిలువబడి యున్నారు గనుక గొల్లల చుట్టునున్న మహిమ దూతది అని అనుకొనవచ్చును. గాని బైబిలులో ప్రభువు అని ఉన్నది. గనుక అది దేవుని మహిమయే. గొల్లల చుట్టు ప్రకాశించెను. గొల్లలు దేవుని మహిమ పరచినారు గనుక గొల్లల వంటివారు దేవుని మహిమ చూడగలరు. గొల్లలు అనగా ఎటువంటివారు, యేసుప్రభువు వస్తారని కనిపెట్టుచున్నవారు. గనుక వారు ఆయన మహిమను చూడగలిగినారు. అలాగే ఆయన కొరకు కనిపెట్టువారు దేవుని మహిమను చూడగలరు. రాజాజ్ఞనుబట్టి మరియమ్మ బేత్లెహేము వెళ్ళవలసి వచ్చెను. గాని ఈ కార్యము జరిగించినవారు దేవుడే. పైకి చక్రవర్తి రప్పించినట్లు యున్నదిగాని ఇది కనబడని మహిమ.

ఒక కన్యక గర్భమందు దేవుడు జన్మించుట ఇదొక రకమైన మహిమ. మామూలుగా ఒక బిడ్డపుట్టితే మనుష్యులే కబురు చెప్పుతారు గాని అప్పుడైతే పరలోకమందు దేవదూతలు వచ్చి కబురు చెప్పినారు. దూతలే పాటలు పాడినారు. దూతలే ఈ కథలో భాగస్తులైనారు. ఇది ఒక రకమైన మహిమ. దేవుడు దిక్కులేనివాడుగా నుండెను. గొప్పవాడుగా కనిపించుటలేదు. పైకి ఆయన మన దేవుడుగా కనిపించుటలేదు. రక్షకుడు, ప్రభువు, క్రీస్తు పైకి ఈ బిరుదులు కనబడుటలేదు. యూదా జనాంగములో క్రీస్తు రావలెననియున్నది గాని పిశాచి యూదులచేత విగ్రహారాధన చేయించి చెరలోనికి వారు వెళ్ళునట్లు చేసెను. అనేకసార్లు పిశాచి ప్రభువు పుట్టకుండునట్లు ప్రయత్నములు చేసెను. గాని వాని ప్రయత్నములన్ని నిరర్థకమైపోయెను. చివరకు దేవుడు ఉద్దేశించిన జనాంగములో ఆ స్త్రీలో, రక్షకుడు జన్మించెను. మొదటి వరుసలో ప్రభువు మహిమ వారిచుట్టు నుండెను. కథలో మనకు దొరికిన మహిమలు వేరు.

Bible Mission HQ Guntur

గొల్లలు దూత మహిమను చూచి భయపడిరి గాని చివరకు బేత్లెహేము బాలుని చూడగలిగిరి. అలాగే విశ్వాసులు కూడా పడుతూ లేస్తూ మరల భక్తిగా ఉండి చివరకు మోక్షములోనికి వెళ్ళి ప్రభువును చూడగలరు.

1. గొల్లలు నమ్మినారు, 2. వెళ్ళుదామని మాట్లాడినారు 3. వెళ్లారు. అలాగే మనయందును జరుగును. ఇది మహా అద్భుతకరమైన మహిమ. గొల్లల చుట్టు మహిమ ఉన్నది. మహిమ దాటివెళ్లలేరు. మనము లోకములో దేవుని మహిమ చూడనిదే. నూతన యెరూషలేములోనికి వెళ్లలేము. ప్రతివారు తనయొక్క పూర్వస్థితిని ఇప్పుడు మారిన స్థితిని తలంచుకొని ఇది దేవుని మహిమ అనవలెను.

కిటికీగాని, తలుపుగాని తెరచినపుడు బయట ఎండ ఉంటే ఎండ లోపలపడును. వెలుగుంటే వెలుగుపడును. అలాగే యెహోవా కాంతి మనమీద నుండును యెషయా 60:1-6. ఇట్టి వారే పెండ్లికుమార్తె వరుసలోనివారు. ఆయన మహిమ నీమీద కనబడుచున్నది. చీకటి ఎవరిమీద ఉంటుందో వారు మోక్షమునకు వెళ్లలేరు. వెలుగు ఎవరిమీద ఉంటుందో వారే వెళ్లగలరు.

మేము బేత్లెహేమునకు ఎందుకు వెళ్లవలెను. చిన్నబాలుని ఎందుకు చూడవలెను? పశువుల తొట్టిని ఎందుకు చూడవలెను? అనివారు ప్రశ్నించలేదు గాని నమ్మినారు. లోకరక్షకుడు, పశువుల తొట్టిలోను, గుడ్డలలో చుట్టబడుట, పశువుల పాకలో జన్మించుట, పల్లెటూరిలో మన శిశువువలె ఎదుగుట, ఇదంతా దైవసంకల్పన, దేవుని కళ, దైవసంకల్పన ఎప్పుడూ డాబుగా యుండదు. మనము అనుకొనిన రీతిగా దైవసంకల్పన ఎప్పుడు ఉండదు. గాని ఆయన అనుకొన్నట్లుగానే ఉండును. అలాగే మనకునూ దైవదర్శనము కలుగును. మనమును దైవసంకల్పనద్వారా నూతన యెరూషలేమునకు వెళ్లగలము.

యోహాను 1:14 వచనములో వివరించబడెను. ఆ వాక్యమే శరీరధారియాయెను. యేసుప్రభువునకు వాక్యమని పేరు. శరీరధారి అనగా మనుష్యుడాయెనని అర్థము. మనమీద ప్రేమచేత ఆయనపుట్టెను. మనరూపము ధరించుకొనెను. ఆయనకు మనతో మాట్లాడవలెనని, మనకు కనబడవలెనని ఇష్టము గనుక శరీరము ధరించినపుడది నెరవేరినది. ఆదాము, హవ్వలు పరిశుద్ధులుగా నున్నందున దేవునిని చూడగలిగిరి, మాట్లాడగలిగిరి. పాపము

వచ్చినందున చూడలేకపోయిరి. అందరకు కనబడుటకు, మాట్లాడుటకు, రక్షించుటకు తానే మనుష్యుడాయెను. నీళ్లు త్రాగితే దాహము తీరునుగాని ఎట్లాతీరునో నాకు తెలియదు. తెల్ల అన్నము తింటే జీర్ణమై ఎర్రని రక్తము ఎట్లా అయినదో మనకు తెలియదు. అలాగే వాక్యమని బిరుదుగల ఆయన శరీరధారి ఎట్లాయెనో నాకు తెలియదు. గాని నమ్మవలెను. మనిషి ఆరంభములో పరిశుద్ధుడు. పాపము వచ్చినందున నష్టములు, మహిమ పోయినది. తోటలోనుండి వెళ్ళగొట్టబడుట, వ్యాధులు, దుఃఖములు చివరికి మరణము. పాపము వలన నరకము నుండి తప్పించవలెను అ పని నేను నరుడనై అన్ని నామీద వేసుకుంటానని చెప్పెను. బిడ్డకి ముల్లు గుచ్చుకుంటే తల్లి తీయను అంటదా? అట్లే నేను సింహాసనముమీదనే కూర్చుంటానని ఆయన అంటే మనము మోక్షమునకు వెళ్ళలేము. దేవుడు దేవుడుగానుంటే మేకులు కొట్టగలమా? నరుడై కొట్టించుకొని మోసినందున రక్షించగల వాడాయెను. మనిషైనాడు గనుక చావు కలిగియున్నాడు. దేవుడైనాడు గనుక మోక్షమునకు తీసుకొని వెళ్ళగలవాడాయెను. మనము ఆయనయందు పరిపూర్ణ విశ్వాసముంచిన యెడల తన శాంతి మనకిచ్చి ఆయన కాంతితో మనలను నింపి మహిమ మోక్షమునకు ఆకర్షించుకొనును! ఆమేన్.

---

**24-12-40లో రాజమండ్రిలో అయ్యగారు చేసిన ప్రసంగము**

**డిసెంబరు - 2వ తేదీ**

# క్రిస్మస్ - సంతోషము

**ధ్యానము:-** ఓ దయగల తండ్రీ! అక్కడనుండి ఇక్కడకు, ఇక్కడనుండి అక్కడకు ఆకాశమునుండి ఇక్కడకు, ఇక్కడనుండి అక్కడకు మధ్య రాయబారిగా క్రీస్తును ఇచ్చినావు. మా బంధువులు వేరు, వేరుచోట్ల ఉండగా వచ్చుచు పోవుచున్న సంబంధమువలె ఉన్నది.

4వేల సం॥ల సంబంధము. ఆవేళ గొల్లలకు కనబడేటట్లు తొట్టిలోకి వచ్చినావు. ఈవేళ నీవు ఇక్కడకు వస్తావు. దేవలోకమునకు, భూలోకమునకు గొప్ప సంబంధమున్నది. నీ కుమారుడు దిగినాడు, వారూ దిగినారు. ఇక దేవలోకము భూమిమీదయున్నది. భూమి ఎంత ధన్యత కలది! భూమిమీదకా? మనుష్యుల మీదకా? పశువుల మధ్యకా? ప్రజలు భూలోకము పుణ్యము చేసికొన్నదని ఆశ్చర్యపడే సంగతి అక్కడ నుండి ఇక్కడకు వచ్చుట పండ్లు కావలెనా? ధాన్యము కావలెనా? ప్రజలు కావలెనా? ఇది బాగా తెలిసినవారు ఆశ్చర్యపడుదురు.

ముందు ఒక దేవదూతయే వచ్చెను. ఎందుకంటే ఎక్కడ భయపడిపోదురో అని మార్గముగా వచ్చెను. తరువాత పరలోక పటాలమంతా దిగినారు. దేవుని కుమారుడువస్తే వారు రాకుందురా! పెద్ద సైన్యము వచ్చినది. గొల్లలను లెక్కపెట్టమంటే గొఱ్ఱలైతే, మనుష్యులైతే లెక్కపెట్టగలరు గాని దేవదూతలను లెక్కపెట్టగలరా! దేవదూతలు వచ్చిరి. గొప్ప పండుగ. భయపడితే భయపడిరిగాని గొప్ప పండుగ చేసిరి. దేవలోకములో దేవదూతల పండుగ. ఇక్కడకూడా పండుగ. నీ కుమారుని గురించి పండుగ చేస్తున్నామని నీకెంత సంతోషము అట్టి దీక్ష, అట్టి పట్టుదల, అట్టి మనోనిదానము మాకు కుదుర్చుము. త్రియేక దేవుడైవన ఓ తండ్రీ అనిపించుకొన్న తండ్రీ! కుమారుడు అనిపించుకొన్న తండ్రీ, పరిశుద్ధాత్మ అనిపించుకొన్న తండ్రీ! త్రియేక తండ్రీ! ఇక్కడ గొప్పదానికి స్తుతి. అన్ని గోళములకంటె, గొప్పవాడైన నీ కుమారుని పంపితివి. మేము ఏమని స్తుతి చేయగలము? గనుక మీరు ఒత్తిగిలండి అని దేవదూతలు వచ్చి స్తుతించిరి. దానిని రచించలేరు. రచించిన అదేమిమాట? ఎక్కడ పాడగలరు? ఎక్కడ కట్టగలరు? మేము మీ బదులు చేస్తామని చేసిరి. అది ఎంత గొప్పదో మాకేమి తెలుసును? విన్న గొల్లలకే బాగా తెలియదని, మేము అనుకొనుచున్నాము. ఈ వేళ ఆ దూతలు మా గదిలోకి వచ్చి కంఠత అవునట్లు “సర్వోన్నతుని” అని చెప్పితే, మాకు క్రొత్తగా యుండును. క్రొత్త బ్రాడ్‌క్యాస్టు, క్రొత్త గ్రాంఫోను, క్రొత్త సంగీతము అన్నీ క్రొత్తేగాని వాటికంటె దేవదూతల స్తుతి, మరీ క్రొత్త. మరీ గొప్ప. ఆ

మహిమ విషయములు ఎవరు చెప్పగలరు? ఒక్కరు ఎవరైనా? ఆ స్తుతి వివరం నేను చేస్తాను. వ్రాస్తాను అని వ్రాయగలరా? జీవితకాలమంతా పట్టును. అదీ చాలదు. వ్రాయలేరు. అది దేవదూతలు కట్టినది. వారు పాడినది. పాడగలము అంటే? మిక్కిలి ఆశ్చర్యము. గొల్లలు భయపడిరి గాని సంతోషించారు. సంతోషించారని కాదుగాని ఆశ్చర్యపడిరి. దానిని విననివారు ఆశ్చర్యపడిరి. చూడనివారు ఆశ్చర్యపడిరి. వర్తమానము విననివారు ఆశ్చర్యపడిరి. దూతను చూడనివారు ఆశ్చర్యపడిరి అంతా ఆశ్చర్యము.

1. మనిషిగా పుట్టుట తాను కలుగజేసిన మనిషిగా పుట్టుట. మీకా 5వ అధ్యాయము విప్పి చదివిన పండితులు ఏమందురు? గనుక ఇంత ఆశ్చర్యమైన పండుగ మేమెంతగా చేయవలసినది? మా కోరిక ఏమీలేదు గాని మేము మా తాహతు కొలది పండుగ చేయగలిగే కృప దయచేయుమని వేడుకొను చున్నాము. ఆమేన్.

ఓ దయగల తండ్రీ! గొల్లలు స్తుతి విని, దేవదూతను చూచి వర్తమానము విని, తొట్టెయొద్దకు వెళ్లినపుడు అందరికి చెప్పిరి. విన్నవారు ఆశ్చర్యపడిరి. నిజముగా పండుగ ఆశ్చర్యకరమైనది. సంతోషకరమైనది. దేవదూతల పండుగ, కాపరుల పండుగ. ఆశ్చరపడిన వారి పండుగ. మరియమ్మ, యోసేపుల పండుగ మాకేమి పండుగ. మా శరీరమునకు ఆరోగ్యమేలేదు. మాకేమి పండుగ. బాగుగా ఆలోచిస్తే మా హృదయము కళంకముగల హృదయము. మాకేమి పండుగ అని అంటున్నారు. మాకు కాకపోతే మరి ఎవరికి రక్షకుడు? రక్షణ పొందండని ప్రేరేపింప వచ్చినవారు పటాలము. మహా, మహులు, ఈ కథలు గ్రహింపరు. చెప్పేది ఎవరు? వినేది ఎవరు? వింటే చేసేది ఎవరు? నిల భూలోకమున మాకు చేసినది గొప్పది. తెలిసికొనవలెనంటే బేత్లెహేము వెళ్ళవలెనా! దేవుని ప్రేమ చూడవలెనంటే? మేఘములు దాటి వెళ్ళవలెను. మా బంధువులు పిల్లలు పుడితే చూచి ఎంతో సంతోషిస్తారు. పశువుల తొట్టిలో పుట్టిన బాలుని, జ్ఞానులు, కాపరులు అంతకంటే ముఖ్యముగా దూతలు చూచి సంతోషించారు. అట్లే మారుమనస్సు పొందిన భక్తులు చింతలు, విచారము లేని భక్తులు, ఎన్ని పనులు ఉన్నా నడుము కట్టుకొని మ్రొక్కే భక్తులు ఎంతైనా సంతోషిస్తారు. ఎంతైనా చేస్తారు. తోటలో, స్త్రీ సంతానములోనుండి ఒకరు వచ్చుదురని చెప్పినది, మొదటి వాగ్దాన క్రిస్మస్, రెండవది బేత్లెహేములోనిది. రెండవది అనుకున్నది మొదటి క్రిస్మస్, మూడవది మరియొకటి ఉన్నది. ఈ రెండవ క్రిస్మస్ అనేది వచ్చేవారములో జరుగనైయున్నది. దానిని ఎంత భక్తితో ఆరాధించవలెనో మాకుతెలియజేయుము అని నిన్ను స్తుతించుచు వేడుకొనుచున్నాము. ఆమేన్.

ఓ దయగల తండ్రీ! అనేక మిషనులు ఆచారముతో క్రిస్మసు చేయుచున్నారు. అవీ అవసరమేగాని అంతరంగములో క్రిస్మసు లేకపోతే అవన్నీ

వ్యర్ధమే. గనుక ఈ రెండు అవసరము. గనుక ఈ రెండు ఆచరించునట్లు మాకు గొప్ప శక్తి అనుగ్రహించుము. ఆ సంతోషము ఎంతో? గొల్లలను, దేవదూతలను అడుగుదుము చెప్పుతారు. ఇక్కడనున్న వారికి కష్టములు ఉన్నవి గాని ఆత్మలో నిన్ను తలంచి చేసే క్రిస్మసుకు ఏమి ఆటంకము? గనుక శరీరాటంకములు ఉన్నా పర్వాలేదు గనుక ఆటంకములన్నీ వదలి క్రిస్మసు చేయుచున్నాము. కాపరులు పనిపాటలేదు, మందలు ఎందుకు వదలవలెను? అది గొప్పది కాదుగాని రక్షకుడు గొప్పవాడు గనుక మేము ఆటంకములన్నిటినీ వదలి పండుగ చేయునట్లు నీ కృప ఇక్కడున్న మాకందరకు దయచేయుము.

1. యేసుప్రభువా! నీవు మాకోసమై వచ్చినావు గనుక వందనాలు.
2. యేసుప్రభువా! నీవు మా కొరకే పుట్టినావు గనుక వందనాలు.
3. యేసుప్రభువా! నీవు ఎంత దేవుడవైననూ మా కొరకు పుట్టినావు గనుక వందనాలు.
4. యేసుప్రభువా! నీవు మా పాపములు తీసివేయడానికి ఈ భూమిమీదికి వచ్చినావు గనుక వందనములు.
5. యేసుప్రభువా! నీవు మా జబ్బులు తీసివేయుటకు వచ్చినావు గనుక నీకు వందనాలు.
6. యేసుప్రభువా! నీవు మా చిక్కులన్ని తీసివేయుటకు వచ్చినావు గనుక నీకు వందనాలు.
7. యేసుప్రభువా! మా కాలము వచ్చినప్పుడు మమ్ములను మోక్షమునకు తీసికొనివెళ్తావు. నిన్నే నమ్ముకున్నాము. నిన్నే ప్రార్థించుచున్నాము. నిన్నే ఆశ్రయించుచున్నాము. నీవే మా దేవుడవు నీవే మా రక్షకుడవు నిన్ను పూజిస్తాము గనుక నీకు వందనాలు.

(1) యేసుప్రభువు దీవెన మీ పాపములు పరిహరించును గాక. ఆమేన్.

(2) యేసుప్రభువు దీవెన మీ జబ్బులు పరిహరించును గాక. ఆమేన్.

(3) యేసుప్రభువు దీవెన మీ చిక్కులు తీసివేయును గాక. ఆమేన్.

(4) యేసుప్రభువు దీవెన చివరకు రక్షణ దయచేసి మోక్షమునకు తీసికొని వెళ్ళును గాక. ఆమేన్.

(5) యేసుప్రభువు దీవెన మీకు క్రిస్మసు సంతోషము అనుగ్రహించును గాక. ఆమేన్.

**16-12-51లో గుంటూరులో అయ్యగారు చేసిన ప్రసంగము**

**డిసెంబరు - 3వ తేదీ**

# క్రిస్మస్ సంభాషణ

**అంశము : “మీ కొరకు”**

1: స్నేహితులారా! మనము క్రిస్మస్ పండుగ కాలములో ప్రవేశించినాము.

2: అలాగైతే క్రిస్మస్ పండుగ సంభాషణలోకూడ ప్రవేశింపవలెను.

1: మనము ఈ సంవత్సరము దేనినిగురించి సంభాషణ చేయవలెను?

2: “కొరకు” అనేమాటమీద సంభాషణచేస్తే బాగా ఉండునని తోస్తుంది

1: అదే ఎక్కడున్నది?

2: నేను చదివి వినిపిస్తాను.

1: లూకా. 2:11 దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు. ఈయన ప్రభువైన క్రీస్తు.

2: మీ కొరకు అనేమాట ఎవరన్నారు?

1: దేవదూత అన్నారు

2: ఎవరితో అన్నారు?

1: కాపరులతో అన్నారు

2: ఆ కాపరులు ఏ జనాంగములోనివారు?

1: యూదుల జనాంగములోనివారు. వారుయూదులే.

2: అలాగైతే క్రీస్తుప్రభువు యూదుల కొరకు పుట్టినాడని దూత చెప్పినట్లు ఉన్నది గనుక ఆయన అందరి కొరకు కాదన్నమాట.

1: యూదుల కొరకు అయినట్లయితే, మనకొరకు కాకపోతే మనము ఈ పండుగ చేయకూడదు.

2: దీనికి సమాధానమేమైయుంటుంది?

1: ఈ మాట చెప్పిన దేవదూతయే ఇంకొకమాట చెప్పినారు

2: అది ఏది?

1: చదివి చూపిస్తాను లూకా. 2:10 అయితే, ఆదూత– "భయపడకుడి, ఇదిగో ప్రజలందరికి కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను".

2: చూచినావా? ప్రజలందరికి అని వ్రాయబడియున్నది. కాల క్రమమున ఈ వార్త అందరికి అందును. క్రీస్తుప్రభువు అందరికొరకు జన్మించినారు.

1: మీ కొరకు అనే ఈ మాట మరెక్కడైనా కాపరులు చెప్పియున్నారా?

2: ప్రభువు తల్లియైన మరియమ్మతో చెప్పినారు. జరిగిన కథ అంతా చెప్పినారు గనుక అందులో 'మీ కొరకు' అనుమాట యున్నది.

1: ప్రజలందరి కొరకనే మాటకూడా యున్నది.

2: 'మీ కొరకు ప్రజలందరి కొరకు' అను ఈ రెండు మాటలు ఇంకా ఎక్కడైనా చెప్పినారా?

1: చెప్పినారు, చదివి చూస్తాను. లూకా 2:17 వారు చూచి ఈ శిశువును గూర్చి తమతో చెప్పబడిన ఈ మాటలు ప్రచురము చేసిరి.

2: వారు ఎన్ని పర్యాయములు 'మీకొరకు, ప్రజలందరి కొరకు అని చెప్పియుంటారు.

1: ఎన్ని పర్యాయములైనా చెప్పియుంటారు. లెక్కయున్నదా ఏమి? బ్రతికియున్నంత కాలము చెప్పియుంటారు. 'మీకొరకు' అనే ఈ మాట ప్రభువుయొక్క జన్మ వృత్తాంతములో మరెక్కడైనా వ్రాయబడియున్నదా?

2: 'మీ కొరకు' అను మాటలేదు గాని దానితో సమానమైన మాట ఉన్నది.

1: ఆ మాట ఏదో చదివి చూపిస్తాను వినండి. యెష 9:6 ఏలయనగా మనకు శిశువు పుట్టెను. మనకు కుమారుడు అనుగ్రహింపబడెను.

2: ఈ మాట ఎవరికి చెప్పినమాట? ఎవరు వ్రాసినారు?

1: ఇది యెషయా వ్రాసిన మాట. ఆయన యూదుడే గనుక ఈ మాటకూడా యూదులకే సంబంధించియున్నది.

2: యేసుప్రభువు యూదులకేనా రక్షకుడు! అందరికినా?

1: ఆయన జన్మవార్త మొదట యూదులకు తెలియబడెను. తరువాత అందరికి తెలియబడెను. గనుక అందరికి చెందియున్నది.

2: 'అందరికి' అని ఏ మాటవల్ల తెలుస్తుంది?

1: మీరు సర్వ లోకమునకు వెళ్ళి సువార్త చెప్పండని యున్నదిగదా! దానినిబట్టి ఇది తెలిసికొన్నాము.

2: అది మాత్రమేకాదు మన కొరకు అనేమాటయును, మీ కొరకనే మాటయును; ఎవరు చదువుదురో వారికిని ఎవరు విందురో వారికిని, ముఖ్యముగా ఎవరు నమ్ముదురో వారికిని సంబంధించియున్నది.

1,2: ప్రజలందరి కొరకును ప్రభువు పుట్టెను. ప్రభువు మనకొరకు యేసు శిశువై మహినిబుట్టె. నా కొరకు క్రీస్తు భువిని జన్మంబు దాల్చె జగము నిలుచువరకు స్తుతి జరుగును గాక! ఆమేన్.

**డిసెంబరు - 4వ తేదీ**

# క్రిస్మస్ సంభాషణ - 2

**అంశము : "మన కొరకు"**

**రెండవ సంభాషణ:-**

1) మన స్నేహితులు, 'కొరకనే' మాటను గురించి సంభాషించినారు. ఇది క్రిస్మసు పాఠములో అంత ముఖ్యమైనదా?

2) అవును ప్రభువు పుట్టడము ఎంత ముఖ్యమైనదో నా కొరకు జన్మించినాడనునది అంత ముఖ్యమైనది.

3) అవును మరి ఆయన పుట్టడము యొక్క ఉద్దేశమేమి? మన కొరకేగదా ఆయన పుట్టినాడు! మన కొరకు పుట్టకపోతే మనకేమి ప్రయోజనము!

4) కరువు దినాలలో ఒక ధర్మకర్త ఒక గ్రామము వెళ్ళి నేను ఫలాన, పలాన వారికి బట్టలు తీసికొని వచ్చినాను అని అంటే ఎవరితో ఆయన అన్నాడో ఆ మనిషికేమి సంతోషము! ఆ మనిషికికాదు గనుక అంత సంతోషము అతనికి కలుగదు.

5) తన గ్రామస్తుల కొరకు తెచ్చినాడనే సంతోషముంటుంది. తనకుకూడ తెచ్చినాడని చెప్పితే మరింత సంతోషము కలుగుతుంది.

6) క్రీస్తుప్రభువు యూదులలో జన్మించినాడు. యూదుల కొరకు జన్మించినాడు అని వ్రాయబడినది. గనుక మొదట వారికి తెలిసినపుడు, వారికే సంతోషము గాని ఇతరులకు కాదు.

7) అలాగైతే మనకేమి సంతోషము

8) ఇప్పుడు మనకొరకు ఆయన పుట్టి, నా కొరకు ఆయన పుట్టనియెడల నాకేమి ప్రయోజనము?

9) అందరికొరకు ఆయన పుట్టి నా కొరకు ఆయన పుట్టనియెడల నాకేమి ప్రయోజనము?

10) అవును నిజమే! మొదటిసారి ఈ కబురు విన్న యూదులకు ఆనందము కలిగెను. వారు మొదట క్రిస్మసు పండుగ అనుభవించినారు.

11) మనము ఒక గ్రామమునకు వెళ్ళి మొదటిసారి క్రీస్తుప్రభువు యొక్క చరిత్ర చెప్పగా ఎవరు విని నమ్మి బాప్తిస్మము పొందుదురో అట్టివారికి బాప్తిస్మ దినమే, క్రిస్మసు పండుగ దినము.

12) మనము బాగా చెప్పినా, నిజమే, రెండవరాకడ వచ్చేవరకు అందరూ బాప్తిస్మము పొందుతూనే యుంటారు. అనగా క్రిస్మసు పండుగ అనుభవిస్తునేయుంటారు.

13) 'నా కొరకు' అనేది క్రిస్మసు పండుగ సందర్భములోనే గాని ఇతర సమయములలో వాడకూడదా?

14) వాడకేమి? నా కొరకు జన్మించెను. నా కొరకు భూమిమీద నివసించెను. నా కొరకు చనిపోయెను అని ఈ ప్రకారంగా ఆయన మన విషయమై చేసిన అన్ని సందర్భములలోను చెప్పవచ్చును.

15) ఈ సంభాషణవల్ల నాకు ఒకటి తోస్తుంది. ఏ పండుగైనా ఇది నా కొరకు అని అనుకొనకపోతే అది నాకు పండుగకాదు.

16) పండుగ ఎప్పుడును సంతోషకరమైన సంగతిని తలంచుకొని చేసేదైయున్నది అని నాకు తోస్తుంది.

17) గతించిన సంగతి తలంచుకొని చేస్తే పండుగా? లేక ఇకమీదట జరుగబోయే సంగతి తలంచుకొని చేస్తే పండుగా?

18) ఇదేమి ప్రశ్న: గతించిన సంగతినిగూర్చి సంతోషించిన మనము రాబోయే సంగతినిగూర్చి సంతోషించకూడదా? గతించిన సంతోషకరమైన సంగతి ప్రభువుయొక్క జన్మమే. రాబోయే సంతోషకరమైన విషయము ప్రభువుయొక్క రెండవరాకడ. ఈ రెండు విషయములు ముఖ్యమే గనుక రెండు రాకడ పండుగలు మనము చేయవలెను.

19) క్రిస్మస్ చాలమంది చేస్తూఉన్నారు గాని రెండవరాకడ పండుగ ఎవరైనా చేస్తున్నారా?

20) ఎవరు చేస్తున్నట్లు ప్రచురింపబడలేదు గాని మన బైబిలు మిషనువారు రెండవరాకడ పండుగ ప్రారంభించినారు.

21) రాకడ పండుగ చేయవలసినదని బైబిలులో ఎక్కడైనా ఉన్నదా?

22) ఈ ప్రశ్నకు ముందు ఇంకొక ప్రశ్న వేయవలెను. అదేమనగా క్రిస్మస్ పండుగ చేయవలసినదే, అని బైబిలులో ఎక్కడైనా ఉ న్నదా?

23) అలాగైతే పండుగ మానివేయకముందు మొదటి రాకడను గురించియు, రెండవ రాకడను గురించియు సంతోషించడము మానివేయవలెనుగదా?

24) పండుగ చేయవలెనని బైబిలులో లేదన్నారు. చేయకూడదని యున్నదా?

25) అది లేదు.

26) ఆ... లేకేమి? పండుగ చేయవద్దని పౌలు వ్రాసినాడుగదా!

27) ఇతర మతములలోనుండి వచ్చినవారు ఆ ఇతర పండుగలు చేయకూడదు గాని క్రైస్తవ పండుగ చేయకూడదనికాదు.

28) పండుగలు చేయుట, జరిగిన కథలో పాల్గొనుటయై యున్నది. మనకు అందులో పాలు ఉండబట్టియే పండుగ చేస్తున్నాము. పాలు లేకపోతే ఎందుకు చేస్తాము?

29) క్రీస్తుప్రభువు జన్మ విషయములో పాలులేనివారు క్రిస్మసు పండుగ చేస్తున్నారా? చేయరు. ఆ రెండవ రాకడలో పాలులేనివారు రెండవరాకడ పండుగ చేయరు.

డిసెంబరు - 5వ తేదీ

# క్రిస్మసు మహోత్సవ సందేశము

ఆది 9:26; లూకా 1:30-32; 1పేతురు 1:20

(దీవెన వాహులు)

ఒక కాగితముమీద క్రిస్మసు వాగ్దానములు వ్రాసి మొదటి విద్యార్థి తన వాగ్దానము అప్పగించి రెండవ విద్యార్థికియ్యవలెను. ఆ విద్యార్థి తన వాగ్దానము అప్పగించి 3వ విద్యార్థి కియ్యవలెను. ఈ ప్రకారముగా యీ కాగితము చివరి విద్యార్థివరకు అందింపవలెను.

**1. బాలుడు:-** ఆయన (అనగా క్రీస్తు ప్రభువు) జగత్తు పునాది వేయబడక మునుపే నియమింపబడెను. 1పేతురు 1:20. దీనినిబట్టి చూడగా అనాది కాలమందే ప్రభువుయొక్క మొదటి రాకడ అనగా క్రిస్మసుకాలము నియమింపబడెను.

**2. బాలిక:-** దేవుడు మొదటి పర్యాయము రక్షకుని రాకడ వాగ్దానము అవ్వకు అందించెను. అదేమనగా నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును. నీవు దానిని మడిమెమీద కొట్టుదువు ఆది 3:15.

**3. బాలుడు:-** ఆ దీవెన వాగ్దానము యెహోవా నోవహునకు అందించెను. అదేమనగా 'నీతో నా నిబంధన స్థిరపరచుదును' ఆది. 6:18.

**4. బాలుడు:-** ఆ దీవెన వాగ్దానము నోవహు కుమారుడైన షేముకు అందింపబడెను. అదేదనగా 'షేము దేవుడైన యెహోవా స్తుతింపబడునుగాక' ఆది. 9:26.

**5. బాలుడు:-** ఆ దీవెన వాగ్దానము అబ్రాహామునకు అందించెను. అదేదనగా 'భూమియొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదింపబడును' ఆది. 12:3.

**6. బాలుడు:-** ఆ దీవెన వాగ్దానము ఇస్సాకునకు అందించెను. అది యేదనగా ఇస్సాకుతో నా నిబంధనను స్థిరపరచెదను. ఆది. 17:14.

**7. బాలుడు:-** ఆ దీవెన వాగ్దానము యాకోబుకు ఇస్సాకువల్ల అందింపబడెను. అదేదనగా 'అబ్రాహాముకు అనుగ్రహించిన ఆశీర్వాదమును నీకును దయచేయునుగాక' ఆది. 28:4.

**8. బాలుడు:-** ఆ దీవెన వాగ్దానము యాకోబుద్వారా తన కుమారుడైన యూదాకు అందెను. అది యేదనగా 'షిలోహు వచ్చువరకు యూదా యొద్దనుండి దండము తొలగదు; అతని కాళ్ళమధ్యనుండి రాజదండము తొలగదు. ప్రజలు అతనికి విధేయులైయుందురు' ఆది. 49:8-10.

**9. బాలుడు:-** ఆ దీవెన వాగ్దానము యూదా సంతతిలో జన్మించిన దావీదురాజునకు అందెను. అదేదనగా దావీదు ఇట్లనెను. 'నా సంతతివారు దేవుని దృష్టికి అనుకూలులేగదా ఆయన నాతో నిత్యనిబంధన చేసియున్నాడు. ఆయన నిబంధన సర్వ సంపూర్ణమైన నిబంధనే అది స్థిరమాయెను, దేవునికి పూర్ణానుకూలము అది నాకనుగ్రహింపబడిన రక్షణార్థమైనది నిశ్చయముగా ఆయన దానిని నెరవేర్చును' 2సమూ. 23:5.

**10. బాలిక:-** ఆ దీవెన వాగ్దానము దావీదు సంతతిలో జన్మించిన మరియమ్మకు గబ్రియేలను దూత అందించెను. అదేదనగా దూత- మరియా, భయపడకుము; దేవుని వలన నీవు కృప పొందితివి; ఇదిగో నీవు గర్భము ధరించి కుమారునికని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు; ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును; ప్రభువైన దేవుడు, ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయనకిచ్చును. లూకా. 1:30-32.

ఆ వాగ్దానసిద్ధి (ఒక విద్యార్థి చెప్పవలసినది) ఆ దేవుని వాగ్దానము ఒకరి తరువాత ఒకరికి యేలాగు అందింపబడెనో మనము విన్నాము. అబ్రాహాము మొదలుకొని ప్రభువు తల్లియైన మరియ వరకును ఆ వాగ్ధానము అందుకొన్నవారు అందరును ఇశ్రాయేలీయులయొక్క అనగా యూదులయొక్క జనాంగమునకు సంబంధించినవారే. అయితే వారికి పూర్వమందు ఉన్నవారు అనగా హవ్వ మొదలుకొని షేమువరకు ఉన్న వారు యూదులయొక్క జనాంగ జన్మమునకు ముందున్నవారై అందుకొన్నారు. ఆ వాగ్దానము నెరవేరినపిమ్మట యూదులకు మాత్రమేకాదు అన్యులకుకూడా అందినది. సుమెయోనను ఒక వృద్ధభక్తుడు ఆ బాల రక్షకుని యెత్తుకొని ఇట్లనెను. 'నాథా ఇప్పుడు నీమాట చొప్పున సమాధానముతో నీదాసుని పోనిచ్చుచున్నావు. అన్యజనులకు నిన్ను బయలు పరచుటకు వెలుగుగాను నీ ప్రజలయిన ఇశ్రాయేలుకు మహిమగాను నీవు సకల ప్రజలయెదుట సిద్ధపరచిన నీ రక్షణ నేను కన్నులారా చూచితిని లూకా 2:29-32. ఈ మాటలలో అన్యజనుల సంగతి ఉన్నది. అన్యజనులకు నిన్ను బయలుపరచుటకు వెలుగుగా నీరక్షణను సిద్ధపరచినావు అనునది గమనించండి. ఆ వాగ్దానము అన్యజనులైన మనకు అన్వయించుచున్నది గనుక మనము సంతోషముతో ఈ

పండుగ ఆచరింపవలెను. ప్రభువును చూడవెళ్ళిన కాపరులు యూదులకు ప్రతినిధులైయున్నారు. యూదుల జనాంగము ప్రభువును అంగీకరింపలేదు గనుక అది క్రిస్మసు చేయదు. యూదులలో ప్రభువును అంగీకరించినవారును అన్యులలో ప్రభువు నంగీకరించిన మనవంటివారును ఈ పండుగ ఆచరించుటకు అర్హులై యున్నారు గనుక హృదయమందు దేవునియెడల కృతజ్ఞతగలవారమై ఆయన బహుమానమగు క్రీస్తు ప్రభువునుబట్టి యీ పండుగ చేయుదము. మీకందరకు క్రిస్మసు ఆనందము కలుగునుగాక! మీకందరకును క్రిస్మసు వందనములు.

క్రిస్మసు మహోత్సవము:- ఈ పండుగలో పాల్గొనువారు భూమిమీద ఉన్న విశ్వాసులు; దేవలోకములోనున్న దేవదూతలు, పరలోకమందు ఉన్న పరిశుద్ధులు; భూమిమీద సంఘములో ఉన్న నామకార్ధ క్రైస్తవులు; కొందరు క్రైస్తవేతరులు, భూలోక విశ్వాసులును పరలోక వాస్తవ్యులును చేయుచున్న పండుగ గనుక యిది గొప్ప పండుగ. ప్రభువుయొక్క జన్మ విషయములో అభిమానములేని వారును, దేవుడనుగ్రహించిన బహుమాన విషయములో కృతజ్ఞతలేనివారును, క్రిస్మసుపండుగ ఆచరింపకుండుటకు ఏదో ఒక మిషకలవారును ఇది ఆచరింపకుండుట సబబుగానే యున్నది అభిమానమును, కృతజ్ఞతయును, మిషలేమియును కలుగువరకు ఆచరింపకుండుట మంచిదే.

1. ప్రియ క్రైస్తవ సోదరులారా! నేడు మనమందరమును నిజమైన క్రిస్మసు మన బ్రతుకులలో అనుభవింతుముగాక! మనకు పశువుల పాకనుగూర్చిన వార్త వినబడుచున్నది. యజమానులు, పశువులు, అక్కరగలవారు వాడుకొనుచున్న పాక, మరియమ్మ వాడుకున్న పాక, ప్రభువు వాడుకున్న పాకయే గనుక. నీవు ప్రభువు కొరకు వాడబడుచున్నావా? ఆలాగైతే పాకదగ్గరకు అనేకులను రప్పించిన దేవుడు తన వార్త నిమిత్తమై అనేకులను నీ కడకు రప్పించును.

2. మరియమ్మ శిశువును పొత్తిగుడ్డలతో చుట్టెను. అది శిశువు అంగీకరించెను. అదే వార్త దేవదూతలు ప్రకటించిరి. నీవు చేయుచున్న పనులు ప్రభువునకు, దేవదూతలకును అంగీకారమేనా?

3. దేవా! మాకు కనబడి మాతో మాట్లాడుము. ఈ ప్రార్థన ఫలితమే గొల్లల దగ్గర దేవదూతలు కనబడుట : మాట్లాడి శిశువును గూర్చి చెప్పిరి. ఈ ప్రార్థన ఆకాల ప్రార్థన. ఈ కాలములోని మనకు ప్రభువు దైవజనునిద్వారా నేర్పించిరి. ఈ ప్రార్థన నీవు చేయుచున్నావా? ప్రభువుగాని దేవదూతలుగాని కనబడుచున్నారా? అయితే క్రిస్మసువార్త నీకు ఫలించినట్టే. నీకా ప్రార్థన వచ్చినట్టే.

4. దేవదూతలు గొల్లలకు పాట నేర్పిరి. స్తోత్రము నేర్పిరి, గొల్లలు ప్రయాసతో వెళ్ళి శిశువునుచూచి దూతలునేర్పిన స్తుతులతోనే గాక ఎక్కువ స్తుతులతో దేవుని మహిమపరచిరి. ఈ క్రిస్మసు దినములలో నీవు నేర్చుకున్న విషయములకు నీ అనువభవము చేర్చి దేవుని మహిమపరచుచు ప్రయాస అనక ప్రభువు దగ్గరకు వచ్చుచున్నావా?

5. నక్షత్రము ఆకాశములో ఉదయించి దూరమునుండి జ్ఞానులకు ప్రభువును చూపించెను. దూరముననున్న నక్షత్రమే అంత పని చేయగా క్రీస్తుకు దగ్గరగానున్నాననుకొను నీవు ఎవరినైనా క్రీస్తు దగ్గరకు నడిపించుచున్నావా? అది సూచన నక్షత్రము. దూర నక్షత్రము. అయితే క్రీస్తు అను వేకువ చుక్క నీకు ఎదురుగా ఉండి సూచన నక్షత్రముగా కాక అసలైన నీ హృదయ నక్షత్రముగా నిన్ను ప్రకాశింపచేయనైయున్నాడు. నీవు అంగీకరించి ఆయనను అనుభవింతువా? నీవు హృదయ క్రిస్మసును ఆచరింతువా? ఆచార క్రిస్మసును ఆచరింతువా?

6. మరియు శిశువు తొట్టిలో పండుకొనియున్నాడు. అది బేత్లెహేములోని పాక. తొట్టి ప్రభువునకు వాడిరి. అయితే నీ హృదయపు తొట్టిలో ప్రభువు ఉండి నిన్ను వాడుకొనును. అదే నీకు నిజమైన క్రిస్మసు.

7. ప్రభువు పుణ్యజన్మము వలన పండితులకు వేద పారాయణము దొరికినది. అది ఆకాలవార్త. నీకు అట్టి వేదము చదువుకొను భాగ్యము గలదా? అయితే నీకు రెండవ రాకడయైన సంఘారోహణముయొక్క ఆనందమును, వేదపారాయణము ఎక్కువగా చేయుటవలననే కలుగును.

8. మొదటి క్రిస్మసు మరియమ్మ, యోసేపు, గొల్లలు, జ్ఞానులు, దేవదూతలుచేసిరి. అది ప్రభువుకలిగి చేసిన క్రిస్మసు. అయితే కొందరు బట్టలు, పిండివంటలు, విస్తారమైన పనులుగల పండుగ చేయుచు శిశువు లేకుండనే ఆచరింతురు. అది క్రిస్మసు అనరు. పండుగ అందురు. అయితే నీవు నేను అందరము కలిసి ఇవి ఏవి లేకపోయినను క్రీస్తు బాలునియొక్క నిజ క్రిస్మసు చేయుదుముగాక!

9. ఓ క్రైస్తవుడా! మొదటి రాకడ పండుగ చేయ సిద్ధపడుచున్న నీవు రెండవరాకడ పండుగ చేయుటకు సిద్ధముగా నున్నావా?

షరా:- ఈ మాటలు బోధకుడు సంఘమునకు చెప్పవలసిన రీతిగా ప్రభువే చెప్పుచున్నాడు.

**డిసెంబరు - 6వ తేదీ**

# బెత్లెహేము బాలుని కథ

**మీకా. 5:2; మత్తయి 1:21; 1తిమోతి 1:1-17.**

**ప్రార్థన:-** ప్రేమామయుడవైన ఓ తండ్రీ! నీ ప్రేమను మేము తెలిసికొనేటందుకు నీవు అనేకమైన పనులు చేస్తున్నావు. అందులో ఒక పని నీవు ఈలోకమునకు వచ్చివేసినావు. మోక్షలోకములో దేవలోకములో దేవదూతల మధ్యనుండి నరుల మధ్యకు వచ్చినావు. గనుక నీకు ప్రేమ ఉన్నదని తెలిసికొనగలుగు చున్నాము. మరియొక సంగతి.

నీవు ఊరకనే చూచుటకు మాత్రమేకాదు మమ్మును రక్షించు పనిమీద, పనిగట్టుకొని పనిచేయుచు వచ్చితివి గనుక నీకు అనేక వందనములు. అంతేకాదు మమ్ములను పరలోకమునకు మోక్ష లోకమునకు, దేవలోకమునకు తీసికొని వెళు ్ళటకు వచ్చితివి. ఎందుకంటే పాపలోకము, జబ్బులలోకము, మరణముండే లోకము కనుక ఇక్కడనుండి తీసికొని వెళ్ళుటకు వచ్చితివి గనుక అనేక వందనములు. ఈవేళ నీవు వచ్చిన దానిని తలంచుకొని ఆచరించే పండుగ. ఈ పండుగ రోజులలో నీవు వచ్చిన రాకడ తలంచుకొని వందనములు ఆచరించుచున్నాము. ఈ కొద్దిమందిని దీవించుము. కీడు తీసివేయుము. పాపసంబందమైన కీడు, ఇబ్బంది సంబంధమైన కీడు, అన్ని కీడులనుంచి తప్పించే రక్షించే రక్షకా నీకు వందనములు. మాకు నీ దీవెనలు అనుగ్రహించుమని వేడుకొనుచున్నాము. ఆమేన్.

1. ప్రియులారా! క్రిస్మసు పండుగ ఆచరించే మీకు నేను చెప్పే కథ క్రిస్మసు కథ. అంటే దేవుడు మనలోకానికి వచ్చిన కథ. (1) దేవుడు మన నరలోకమునకు వచ్చిన కథ. క్రిస్మసు కథ. (2) దేవుడు మనలను రక్షించేటందుకు వచ్చిన కథ క్రిస్మసు కథ. (3) మనదగ్గర ఉండేటందుకు వచ్చిన కథ క్రిస్మసుకథ. (4) మనలను మోక్షమునకు తీసికొనివెళ్ళే కథ క్రిస్మసు కథ. కాబట్టి మనము సంతోషింపవలసిన పండుగ.

**2. ఇక్కడ రక్షించుట అంటే అర్థము ఏమిటి?**

1) మనము పాపములో ఉన్నాము గనుక ఆ పాపములో ఉండకుండ రక్షించుటకు, మనకు పాపమున్నది దానిలోనుండి రక్షించుటకు గోతినుండి రక్షించినట్లు పాపమునుండి రక్షించుటకు ఆయన వచ్చెను. 2) జబ్బులున్నవి. ఆ జబ్బులనుండి మనలను రక్షించుటకు వచ్చెను. 3) ఇబ్బంది నుండి రక్షించుటకు

వచ్చెను. 4) చిక్కులనుండి రక్షించుటకు వచ్చెను. 5) పాపములో మనలను పడవేయుచున్న దయ్యములనుండి రక్షించుటకు వచ్చెను. 6) మనిషికి లోకమున ఆఖరున కలిగే కీడు ఒక్కటి ఉన్నది దానిపేరు మరణము. దీనిని తప్పించుకొనలేరు. యేసుప్రభువు మనలను మరణమునుండి రక్షించుటకు వచ్చెను. అయితే భక్తులకు మరణము ఉన్నదా? మరణము ఉన్నది.

అక్కడ ఒక వర్తకుడు వెళ్ళుచున్నాడు. వెళ్లుతుంటే దారిలో పెద్దపులి కనబడినది. దానిని కొట్టవలెనని వేటగాడు బయలుదేరెను. దాని తల తీసికొని వెళ్ళితే గవర్నమెంటువారు 70/–రూ. చెల్లించెదరు. ఈ వర్తకుని పెద్దపులి పట్టుకొనెను. భయముతో అతడు కేకలు వేయుచున్నాడు. వేటగాడు భయపడవద్దని చెప్పి దానిని చంపెను.

అలాగే భక్తులను చంపుటకు పెద్దపులివలె మరణము వచ్చెనుగాని దానినుండి తప్పించి దేవుడు భక్తుని మోక్షమునకు తీసికొనివెళ్ళును. శరీరమునే పాతిపెట్టుట, ఆత్మను తీసికొని పోవును. అక్కడ పై 6 సంగతులు ఏమీలేవు. అన్నిటినుండి రక్షించువాడు గనుక ఆయనపేరు, బిరుదు రక్షకుడు. ఇది ఏమీలేని లోకము అది మోక్షము. అది చావా? జీవమా? తెలిసికొంటే అది జీవము. ఒక మనిషికి జబ్బు చేసినది. డాక్టరుగారు ఫర్వాలేదు మందు వేసుకో బాగవుదువనెను. కాని అతడు చూడవెళ్లిన ఆయనతో నాకు చావొచ్చి పోయింది అనెను. నిజముగా రాలేదు. అట్లే ఈ లోకములో ఉంటుంటే చావొచ్చిపోయింది అన్నీ అడ్డాలే మరణములేదు అది ఆఖరు.

యేసుప్రభువు పుట్టినపుడు దేవదూత కబురు తీసికొని వచ్చెను. మీ ఇంటిలో శిశువు పుట్టితే బంధువులకు కబురు పంపిన రీతి ఆ కబురు, ఏమంటే దేవుడు వచ్చినాడనికాదు, రక్షకుడు పుట్టినాడని. “మీ” కొరకు రక్షకుడు పుట్టెనని చెప్పెను. “మా” కొరకు అని చెప్పలేదు. ఎందుకనగా వారికి పై (6) సంగతులు లేవు.

3. (1) మీకు గాలి తగులుచున్నదా? కనబడుచున్నదా? లేదు. (2) మాట వినబడుచున్నదా? కనబడుచున్నదా? మీ ఇంటివద్దనుండి వచ్చితిరిగదా! తలంచుకొనండి. తలంపుకు వచ్చినదా? ఆ తలంపు కనబడుచున్నదా? లేదు గనుక కనబడనివి ఈమూడు. ఊదితిని ఆ ఊదుట కనబడినదా? లేదు. అలాగే దేవుడు కనబడడు, కనబడకపోయినా ఉన్నాడా? లేడా? ఉన్నాడు. ఆయన ఆత్మ గనుక కనబడలేదు. మనము ఆ ఆత్మగా మారినప్పుడు కనబడును. మార్పులేని ఈ శరీరముతో పైకి వెళ్ళలేము. మార్పుచెందిన (మహిమ) శరీరముతో పైకి

వెళ్ళుదుము. కనబడకపోయినా ఎక్కడబడితే అక్కడ ఉన్నాడు. ఆయన పేరు ఉన్నవాడు. మోషేకి దేవుడు ఉన్నవాడను అని చెప్పుమనెను. ఎల్లప్పుడు ఉండేవాడు. మనము ఎల్లప్పుడు  ఉంటాము చావము. ఇక్కడకు ఆయన వచ్చినాడు కాబట్టి మనతో ఆయన ఉన్నాడు. కుమార్తె ఏలూరులో ఉంది తండ్రి వెళ్లెను. అక్కడ ఎవరిదగ్గర ఉన్నాడు? కుమార్తె దగ్గర ఉన్నాడు. కుమార్తెను సెలవుమీద ఇంటికి తీసికొనివస్తే కుమార్తె తండ్రివద్ద ఉన్నది అని అందుము. అలాగే మనము ఇక్కడ ఉన్నాము గనుక మనతో దేవుడు ఉన్నాడు. మనము వెళ్లితే దేవునితో ఉందుము. కూతురు మా నాయన గుంటూరులో ఉన్నాడు. ఒక పర్యాయమైనా నాయొద్దకు రావద్దా? అని అనును. అట్లే నరుడు 4వేల సం॥లు అనుకొనెను. ఎదురు చూచినవారు పరలోకమునకు వెళ్ళిరి. ఆయన ఇక్కడకు రాకముందే వీరే ఆయనయొద్దకు వెళ్ళిరి. మా నాయన రాలేదని కుమార్తె తండ్రియొద్దకు వెళ్లినది. 4వేల సం॥లు అయిన తరువాత వచ్చినాడు. అంతకుముందు వచ్చెను గాని కనబడలేదు. కాని ఇప్పుడు అగపడునట్లు వచ్చెను. అందుచేత పాలస్తీనాలో ఒక కన్యకయైన పరిశుద్ధురాలు ఉండెను. అప్పుడు దైవ ప్రభావము వలన దేవుడామె ద్వారా పుట్టెను. అప్పుడాయనను పశువుల తొట్టిలో పరుండబెట్టిరి. అప్పుడు దేవదూత కబురు చెప్పెను. గొల్లలువెళ్లి నమస్కరించిరి. ఆయనే యేసుక్రీస్తు ప్రభువు. ఆయన లోకములో ప్రసిద్ధికెక్కెను. ఆయన 33 1/2సం॥లు మన మధ్యలో ఉండి వెళ్లెను. నా కొరకు కోరిరి. అందువల్ల వచ్చితిని, కనబడితిని, వెళ్ళుచున్నాను అన్నట్లు. అప్పుడు (B.C.) పాతకాలములో దర్శనములో కనబడి (నమ్మినవారికి) ఇప్పుడు 33 1/2సం॥లు పాపపు కళ్లతో నున్నవారికి కనబడెను (అందరికి). ఇప్పుడు తిరిగి దర్శనములద్వారా భక్తులకు కనబడుచుండెను. ఆయన వచ్చినప్పుడు మరణమేలేదు.

**ప్రార్థన:-** మమ్ములను చూచుటకు వచ్చిన ప్రభువా! వందనములు. అందరు చూచునట్లు వచ్చితివి, ఉంటివి, వెళ్ళితివి మళ్లీ వస్తావు. ఈ సంతోషము మాకందరకు దయచేయుమని బేత్లెహేము బాలునిద్వారా వేడుకొనుచున్నాము ఆమేన్.

**22-12-52లో గుంటూరులో అయ్యగారు చేసిన ప్రసంగము**

Bible Mission HQ Guntur

Bible Mission HQ Guntur

డిసెంబరు - 7వ తేదీ

# క్రిస్మస్ పంక్తి

**పరమ. 8:6; యోహాను.3:29-30; రోమా. 8:19-23.**

**పాట:- చేరి జీవించుడి.....**

ప్రభువుతో మనము, మనతో ప్రభువు ఆయనచేతిలో మనచెయ్యి ఆయన మనస్సుతో మన మనస్సు చేరియుండాలి. విశ్వాసముతో ఆయన చేతిలో చేయి కలుపుకొనవలెను. పెండ్లికుమారుడు ఆమె పెండ్లికుమార్తె. అయితే క్రైస్తవులు ప్రతి దినము క్రిస్మస్ చేసికొని ఆనందించక ఎప్పుడో ఒకసారి చేసికొని మిగిలిన కాలమంతా విచారించుచుందురు. పెండ్లికుమారుని గురించి తలంపు ఉండవలెను.

**1. మరియమ్మ చేసికొన్న క్రిస్మస్:-** క్రీస్తును కలిగిన క్రిస్మస్, దూతవచ్చి గర్భమున క్రీస్తు ప్రభువు పుట్టునని చెప్పినపుడు సందేహము కలిగినది. అప్పుడు క్రిస్మసు ఆరంభము అవ్వలేదు. నమ్మిక కలిగినప్పుడు క్రిస్మస్ ఆరంభమైనది

**2. ఎలిజబెతమ్మ** దగ్గర క్రిస్మస్ పండుగ వృద్ధిచేసికొనెను. నా ప్రభువు తల్లి నాయొద్దకు వచ్చుటకేలాగు ప్రాప్తించెను!

**3. జనాబా లెక్క:-** ప్రవచనము నెరవేర్పు కలుగుట. క్రీస్తు బెత్లెహేములో, పశువుల పాకలో జన్మించెను. సత్రములో స్థలములేదని విచారించలేదు. ఈమె లోపల పెంచుకొని లోపల చేసింది క్రిస్మస్, మౌనముగా అనుభవించినది.

**4. పశువులు చేసికొన్న క్రిస్మస్:-** మన బ్రతుకులు, మన తలంపులు, క్రియలు పశుప్రాయములవలె ఉండినవి. తినడము, త్రాగడము, పశుప్రాయుడనైన నాకే ఈ ఆనందము కలిగినదే! ఆ పశువులుకూడా పండుగ చేసికొన్నవని తలంచితిని. రోమా. 7:19-23 మౌనముగా నుండి పండుగ ఆచరించితిని. నీలో గల మృగ శరీరము మారినదా? ఆయన ఇచ్చే బహుమానము అంది పుచ్చుకొన్నావా?

**5. గొల్లలు చేసిన క్రిస్మస్:-** దూత కనబడగానే సంతోషము అధికమైనది. మెట్టుపై మెట్టు. మరియమ్మను యేసుప్రభువు చూచిరి. మన రక్షకుడని సంతోషముతో సంతోషపడినప్పుడు ఎక్కువ సంతోషము కలిగెను.

**6. జ్ఞానులు చేసిన క్రిస్మసు, దేవదూతలు చేసిన క్రిస్మసు:-** దయగల తండ్రియైన దేవుడు చేసిన పండుగ. అనాది సంకల్పనలో చేసిన నా సంకల్పన ఇప్పుడు నెరవేరినదని తన కుమారుడు పొందబోయే సంగతి అంతా తలపోసికొనెను.

**7. కుమారుడు పండుగ చేసెను:-** నేను నా తండ్రిని సంతోషపర్చినాను. అందరిని పెండ్లికుమార్తె వరుసలోనికి నడిపిస్తాను, నిత్యజీవమిస్తాను ఎంత ఆనందము.

**8. పరిశుద్ధాత్మ తండ్రి చేసిన పండుగ:-** మానవుని అంధకార హృదయములో ప్రవేశించి అంధకారమును తొలగించివేస్తాను. కుమారుని అనుభవింపజేస్తాను. పెండ్లి కుమారుని గలవారమై యున్నామా? హవ్వ పెండ్లికుమారుని వెనకబెట్టి పండుతిని పిశాచి అయినది. పెండ్లి కుమారునితో కలిసి పెండ్లికుమారుని ముందు పెట్టుకొని నడుచుట బైబిలుమిషను ఉద్దేశ్యము.

**4-2-54లో గుంటూరులో అయ్యగారు చేసిన ప్రసంగము**

Bible Mission HQ Guntur

Bible Mission HQ Guntur

**డిసెంబరు - 8వ తేదీ**

# క్రిస్మస్ - క్రీస్తు

**యెషయా 9:6; మత్తయి 1:22-23; 1కొరింథి. 1:1.**

1. మతము అంటే అభిప్రాయము. దేవుడు ఒక్కడే. మతము ఒక్కటే, దేవుడు తన్నుతాను బైలుపర్చుకొంటేనే తప్ప మనుష్యుడు కనుగొనలేడు.

**2. స్వార్థము:-** పులిసిన హృదయము శుద్ధిలేనిదే స్వార్థము వచ్చును. దానివలన పులియుట అగును. పాకములో ఉన్న తెడ్డు దాని రుచి ఏలాగు ఎరుగదో అలాగే (స్వార్థపరుడు) ఎన్ని శాస్త్రములు తెలిసినను దైవ జ్ఞానము ఎరుగడు.

**3. క్రీస్తు:-** అభిషిక్తుడు. ఏర్పాటు అయినవాడు లోకములో ఒక యౌవ్వనస్తుని ఒక దేశమునకు రాజుగా పట్టాభిషేకము చేసినప్పుడు ఆ దేశములో మనుష్యులు, జీవరాసులు, చెట్లు, కొండలు, ఇసుక రేణువులు ఆయనవే. అలాగే క్రీస్తు అభిషేకము పొందినాడు. దేవదూతల లోకము, మోక్షలోకము, అకాశము, భూలోకము, పాతాళలోకము, పరిపాలించేటందుకు ఏర్పాటు అయినాడు. వీటన్నిటికి అభిషేకము పొందినవాడు. క్రీస్తు అనగా అదే అర్థము.

4. అన్ని కాలములకు అన్ని పుస్తకములకు, అన్ని లోకములకు, గతించినవారికి, ఉన్నవారికి, రాబోవువారికి, సజ్జనులకు, దుర్జనులకు, విశ్వాసులకు, అవిశ్వాసులకు, నీకు, నాకు అన్ని విషయములలో క్రీస్తే మనకు గతి.

5. దేశమునకు ఏమి కావలసినను రాజువైపు చూచెదరు. అలాగే క్రీస్తువైపు చూచెదరు. అందరూ చూడరు. విశ్వాసులే చూచెదరు. క్రీస్తుమతము విశ్వాసులను రక్షించడానికి అందించును అవిశ్వాసులు అందుకోరు. దేవుడు ప్రభువుగా బైలుపడ్డారు. ఈ ఒక్క మాట చెప్పడానికి ఇన్ని తిప్పలు ప్రభువు బైలుపడ్డాడు.

6. ఒక దురాత్ముడు మధ్యరాత్రిలో ఎంతోమందిని చంపి స్నానముచేసి ఇంటికి వచ్చాడు. తండ్రి వచ్చాడని పిల్లలు లేచారు. వారిని ముద్దుపెట్టుకొన్నాడు. ఈ దుర్మార్గునికి ఇసుక రేణువంత మంచి ఉన్నది. క్రీస్తు అతనిలో లేకపోతే ముద్దుపెట్టుకొనడు. ఆ దుష్టుని దుష్టత్వములో ఇసుక రేణువంత మంచి క్రీస్తు స్వాధీనములో ఉన్నది. ప్రకటన 1:18, మృతుల లోకము యొక్కయు,

పాతాళముయొక్కయు తాళపు చెవులు క్రీస్తు స్వాధీనములో ఉన్నవి. క్రీస్తు పని అక్కడ ఉన్నది. క్రీస్తు అంటే అదే అర్థము. ఒకచోటేకాదు అన్నిటికి ఏర్పాటు అయ్యినాడు. ఐదు లోకములకు ఏర్పాటు అయినాడు.

7. యేసు నామము ఎఫెసీ. 4:5-6 క్రీస్తు అందరికి తండ్రి. దుర్మార్గులకు తండ్రి. అందరిలో వ్యాపించియున్నాడు. జ్ఞానమునకు సరిపడదు, నమ్మవలెను. నమ్మనియెడల చెడేది నీవే. నాకు తెలియుటలేదు, నమ్ముటలేదు. సరిపడలేదంటే నీవే చెడెదవు. అపో॥కార్య॥ 18:5. యేసు అనగా రక్షించేవాడు. క్రీస్తు అనగా రక్షించే పనిమీద ఏర్పాటు అయినవాడు. దాని. 9:25, మెస్సియ్యా, క్రీస్తు, యేసు. ఈ మూడు ఒక్కటే. నీ మనవి వినకపోతే నీవు ఏలాటి క్రీస్తువు అని అడుగవచ్చు. ఎప్పటికైనా రక్షిస్తాడని నీవు అనుకుంటే ఎప్పటికి అయినా రక్షిస్తాడు.

8. 1కొరింథి. 1:1-2. క్రీస్తు, మెస్సియా, యేసు. ఎన్ని మడతలు త్రిప్పిన మనలను రక్షించేవాడు ఏర్పాటు గలవాడు. తిరగేసిన, మరగేసిన, మనకొరకే ఏలాగైన త్రిప్పి రక్షిస్తాడు. నమ్మితేనే యేసుక్రీస్తు దేవుడు. రోమా. 9:5. సర్వాధికారియైన దేవుడు. మహాదేవుడు మెస్సియా కాకముందు, దేవుడు క్రీస్తు కాకముందు మహిమ దేవుడైయున్నాడు. యెషయా. 9:6 బలవంతుడైన దేవుడు, మనిషి కొరకు మనిషి అయినాడు. అసలైన దేవుడు, ప్రజలందరి కొరకు అసలైన మనిషియై, యేసుక్రీస్తు అయినాడు. ఇదే నా వ్రతము ఇదే నా హితము ఆమేన్.

### డిసెంబరు - 9వ తేదీ

# క్రిస్మస్ పితామహులు

**ఆది. 3:15; యోహాను 3:16; గలతీ. 4:4.**

1. సూర్యుడు అన్ని దేశములకు, అన్ని ఖండములవారికి తన వేడిమి, వెలుగు ఏలాగు ఇచ్చుచున్నాడో అలాగే ఈ వాక్యములోనున్న నీతిసూర్యుడు అన్నికాలముల వారికిని, అన్ని తరగతుల వారికిని వెలుగును, వేడిమిని ఇచ్చుచున్నాడు.

2. నేను కంసాలి అగ్నివంటివాడను మలాకీ. 3:2, యోహాను 1:4; లోకమునకు వెలుగు అయి ఉన్నానని చెప్పెను యోహాను 8:12, 12:46.

3. దేవుడు అంతములేని తన ప్రేమవలన ప్రేరేపించబడినవాడై నశించిన మనుష్యులమీద జాలిపడి తనకు ఒక్కడైయున్న తన కుమారుని విమోచకునిగా పంపి యోహా 3:16. పాపులను రక్షించుటకు 1తిమో. 2:5 మనలను రక్షించవలెనని నిశ్చయించుకున్నాడు గలతీ. 4:4.

4. పాతనిబంధన చరిత్ర ఉన్న ఏడు శతాబ్దముల పొడుగునను ఆయన విమోచనమును గూర్చిన వాగ్దానములు పదేపదే ఇచ్చుచునేయుండెను.

5. ఏదేను తోటలో ఆదాము, హవ్వలకును ఆది. 3:15 తరువాత పితామహులకును యిచ్చెను. ఆది. 12:3, 24;7 .

6. తర్వాత దావీదునకును 2సమూ. 7:12,13; యెషయా. 9:2-7; మలాకీ. 5:2-7. ప్రవక్తల మూలముగా మిగతా ఇశ్రాయేలీయులకును, ఆ వాగ్ధానమును వినిపించెను. కాలము పూర్తి కాగా దేవుడు తన కుమారుని లోకమునకు పంపెను గలతీ. 4:4.

7. ఆదాము, హవ్వలు పాపముచేసి చెట్టు చాటున దాగి, భయపడి, గొప్ప నేరము చేసినాము అని నిరాశపడు సమయమున దేవుడు నిరాశలోనున్న వీరికి నిరీక్షణ కలిగించినాడు ఆది. 3:15 ఈ వాగ్ధానము ఇచ్చెను. వారి హృదయ నేత్రములు, ఆత్మ నేత్రములు విప్పి దూరములో జన్మించు యేసును వారికి చూపించెను. వారు దర్శన రూపములో

దూరమందు జన్మించిన యేసునిచూచి, హృదయమందు జన్మించిన యేసునిచూచి సంతోషించిరి. అది వారు చేసిన క్రిస్మస్.

8. ఆది. 9:20లో జలప్రళయము వలన నాశనమైనారని నోవహు దుఃఖాక్రాంతుడై విచారములో ద్రాక్షారసము త్రాగి మత్తుడై వస్త్రహీనుడైయుండగా కుమారులు వస్త్రములు కప్పిరి. తాను చేసిన తప్పిదము తెలుసుకొని పశ్చాత్తాపము పొందెను. అట్టి సమయములో ఆయన హృదయ నేత్రము, ఆత్మనేత్రము తెరచినందున దూరములో తన గర్భమునుండి జన్మించిన యేసును చూచి దిగ్గునలేచి, షేము దేవుడైన యెహోవా స్తుతింపబడును గాక! అని స్తుతించెను. ఆది. 9:26. నిరాశలో ఉన్నవారికి నిరీక్షణ తారను చూపెను.

9. అబ్రాహాముకు అందరి వంశములు నీయందు ఆశీర్వదింపబడునని వాగ్ధానమిచ్చెను. ఆది. 17:5-7; 22:18; 26:4; 49:10.

10(ఎ). వాగ్ధాన వరుస క్రీస్తుప్రభువు జగత్తు పునాది వేయబడకముందే, అనాది కాలమందే, మొదటి రాకడ అనగా క్రిస్మస్ కాలము నియమింపబడెను.

10(బి). దేవుడు వాగ్ధానము:- హవ్వకు అందించెను ఆది. 3:15.

10(సి). దీవెన వాగ్ధానము:- నోవహుకు అందించెను. అది ఏదనగా నీతో నా నిబంధన స్థిరపరచెదను. ఆది. 6:18.

10(డి). ఆ దీవెన వాగ్ధానము:- నోవహు కుమారుడగు షేముకు అందింపబడెను. షేము దేవుడైన యెహోవా స్తుతింపబడునుగాక ఆది. 9:26.

10 (ఇ). ఈ దీవెన వాగ్ధానము అబ్రాహాముకు అందించబడెను ఆది. 12:3.

10(ఎఫ్). ఈ దీవెన వాక్యము ఇస్సాకుకు అందినది. ఇస్సాకుతోను నా నిబంధన స్థిరపరతును ఆది. 17:5-9.

10 (జి). ఈ దీవెన ఇస్సాకువల్ల యాకోబునకు అందించబడెను. ఆది. 28:4.

10(హెచ్). యాకోబుద్వారా యూదాకు అందెను. అది ఏదనగా షిలోహు. ఆది. 49:8-10.

10 (ఐ) యూదా సంతతిలో దావీదునకు అందెను. 2 సమూ. 23:5.

10(జ). ఈ వాగ్దానము దావీదు సంతిలో జన్మించిన మరియమ్మకు గాబ్రియేలు దూత అందించెను. లూకా. 1:30-32. దేవుని వాగ్ధానము ఒకరి తర్వాత అందుకొనిరి. వాగ్ధానము నెరవేరిన తర్వాత యూదులకే కాదు. అన్యులుకూడా అందినది.

1) సుమెయోను (లూకా. 2:29-32) ఇందులో అన్యుల సంగతి ఉన్నది.

2) అన్యులమైన మనము ప్రభువుని అంగీకరించితిమి. గనుక మనము ఈ పండుగ ఆచరించుటకు అర్హులమైయున్నాము. యెషయా. 9:6,7.

3) చీకటిలో నడుచుచూ జనులు గొప్ప వెలుగును చూచుచున్నారు. యెషయా. 9:2-7.

**1. పితామహులు:-** దర్శనములోచూచి క్రిస్మస్ చేసిరి

**2. దేవదూతలు:-** లూకా. 2:12,13. వీరు ప్రత్యక్షముగా తొట్టియొద్దకు వచ్చి ఆయనకిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానము కలుగునుగాక అని పాడిరి. వీరు ఈ విధముగా క్రిస్మస్ చేసిరి.

**3.** **గొల్లలు:-** లూకా. 2:15-20. తొట్టియొద్దకు వచ్చి చూచి హృదయములను కానుకలుగా తెచ్చి స్తోత్రించి చూచి క్రిస్మస్ చేసిరి.

**4.** **జ్ఞానులు:-** మత్త. 2:1,2. తూర్పు దిక్కున మేము ఆయన నక్షత్రమును చూచివచ్చి క్రిస్మస్ చేసిరి.

5. **మనము:-** ప్రస్తుతము విశ్వాసానుభవము ద్వారా క్రిస్మస్ చేయుచున్నాము. క్రిస్మస్ అనగా ఏమి? Christ = క్రీసు, Mas = అరాధించుట అనగా క్రీస్తుని ఆరాధించుట. ప్రభువును వారివలె చూచి ఆరాధన చేయవలెను. (CHRIST + MAS)

(1) ప్రభువు కనబడునా? కనబడును. నిర్గమ. 33:20; యోబు. 19:26; కీర్తన. 17:15.

(2) నరులు దేవునితో మాట్లాడిన బ్రతుకుదురు. ద్వితీ. 5:24.

(3) పాపములు దేవునినుండి మనలను మరుగుచేయును. యెషయా. 64:7.

(4) మనము పాపములను విడిచిన యెడల హృదయము శుద్ధిగానుండును. మత్తయి 5:8.

(5) సమాధానకర్త మనలో నుండవలెను. సమాధాన పడవలెను. దేవుడు- నా కుమారుడా! నీ హృదయము నాకిమ్ము (సామె. 23:26) అని అడుగుచున్నాడు. హృదయమిస్తే ఆయన ఆత్మతో నింపును. ఈ ఆత్మ సర్వసత్యములోనికి నడిపించును. నిజమైన సమాధానము నిజమైన క్రైస్తవ జీవితములోనికి నడిపించును.

(6) పరిశుద్ధత లేకుండ ఎవ్వడును ప్రభుని చూడలేడు . హెబ్రీ. 12:14.

(7) ప్రతివాని హృదయములో ఆత్మ జ్యోతిని ఆయన నిర్మించెను. ఆత్మను ఆర్పకుడి, ఆత్మపూర్ణులైయుండిడి. 1థెస్స. 5:18,19. ఆది పితామహులవలె ఆయననుచూచి క్రిస్మస్ చేయు భాగ్యము మీకు ప్రభువు అనుగ్రహించునుగాక. ఆమేన్.

**డిసెంబరు - 10వ తేదీ**

# క్రిస్మస్ శుద్ధి

**యెషయా. 9:6; లూకా. 2:1-8; గలతీ. 4:4**

దేవుని యెదుట తలంపు, దేవుడు నరుడు కావలెనని, ఈ కథ అన్నింటిలో మనము తీసికొనవలసినది జనాభా లెక్క మొదటి కథ:- జన్మ తరువాత పేరుపెట్టుట, తరువాత పెరుగుట, తరువాత తల్లిదండ్రులు చెప్పిన మాట వినుట. ఉద్యోగము, వివాహము శ్రమలు. తరువాత మరణము. ఇది మనుష్యునివి.

యేసుప్రభువువారు మనుష్యులలోనే జన్మించుటకు, పేరు పెట్టించుకొనుటకు, పెరుగుటకు, లోబడుటకు, బోధించుటకు, వివాహములో పాలు పొందుటకు, శ్రమలు అనుభవించుటకు మనిషిగా మరణము పొందుటకు ఈ ఉద్దేశ్యముతో వచ్చినాడు.

1. మనము జన్మించినపుడు మన జన్మము శుద్ధి చేయుటకు ఆయన జన్మించినాడు.
2. మన శ్రమ జీవితమును ఆయన శ్రమపడి శుద్ధిచేసెను.
3. ఆయన మరణము జయకరముగాలేదు. ఆయన మరణముపొంది మాదిరి చూపి తనను నమ్మినవారి మరణములను శుద్ధిచేయును.
4. ఆయన సమాధిలో ప్రవేశించెను సమాధినికూడ శుద్ధిచేసెను.
5. మనిషి కథ అన్నింటిలో ఆయన ప్రవేశించి ఆయన వాటిని శుద్ధిచేసెను. మన బ్రతుకు అంతయు సొరంగములను పోలియున్నవి. వీటి అన్నింటిగుండా మొదట ఆయన ప్రవేశించి యున్నారు గనుక మనము భయపడనక్కరలేదు ఆయన మరల మనకూడా వస్తారు.
6. దేవుని పది ఆజ్ఞల ప్రకారము ఎవడు నడువగలరని ఒక పిర్యాదు కలదు. అయితే ప్రభువు అన్ని ఆజ్ఞలలోనికి వెళ్లి వాటి ప్రకారము నడువగలరని ఆయన నడిచి చూపించినాడు.

7. ఇమ్మానుయేలు అనగా మనిషి దగ్గర దేవుడు ఉండుట, విశ్వాసులను, చనిపోయిన వారిని తిరిగి బ్రతికించుచున్నారు. సజీవులకు చావులేకుండా చేసి పరలోకమునకు తీసికొని వెళ్లిపోవును.

8. జనాభా లెక్కలలో, పాపాత్ములలో, యేసు అను ఒక పరిశుద్ధుని పేరు పడెను గనుక ప్రజాసంఖ్య శుద్ధి ఆయెను.

(1) దేవుడు ఏ రూపముతోను మనిషిని చేయక తన రూపముతో చేసెను తన 'ఘనతకు' అవమానము కల్గునని తలంచలేదు. (2) మరియు దేవుడు మనిషి రూపముగా భూలోకమునకు వచ్చెను.

**శుద్ధి శుద్ధి శుద్ధి! సర్వశక్త ప్రభు**
**సృష్టిజాలమంత నీ కీర్తి బాడును**
**శుద్ధి శుద్ధి శుద్ధి! కృపగలదేవ**
**ముగ్గురైయుండు దైవత్రేకుడా! ఆమేన్.**

Bible Mission HQ Guntur

### డిసెంబరు - 11వ తేదీ

# క్రిస్మసు సిద్ధి

### మలాకీ. 4:2; యోహాను. 1:16-17; అపో॥ 4:4-5

**ప్రార్థన:-** త్రాణకర్తవైన (రక్షణ కర్త) తండ్రీ! ఈదినాలలో మీ కుమారుని దానము నిమిత్తమై భూలోక సంఘమంతటికిని వస్త్రధానముగా నిన్ను నీవే దర్శించుము. నిన్ను నీవే దానముగా ఇచ్చుకొన్నందుకు మమ్ములను శుద్ధిచేసి, గద్దించి సిద్ధపరచుము. ప్రతివారికి వర్తమానము అందునట్లు జ్ఞానము, మనస్సాక్షి, శ్రద్ధగా వినుటను, మనోనిదానమును వెలిగించుమని ఈ సంవత్సర క్రిస్మసు దీవెనతో మమ్మును నింపుమని వేడుకొంటున్నాము ఆమేన్.

గలతీ. 4:4లో రెండు పంక్తులున్నవి. 1) కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను. 2) ఆయన స్త్రీయందు పుట్టెను. లోకములో అనేక జనాంగములున్నవి. (1) యూదుల గుంపు. ఎ) వారు దేవునిగూర్చి నేర్చుకొని జనాంగములకు బోధింపవలెను. బి) తమ్మును తాము శుద్ధిచేసికొనవలెను. లోకరక్షకుడు జన్మించవలెను. గనుక ఈ రెండు పనులమీదే ఎన్నిక జనాంగమును ఏర్పాటుచేసికొన్నాడు. మొదట ఎన్నిక జనములో ఎన్నికజనము వీరికి ప్రత్యేకమైన పనులు రెండు ఉన్నవి.

1. దేవుడు అందించు వాగ్ధానములు అందుకొనుట వీరు వరుసగా ఉన్నారు. వారు ఎన్నిక జనాంగము, లోక జనాంగము వీరు వాగ్ధానము అందుకొనేవారు.

2. హృదయమును పరిశుద్ధపరచుకొనవలెను. వాటిని నమ్మవలెను మనమును సమస్త కల్మషమునుండి కడుగబడవలెను. వాగ్ధానము విశ్వాసముద్వారా పట్టుకొనవలెను. దేవుడు కొందరిని రెండవ ఎన్నిక జనాంగముగా ఏర్పాటుచేసికొన్నాడు. వీరిలోనుండి లోకరక్షకుడు రావలెను. 1. హవ్వ 2.నోవహు, 3. షేము 4. అబ్రాహాము 5. ఇస్సాకు 6. యాకోబు 7. యూదా 8. దావీదు 9. ఇంకా అనేకులు, ముఖ్యమైనది మరియమ్మ. వీరు వాగ్ధానము అందుకొనేవారు. 1666 సం॥లు గడిచిపోయినవి. ఒక్కొక్క మనిషికి మధ్య కొందరు విశ్వాసులు ఉన్నారు. కాని వారు వాగ్ధానము అందుకొనలేదు. అందుకొనుట వేరు, వినుట వేరు. దేవునిదృష్టిలో అందరూ ఒక్కటే.

హవ్వ నుండి మరియ వరకు మొదట చివర ఇద్దరు స్త్రీలు ఉన్నారు. ఈ మధ్య ప్రజా పంక్తి వాగ్ధానము అందుకొని హృదయశుద్ధి చేసికొన్నారు. వాగ్ధానము ఒక్కటే కాని ఆ సంగతి హవ్వ విన్నదానిలో బేధము. అలాగే అందరికి ఇచ్చిన వాగ్ధానము ఒక్కటేగాని మాటలు బేధము. సంగతి ఎక్కువగాని మరియమ్మకు అదే వాగ్ధానముగాని సంపూర్ణము.

హవ్వ-నోవహు-షేము-ఇక్కడ కుమారులు స్త్రీయందు జన్మించెను. మొదటి స్త్రీ రక్షణ పోగొట్టుకున్నది. మరియమ్మ అనే చివరి స్త్రీ రక్షణ తెచ్చినది. ఇద్దరు వాగ్ధానవాహులు. హవ్వకు నోవహుకు, మరియమ్మకు బైబిలులేదుగాని మనకు ఉన్నది. వాగ్ధానము - విశ్వాసము - బైబిలు. వాగ్ధానాల కర్ర పట్టుకుంటేనే అందరి హృదయములు శుద్ధితోను, విశ్వాసముతోను ఉండును. ఆలోచించండి రెండవ ఎన్నిక జనాంగము ఆ ముఖ్యులవద్ద నిలబడి శుద్ధిచేసికొని నమ్మించి వెలిగించి శుద్ధిచేసికొని ఈ వాగ్దాన వాహులను విశ్వాసులను, భక్తులను ఆ ప్రకారముగానే కాపాడుచు ఎన్నిక జనమును భద్రపరచి మరియమ్మ యొద్దకు వెళ్ళి పాపములో పడకుండా చేయవలెను. ఎంత పనిచేసినాడో సైతాను పడవేయవలెనని చూచినాడుగాని దేవుడు పడనీయలేదు. ఎందుకంటే రక్షణాలోచన ఆయన మనస్సులో ఉన్నది. అది సైతానుకు తెలిసి ఏలాగు నెరవేర్చునో అని కనిపెట్టుచునేయుండును. అపవాది అనే సైతాను వచ్చి శోధించినది. పడవేసి ఇక రక్షకుడు రాడు, మొదటి ఆమెనే పడవేసినానని సంతోషించెను. సైతాను భక్తులందరిని పడవేసినాడు దేవుడు గద్దించి శుద్ధిచేసి లేపి నిలువబెట్టినాడు.

**ఉదా:-** పిల్లయున్నది బురదలో పడిరాగా శుభ్రము చేయగా తిరిగి పడెను. తల్లితిరిగి కడిగిశుద్ధిజేసి అడుగుకొనమని పంపెను. అట్లే దేవుడు మరియమ్మ వరకు దిట్టమైన సంభములుగా శుద్ధిజేసి నిలుబెట్టెను. అలాగే భక్తులందరిని శు భ్రముచేసి నిలువబెట్టెను. యాకోబు అంతకంటె పడిపోయెను అన్నను మోసము చేసెను. దేవుడు పారిపోవు వానిని దారిలో పట్టుకొని శుభ్రముచేసెను. గెలిచినవారిద్దరు ఓడిపోయినవాడు ఒకడు యూదా పడిపోగా దేవుడు లేపి నిలువబెట్టెను. దిట్టముగా యూదాలోనుండి వచ్చిన వారే యూదులు. సైతాను ఓడిపోయెను చాలా కాలమునకు దావీదు వచ్చెను. ఇతను పడిపోయెను. నాతానును లేపి అదో గోతిలో పడిపోయినవానిని లేపెను. కొండమీద పక్షి గోతిలో పడిపోయి తిరిగిలేచి కొండపైకి వచ్చినట్లు అక్కడనుండి దావీదు లేచెను. సాతాను ఓడెను

మరియమ్మ వచ్చెను. ఆమెను శోధించినట్లు రికార్డులోలేదు. షేము, మరియమ్మ పడలేదు మనము వీరివలె పడకూడదు, ఒకవేళ పడినను మిగతా భక్తులవలె పాపాలను ఒప్పుకొని నిలువబడినట్లయితే మనమును ఆయన కృపలో నిలుతుము. దూత కన్యక మరియమ్మతో కుమారుని కంటావని చెప్పగనే నమ్మినది. విని నమ్ముటలో ఈమె కన్యక. ఆ వార్త విని నమ్మి స్థిరపర్చుకొన్నది. స్థిరపర్చుకొనుటలో ఆమె కన్యక. ఏ విధముగా ఆమె కన్యక? మనమును మరియమ్మవలెనుంటేనే కన్యక వరుసలో స్థిరముగానుంటేనే ఆయన కృపలో నిలువగలము. హవ్వ –నోవహు 1666.

| | | |
|---|---|---|
| నోవహు – | షేము | 10 సం॥లు |
| షేము – | అబ్రాహాము | 1627 సం॥లు |
| అబ్రాహాము– | ఇస్సాకు | 1017 సం॥లు |
| ఇస్సాకు – | యాకోబు | 44 సం॥లు |
| యాకోబు– | యూదా | 81 సం॥లు |
| యూదా–దావీదు | | 647 సం॥లు |
| దావీదు–మరియ | | 1042 సం॥లు |

ఇన్ని సం॥లు హవ్వనుండి దావీదు వరకు వచ్చిన భక్తులు రక్షకుని కొరకు కనిపెట్టిరి. ఎంత ఓపిక? ఓపిక లేకపోతే వారెంతటి విశ్వాసులు?

1) హృదయ శుద్ధిగలవారు
2) వాగ్ధానములు గలవారు
3) పట్టుకొనేవారు
4) ఓపికగలవారు.

} అయ్యి ఉండవలెను.

యూదా–దావీదు వరకు 1647సం॥లు దావీదునుంచి మరియవరకు 1042సం॥లు కాని రక్షకుడు వస్తాడు వస్తాడు అని ఎదురుచూచిరి. కనిపెట్టినవారున్నారు. రెండవ రాకడ వరకు మనము ఓపికతో కనిపెట్టుచున్నాము. మనము కనిపెట్టిన యెడల గొప్పవారము. అట్టి ఓపిక లేకపోతే రాకడలో పాలులేదు.

క్రిస్మసు పండుగలు మూడు. 1) హవ్వమ్మ మొదలు, మరియమ్మ వరకు భక్తులు చేసిన క్రిస్మసు 2) మరియమ్మ– తూర్పు జ్ఞానులు చేసిన/చూసిన

క్రిస్మసు 3) తూర్పు జ్ఞానులు మొదలు సంఘ చరిత్రలోనుండి ఇప్పటివరకు మనము చేయు క్రిస్మసు నిరీక్షణ క్రిస్మస్ రేప్చర్ వరకు. నిరీక్షించేవారు చేసిన క్రిస్మసు చూచి నమ్మినవారికంటె చూడక నమ్మినవారే ధన్యులు అనే క్రీస్తు మాట ఆధారముగా మనమెంత ధన్యులము.

1. పాతనిబంధన భక్తులు దర్శన క్రిస్మస్ చేసిరి.
2. గొల్లలు, జ్ఞానులు దర్శించిన క్రిస్మస్ చేసిరి
3. మనము విశ్వాస/నిరీక్షణ క్రిస్మసు చేయుచున్నాము.

షరా:- ఈ క్రిస్మసు పాఠములో ప్రభువు రెండవ రాకడగూర్చి ఉన్నదా? లేదు. మరియమ్మ అనే కన్యక ప్రధానము చేయబడెను. పరిశుద్ధాత్మవలన గర్భము ధరించినది. 1) వాగ్ధానము 2) శుద్ధి 3) విశ్వాసము 4) ఓపిక ఇవి మరియమ్మ కలిగియున్నది. మనమును అట్లేయున్న వారితో సమానులమే. మొదటి రాకకు మొదటి కన్యక సిద్ధమైనందున రక్షకుడు రాగలిగినాడు. రెండవ రాకకు రెండవ కన్యక సిద్ధము కావలెను.

పై నాలుగు గుణములు కలిగిన భక్తుల సమూహమనే కన్యక తయారు కావలెను. ఒకటే కన్యక వారు ఈ గుంపులో చేరిన రాకడ సంఘ కన్యక. మరియమ్మ తయారయ్యే వరకు మొదటి రాకడ రాలేదు. మరియమ్మ వంటి సంఘము తయారయ్యే వరకు రెండవ రాకడ రాదు. మరియమ్మ గర్భము ధరించెను. విశ్వాసులు ఆత్మను ధరించినారు. సంఘ కన్యక క్రీస్తును ధరించునట్లు ప్రకటన 12వ అధ్యాయములో ఉన్నది. క్రిస్మసు సన్నిధి అయిపోతే రెండవ రాకడ రాగలదు. మొదటి రాకడ హృదయములో పట్టకపోతే రెండవ రాకడ ఎట్లు వచ్చును? ఆచార విశ్వాస క్రిస్మసు మంచిదా? విశ్వాసములేకుండా శుద్ధిలేకుండా చేసే క్రిస్మసు క్రిస్మసుకాదు. క్రిస్మసును, క్రిస్మసు దినమును నిష్కళంక కన్యకలవలె ఆచరించునట్లు దేవుడు తన కృప కుమ్మరించును గాక! ఆమేన్.

**24-12-50లో గుంటూరులో అయ్యగారు చేసిన ప్రసంగము**

Bible Mission HQ Guntur

డిసెంబరు - 12వ తేదీ

# జెకర్యా - దూత

**యెషయా. 9:7; లూకా సువార్త 1:11-17; ఎఫెసీ. 6:24.**

1. ఇంతసేపటినుంచి యాజకుడైన జెకర్యాతో మాటలాడుచున్న గబ్రియేలు దేవదూతయొక్క ప్రసంగమైపోయినది. ఇప్పుడు జెకర్యాగారు మాట్లాడుచు- (1) ఇది నాకేలాగు తెలియును (2) నేను ముసలివాడను. నా భార్య బహుకాలము గడిచిన వృద్ధురాలు అనెను. గనుక ఎట్లు సంతానము కలుగునో అను అవిశ్వాసము కలిగినది. వారి వృద్ధాప్యమును బట్టి వేసిన ప్రశ్నలవలన ఫరవాలేదు, తప్పుకాదు కాని అవిశ్వాసపడ్డాడు. అదే తప్పు అల్ప విశ్వాసమునుబట్టి నమ్మకము చెడిపోయినది.

దూత చెప్పినమాట నేను గాబ్రియేలను దూతను దేవుని సన్నిధిలో ఎల్లప్పుడు ఉందును. గాబ్రియేలు ఎల్లప్పుడు శుభకరమైన వర్తమానములు తెచ్చును. జెకర్యాకు నమ్మకము పుట్టించుటకై ఇదంతయు చెప్పెను. కాని యాకోబుతో పెనుగులాడిన దూత తన పేరు చెప్పలేదు. అబ్రాహాముతో దేవుడు నీకొక కుమారుడు పుట్టనైయున్నాడు అన్నప్పుడు అబ్రాహాము నవ్వాడుకాని, అప్పుడు దేవుడు కోపపడలేదు. కాని శారాయి నవ్వితే కోపపడ్డాడు. అబ్రాహాము దేవునికసాధ్యమైనదేదియును లేదు అని సంతోషముతో నవ్వాడు. అయితే శారాయి అట్లుకాదు. అందుచేత దేవుడు కోపపడినాడు. మరియమ్మ ఇది నాకెట్లు తెలియుచున్నది. పాత నిబంధనలో స్త్రీ బలవంతురాలు, పాతనిబంధన పురుషుడు బలవంతుడు. క్రొత్త నిబంధనలో బలహీనుడు. గాబ్రియేలు దూత మొదటిగా వచ్చిన అపోస్తలుడు నేను పంపబడినానని చెప్పెను. ఏలియాకూడా నేను యెహోవా సన్నిధిలో నిలిచేవాడనని చెప్పెను. అపోస్తలుడు అనగా పంపబడినవాడు అని అర్థము. ప్రవచనము ఇప్పుడు జరుగును కాని నెరవేరుట ఆలస్యము. ఈ మాటలన్నియు యుక్తకాలమందు నెరవేరును. ప్రభువు సన్నిధిని దేవదూత నిలువబడియుండును. యజ్ఞవేదిక వద్ద జెకర్యా నిలువబడెను. వీరిద్దరికిని పోలిక (Comparison) ఉంది. యాజకుడైయుండియు, తన అంశమును ప్రార్థనలో పెట్టినప్పటికిని దేవదూత ఆజ్ఞ ఇచ్చినప్పటికిని జెకర్యా నమ్మలేదు. కాబట్టి గబ్రియేలు దూత శపించెను. "మౌనివైయుందువు". ఈ మాట గొప్ప శిక్ష. ఈ మాట (ఆమెకూడ) భార్యకు చెప్పితే తాను నమ్మకపోతే ఏమందురో అని ఎవరికిని తెలియజేయక

మౌనముగా యుండెను. మాటపోయిన తెలియజేసే వ్రాత కృప. దేవదూతగారు తీసివేయలేదు. జెకర్యా తనయొక్క సేవ దినములు సంపూర్ణమైన తరువాత ఇంటికి వెళ్లెను. భక్తులు అవిశ్వాసమున్నను, అజ్ఞానమున్నను దేవుని సేవ మానలేరు. ఈవార్త తన భార్యకు తెలియజేసెను. ఎలిసబెతు గర్భవతియైనదని గర్భాలయములో తెలియజేయబడినది. దేవునియొక్క కృపలో బహుమానము కాని శిక్షలేదు. పాతనిబంధనలో ఉన్న భక్తులకంటే ఇప్పుడున్న వారికి ఎక్కువ వాగ్దానములు కలవు. ఎంతటి భక్తులైనా ఎప్పుడో ఒకప్పుడు అవిశ్వాసము కలుగునని మేము నేర్చుకొన్నాము. అవిశ్వాసము, చింత, దిగులు, అబ్రాహాము కథ వలన నేర్చుకొన్నాము. అవిశ్వాసము తన విశ్వాసమును మరియు తన విశ్వాసమును అభివృద్ధిపరచుకొన్నట్లు మా విశ్వాసమును బలపర్చుము. మేము వేయు ప్రశ్నలలో అపనమ్మిక యుండనీయకుము. ఈ రాత్రి మరలా మమ్మును కాపాడుము.

దూత లోపలకు రావడముతోనే అనగా మనిషిలాగు కనిపించుటతోనే తొందరపడి ఆలోచనలోనికి దిగెను. జెకర్యా ఆలోచించలేదు. మరియమ్మ ఆలోచించినది. ఒకవ్యక్తి అరుదుగా కనబడి యుండగా ప్రతివారికి తొందర సహజమే. మరియా! భయపడకుము. నీవుకృపను పొందితివి. మొదటిసారి దయాప్రాప్తురాలా! నీకు శుభమని చెప్పి పిలిచెను. తరువాత మరియమ్మ అని పేరుపెట్టి పిలిచెను. మత్తయి 1వ అధ్యాయములో నీవు ఆ కుమారునికి ఇమ్మానుయేలు అనుపేరు పెట్టుదువనెను. ఇక్కడ నీకు తోడైయున్నాడని యున్నది. అక్కడ ఇమ్మానుయేలు అనగా దేవుడు మనకు తోడైయున్నాడని అర్థము. కాబట్టి దేవుడు మనకు తోడైయున్నాడు. దేవుని కుమారుడు ఆమె గర్భమునందు పుట్టును. ఇది కృప. పుట్టకముందే కృపను పొందెను. మరియ భర్తయైన యోసేపుతో 'ఇమ్మానుయేలను' పేరు పెట్టెను. మరియతో "యేసు" అనుపేరు చెప్పెను. ఇక్కడ పేరు పెట్టుదువని అన్నది. అనగా దేవుడు వారికి ఆ తలంపు పుట్టించగా ఆ పేరు పెట్టుదురు. ఆయనకు సర్వోన్నతుడని బిరుదు ఉండును. దూతలుకూడా సర్వోన్నతుడని పాటలు పాడిరి. సర్వోన్నతుడు అనగా దేవుని కుమారుడు. ఆయన భూమిమీదకు వచ్చువాడు. కాబట్టి ఈ వరుస ప్రకారము దావీదు మహారాజు సింహాసనమును తీసికొనును. దావీదు యొక్క సింహాసనము యెరూషలేములో యున్నది. ఆత్మ రీతిగా సింహాసనము పడిపోలేదు. కాని శరీర రీతిగా పడిపోయినది. ఇది వెయ్యేండ్లలో జరుగును. దావీదు సింహాసనము శాశ్వతముండును యెషయా. 9:7.

దావీదుకు ముందు యాకోబు, యాకోబు 12 గోత్రములు. ఆయన యాకోబు వంశస్తులందరిని యుగయుగములు ఏలును. విశ్వాసులకు పరలోకములో అంతముండదు. దావీదు సింహాసనము శాశ్వతకాల రాజ్యము. ఈ నాలుగు విషయములు ఈ సువార్తలో మరియమ్మతో సంభాషించిన వాక్యములై యున్నవి. విశ్వాసులే యేసుప్రభువు యొక్క రాజ్యము.

1. ఆయన మహోన్నతుడగు దేవుని కుమారుడు

2. దావీదు వంశములోనుంచి వచ్చినవాడు గనుక దావీదు వంశము. యాకోబునుబట్టి ఇశ్రాయేలీయులు, యూదానుబట్టి యూదులు.

**క్రొత్త పాఠము:-** పుట్టబోవు శిశువునకు శిశువు అని పేరు పెట్టబడుట. ఆయన సింహాసనము రాజ్యము, శాశ్వతముండును. ఆయనే యూదా కుమారుడు దావీదు కుమారుడు.

**"ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అనుపేరు పెట్టుదువు"**

యేసుప్రభువు దేవుడు గనుక ఆయనకు దేవుని కుమారుడని పేరు వచ్చింది. ఆవుకు పుట్టిన దూడ ఆవే అందుము. అలాగే యేసుప్రభువు దేవునియొద్దనుండి వచ్చినాడు గనుక ఈయనా దేవుడే. పాత నిబంధనలో మెస్సియా, జెకర్యాతో చెప్పినపుడు ఇమ్మానుయేలని యున్నది. ఇక్కడ సర్వోన్నతుని కుమారుడని యున్నది. ఈయన పేరులనుబట్టి మనకు అన్నియు మేళ్లే. ఇమ్మానుయేలు, దానియేలు, యెహెజ్కేలు, ఇస్మాయేలు, అస్మా అనగా నీ ప్రార్తన ఆలకించియున్నాడు. యేసు అనగా దేవుడు. **దృష్టాంతము:-** యేసుప్రభువు సిలువ మ్రానుమీద పెద్దకేక వేసినపుడు ఎలోయీఎలోయీ అని పెద్దకేక వేసినాడు. ఇమ్మానుయేలు అనగా మనతో యున్నాడు. ఇస్మాయేలు, తరువాత ఇస్సాకులు పుట్టిరి. దేవుడే మన దగ్గర యున్నాడు. క్రీస్తు అనగా నా కొరకు ఏర్పరచబడినవాడు. యేసుక్రీస్తు గవర్నమెంటుకు విరోధముగా పటాలమును సిద్ధముచేసి రాజ్యమును తీసికొనవలెనని ఇప్పుడు ఆర్యసమాజము వారంటున్నారు. గెత్సేమనే తోటలో యేసుప్రభువు ఈ లోకము అంధకార రాజ్యమన్నాడు. ఆయన రాజ్యమునకు అంతములేదు. యాకోబు వంశస్థులను యుగయుగములు కోరుచున్నారు. పైని సర్వోన్నతుని కుమారుడని ఉన్నది. ఇక్కడ దేవుని కుమారుడని యున్నది. దూత- పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును. అందుచేత నీ కడుపున పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై యుండును. పరిశుద్ధాత్మ నిన్ను

కమ్ముకొనును. మరియమ్మను పరిశుద్ధాత్మ పూర్తిగా కమ్ముకొనెను. ఆమె పరిశుద్ధురాలు మరియు నీ బంధువురాలైన ఎలీసెబెతుకు శిశువు పుట్టుచున్నాడని చెప్పెను. ఎందుచేతననగా మరియమ్మయొక్క భక్తిని దృఢపరచుటకు మరియమ్మను గద్దించలేదు. జెకర్యాకు గద్దించెను. దేవుడు చెప్పిన ఏమాటయైనను నిరర్థకముకాదు. వెంటనే మరియమ్మ నమ్మెను దాసురాలలని ఒప్పుకొనెను.

**ఎలీసబెతు – మరియ:–**

లూకా. 1:39,56. ఈ వచనములో మరియ, ఎలీసబెతు అని ఉన్నది. ఈ ఇద్దరు కలిసికొని 3 నెలలు మాట్లాడుకొనిరి బహుశా వీరు పాతనిబంధన అంతా మాట్లాడుకొనియుందురు. కొంచెము సర్దుకొని మరియ, ఎలీసబెతు యొద్దకు వెళ్లెను. నజరేతు నుండి బయలుదేరినది. ఉత్తర దిక్కు, దక్షిణ దిక్కును కలుసుకొనబోవుచున్నది అని అయ్యగారు ఊహాగానము చేసి వ్రాసిరి (North is going to visit the south. This is the imagnation of Father Devadas Ayyagaru) ప్రభువు పైనుండి వచ్చెను. మరియ త్వరగా వెళ్లినది. జెకర్యా ఇంటిలో ప్రవేశించెను. యూదా ప్రదేశములలోని కొండసీమలోని ఒక ఊరు వెళ్లెను. ఎలీసబెతుకు వందనము చేసెను.

అయ్యగారు గుంటూరునుంచి దూరమునున్న బంధువుల ఇంటికి బైలుదేరి ఆ ఇంటి దగ్గరకు వచ్చినపుడు అక్కడ దగ్గరనున్న పిల్లలు నడువక పరుగెత్తుదురు. అలాగే మరియ అంతవరకు నెమ్మదిగా వచ్చి జెకర్యా ఇంటిలో త్వరగా ప్రవేశించెను. జెకర్యా దేవుని ఇంటిలో ప్రవేశించెను. ఎలీసబెతు మరియ వందన వచనము వినగానే ఆమె గర్భములోనున్న శిశువు గంతులు వేసెను (ఎలీసబెతు) మరియమ్మ వచ్చినట్లు యోహానుకు కూడా తెలిసి గర్భములో నుండి గంతులువేసెను. ఆత్మ చెప్పినందువల్ల గంతులు వేసెను. చిన్నపిల్లలు తండ్రిని నమ్మెదురట. దేవుడు చెప్పిన మాట Children believes. కొబ్బరి కాయ ఉంది, కొబ్బరికాయలో చెట్టుందంటే నమ్మరు. కాని కాయ భూమిలో పాతిపెట్టగా దానినుండి చెట్టు బయలుదేరును అదే చెట్టు అలాగే మన విశ్వాసము వంటిదే పసిపిల్లయందుండును. దా॥కీర్తనలు. 22:9.

దేవునియొక్క దూత లేక పరలోక వాస్తవ్యులు ఏదైనా ఒక పని చెప్పితే తొందరగా చేయవలయును. మరియమ్మ వెళ్లగా కడుపులోనున్న బిడ్డ ఎట్లు విద్దూరముగా గంతులు వేసెనో అలాగే రాకడ కాలములోనున్న మనమును

విడ్డూరముగా యుండవలెను. భక్తులైనవారు కలిసికొన్నప్పుడు వారివి ఒక్కొక్క దర్శనములు చెప్పుకొని వారి వారి విశ్వాసమును స్థిరపరచుకొందురు.

లూకా 1:41. ఎలీసబెతు పరిశుద్ధాత్మతో నింపబడినదై మరియతో నీవు కుమారుని కందువనెను. మనలోనున్న ఆత్మకును, పరిశుద్ధాత్మకును తేడాయున్నది. కొలతలలో బేధమున్నది. స్త్రీలలో నీవు ఆశీర్వదింపబడినదానవు. దేవదూత గారన్నమాటే ఇక్కడ మరియతో ఎలీసబెతు అన్నది. మరియమ్మ పరిశుద్ధాత్మ కృపవలన పరిశుద్ధుని గర్భమున ధరించెను. మరియు యేసుప్రభువు వచ్చును. ఆయన వలన లోకము రక్షింపబడును. గర్భఫలము ఆశీర్వదింపబడును అని అనకూడదు. ఎందుకంటే ఆయన దేవుడు ఇప్పుడు యేసుప్రభువు మానవుడుగా జన్మింపనైయున్నాడు. కాబట్టి నరులయొక్క ఆశీర్వాదము కావలయును. నా ప్రభువుయొక్క తల్లి నాయొద్దకు వచ్చినదని ఎలీసబెతు సంతోషించెను. పాత నిబంధనలో దావీదు మహారాజు "ప్రభువు నా ప్రభువుతో చెప్పెను" అని వ్రాసిరి. దావీదు యేసుప్రభువు పుట్టకముందే నా ప్రభువు అనెను. అలాగే ఇక్కడ ఎలీసబెతు నా ప్రభువు అన్నది. ఎలీసబెతు గర్భములో యోహాను గంతులు వేసెను. మరియు ఆయనకు 30 సం॥లు వచ్చిన తరువాత అరణ్యములో గంతులు వేయుచు అన్యులను గద్దించెను. అడవిలో కేకలు వేయు ఒకని శబ్దము అని యెషయా వ్రాసెను. ప్రభువు మరియమ్మకు కొన్ని సంగతులు తెలియజేసినపుడు ఆమె నమ్మెను. దేవదూత చెప్పినపుడు నమ్మినది. కాబట్టి ధన్యురాలాయెను. నా భర్తయైన జెకర్యా నమ్మలేదు. కాని నీవు నమ్మినావని మరియమ్మతో అనెను. యేసుప్రభువు పుడతాడని మీకా చెప్పిన తరువాత 350 సం॥నకు పుట్టెను. ఈ కాలములో పుట్టుటకు ఇంతకాలము పట్టింది అని ఒక మంత్రసాని అన్నది. స్త్రీలలో అనగా హవ్వ మొదలుకొని ఇంతవరకు ఉన్నటువంటి స్త్రీలలో గొప్పదానవు. ఎందుకంటే హవ్వ పాపమును తెచ్చినది. మరియమ్మ రక్షణ తెచ్చినది. కాబట్టి మరియమ్మ గొప్పది. ఆ రక్షకుడు లోకమును రక్షించును. యూదులకు గోషాయున్నది కాబట్టి వీరు సంఘముతో మాట్లాడినవారుకారు. అయితే, ఇప్పుడు ఆ గోషాలు పోయినవి. ప్రభువునుబట్టి ఈ కడవరి సమయములో స్త్రీలు మాట్లాడవచ్చును. స్త్రీలు తమ పురుషులయొద్దకు వెళ్ళి నేర్చుకొనవలయును. ఎందుకనిన సంఘములలో ఏమి చెప్పవలెనో వారికి తెలియదు గనుక. ఇప్పటికిని గోషాలు అక్కడక్కడ యున్నవి. లోకపద్ధతి ప్రకారముగా స్త్రీలు సంఘములో మాట్లాడుట స్త్రీకి అవమానము. ఈ చిన్నచూపులో స్త్రీలున్నారు. ప్రభువు, యోహాను. యోహానుయొక్క తండ్రి పురుషులున్నారు.

దేవునియొక్క సంగతులు తెలిసికొనుటకు బైబిలు మన ఎదుట ఉన్నది. మనము ప్రార్ధనద్వారా దేవునితో మాట్లాడు చున్నాము.

1. మనము ప్రసంగము చేయుటవలన మనుష్యులతో మాట్లాడుచున్నాము. 2. ప్రార్ధనవల్ల దేవునితో మాట్లాడుట. 3. కనిపెట్టుటవల్ల దేవుడు మనతో మాట్లాడుట. ఈ మూడు విషయములు గొప్పవే కాని దేవుడు మాట్లాడుట గొప్ప. మనము ప్రసంగము చేసేటప్పుడు దేవుడు మాట్లాడకపోతే అది శూన్యమే. ఎన్ని ప్రసంగములు చేసినా, ఎన్ని ప్రార్ధనలు చేసినా దేవుడు మనతో మాట్లాడని యెడల వ్యర్ధము. మాట్లాడినప్పుడే ఫలితముండును. ఇవి బైబిలులో ఉన్నవి. దేవుడు మనకు సమాధానము ఇవ్వకపోతే ఏమి లాభము? కాబట్టి మనము దేవునితో మాట్లాడుటయేగాక ముఖ్యముగా ఆయన మనతో మాటలాడవలయును. కనిపెట్టుటలో మనము జాగరూకతతో ఉండక పెడ తలంపులుంటే ప్రయోజనమేమియులేదు (మత్తయి 2వ అధ్యా॥ ఆధారము).

యేసుప్రభువు ఇదివరకు వచ్చాడు

యేసుప్రభువు ఇప్పుడు మనమధ్య ఉన్నాడు.

యేసుప్రభువు మరలా మేఘాసీనుడై వస్తాడు.

**ప్రార్ధన:-** దయగల తండ్రీ! ఈ దినమంతయు మమ్మును కాపాడినావు. వందనములు. ఎలీసబెతు చెప్పిన మాటలు పలికిన మాటలనిండా సంతోషమున్నది. కడుపులోనున్న శిశువుకూడా గంతులు వేసెను. స్త్రీలందరిలో మరియ గొప్పది. పరిశుద్ధులవలె ఉండుటకు మనస్సులను దిద్దుకొనువారు ఇట్టి ధన్యులైయున్నారు. అట్టి ధన్యత మాకు దయచేయుము. నూతనముగా దక్షిణాదినుండి వచ్చిన వారిని దీవించుము. రేపటి ఆరాధన (30-11-1956) దినమును దీవించుము. ఆమేన్.

**డిసెంబరు - 13వ తేదీ**

# దేవుని బూర

**కీర్తన. 118:17.**

**మలాకీ. 4:2; లూకా. 3:6; గలతీ. 4:4.**

ప్రార్థన:- ఓ కనికరముగల ప్రభువా! నీవీలోకమునకు త్వరగా వచ్చుచున్నావుగనుక మీ కృప మాకు దయచేసి మీ రాకడు సిద్ధపర్చుము.

యేసుక్రీస్తు పుట్టకముందే 40వందల ఏండ్లు గడిచిపోయెను. అప్పుడు యెహోవా అనే పేరు వాడుకలో ఉండెను.

యెహోవా - రాజు-400-షారోను- క్రీస్తు

పూర్వము యెహోవా అనుపేరు దేవుడు చెప్పెను. క్రీస్తు అనుపేరుకూడా దూత వలన చెప్పబడెను. యెషయా గ్రంథము క్రీస్తుపూర్వము వారు ఇంక 800 సం॥లకు పుడతారు అని చెప్పెను. యెహోవాకు మార్గము సిద్ధపరచుట లూకా. 3:6. ప్రభువు మార్గము సిద్ధపర్చాడు. యేసుప్రభువు పుట్టిన తరువాత వ్రాయబడెను. మార్గము సిద్ధపర్చుట అనేది వేదాంతపు మాట, విడ్డూరపు మాట. మన ఇంటికి చుట్టాలు వస్తే భోజనము సిద్ధపర్చుదుము. ఇన్‌స్పెక్టర్‌గారు వస్తే పుస్తకములు, తోట, స్కూలు మొదలైనవి సిద్ధపర్చుదురు. అంతేగాని ఇన్‌స్పెక్టరు వస్తే మార్గము సిద్ధపర్చుము అనము క్రిస్మస్ వస్తే ఇల్లు, వాకిలి, దేవాలయము సిద్ధపర్చుము అందుము. సువార్తలలో యెహోవా అనుమాట ఎక్కడను లేదు. గవర్నర్‌గారు వచ్చేటప్పుడు రోడ్డులు శుభ్రము చేయుదురు. ఈ కథలు వాక్యమునకు సరిపోయినవి.

1. గోతులు - ఎత్తు చేయుదురు
2. కొండలు - కొట్టివేయుదురు
3. వంకర - తిన్నగా చేయుదురు
4. కరుకు - సదును చేయుదురు

పైవన్ని సరిజేయవలెను. గవర్నర్‌గారు రాకముందు ఆర్డర్ ఇత్తురు. క్రీస్తుప్రభువు రాకముందే యోహాను వచ్చి ఈ నాలుగు జేసెను. ఎక్కువ యూదులకు బోధించుచునే క్రీస్తు ప్రభువు పుట్టియే యున్నాడని ప్రారంభించెను గాని ప్రజలలోనికి

రావలెను. క్రీస్తు ప్రభువు వచ్చినపుడు యూదులు ఆయనను అంగీకరించవలయును. గవర్నర్‌గారు స్త్రీ, కలెక్టర్‌గారు, జడ్జీగారు వారిని కలుసుకొని తీసికొనివస్తారు. యోహాను క్రీస్తు వారికి ముందు వస్తాడని, బోధిస్తారని యూదుల గ్రంథములో వ్రాయబడినది. మన కిటికీలోనుండి కొంచెము వెలుగు చూడగానే ప్రొద్దు పొడుచుచున్నది అంటాము. రేపు పొడుస్తాదని ఎవరు అనరు యోహాను మొదటనే తన్నుగూర్చిన సంగతి సరిగ్గా వ్రాయబడిన ప్రసంగములే బోధించెను.

దేవుని సభకు సందర్భము లేకుండా నన్ను నమ్మండి అని అన్నాడు, దానికి తగిన గుర్తులు చూపించెను. తన రాకకు ముందు యోహాను వచ్చెను. యోహాను అడవి బోధ చేస్తాడని వ్రాయబడియుండెను. సాధారణముగా గొప్ప ఋషులు బోధకులు ప్రజలలోనే అనగా పట్టణములలో బోధ చేయుదురు, గాని యోహాను అరణ్యములో బోధించెను. యోహాను వచ్చేసరికి యూదుల మతము నాలుగు విధములైన లోపములతో నిండియుండెను.

**1. గోతులు:-** లోపములు. మన మతమంతా లోపములు నిండియుండెను. 450 సం॥లు దేవుడు వారితో మాట్లాడనందున. ఉదా:- తుఫానులు వచ్చేటప్పుడు సముద్రం నిశ్శబ్దముగా నుండును. అలాగే క్రీస్తు ప్రభువు వచ్చే ముందు నిశ్శబ్దముగా నుండును. పంతులుగారు కొన్ని దినములు రాకపోతే పిల్లలు చదువు మరచిపోవుదురు.

**2. కొండలు:-** యూదులలో గర్వము ఉన్నది రోమా. 9:4 మేము దేవుని బిడ్డలమని సరిగ్గా సంగతులు గ్రహించలేదు. జ్ఞానములో లోపమున్నది.

**3. వంకర:-** ఎవరి ఇష్టప్రకారము వారు నడిచిపోవుట అనేది వారుకున్న లోపము. వారి గ్రంథమగు పాతనిబంధన ప్రకారము నడువక దేవుడు మీతో మాట్లాడుటలేదు అని ఎవరి ఇష్టప్రకారము వారు నడచిరి.

**4. కరుకు:-** ఎవరైన అన్యులు వచ్చి అయ్యా మీకు రక్షణ లేదు మొదలగునవి అడిగితే వారికి చాలా కోపము వచ్చి కఠినముగా జవాబు ఇచ్చుచుండిరి. పాపము ఒప్పుకొనరైరి.

ప్రసంగము విన్నా తరువాత వారు నిజముగా మారు మనస్సు పొంది బాప్తిస్మము పొందిరి. యోహానుగారి ప్రసంగము బహు కఠినముగా నుండెను. ఉదా:- సర్పసంతానమా గొడ్డలి చెట్టు వేరున ఉంచబడినది అనగా యూదులు

మతము పోయినది. యూదులు ఇతరులకు చెప్పరు. ఇతరులు వచ్చి చెప్పితే ఇష్టపడరు. ఈలాటివారు మనలోను ఉన్నారు.

వాక్యము సరిగ్గా గ్రహించని జ్ఞాన లోపము మనలోను ఉన్నది. గొల్లలు, జ్ఞానులు సరిగ్గా ఆరాధించిరి. యూదులలో కొందరు తమ లోపములు తీసివేసికొనిరి. గనుక క్రీస్తుప్రభువును అంగీకరించినారు గనుక ప్రభువు వారికి గురువు అయినాడు (మనవే కొంద). మనము ఎక్కువ సంగతులు నేర్చుకొంటున్నాము అని గర్వము మనకు ఉండకూడదు. 3) మన ఇష్టము వచ్చినట్లు నడువకూడదు. వాక్య ప్రకారము పరిశుద్ధముగా నడువవలెను. 4) మనలో విచారము, అవిశ్వాసము, చింత, భయము, మొదలగు 'కరుకు' రాళ్ళను తీసివేయవలెను. మన హృదయములోనున్న పొలములన్నియు తీసివేయవలెను. ప్రభువు మార్గము సిద్ధపర్చవలెను. అప్పుడే ప్రభువు మన హృదయములోనికి వచ్చును. అదియే క్రిస్మస్. 5) అడవి=మనిషి హృదయము. అడవిలో అనేక తేళ్లు, పాములు ఏలాగు ఉండునో అదే విధముగా మన హృదయములో పాములు ఉండును. బడిలో చెత్త ఉంటే తీసివేసి శుద్ధిచేసి క్రిస్మస్ చేయుదురు. మన హృదయములో పాపముంటే క్రిస్మస్ చేయుట ఎట్లు? అడవిలో అన్ని రకములుండును. మనిషి హృదయము అడవి, కొందరు నా బ్రతుకు అడివిలాగ ఉన్నది అందురు. మన లోపములన్నింటి తీసివేసికొని అప్పుడు క్రిస్మస్‌ను ఆచరింపవలెను. క్రిస్మస్ బాలునికి మార్గము సిద్ధపరచండి అప్పుడాయన మీ హృదయములోనికి వచ్చును. క్రిస్మసు బాలుడు మీ హృదిని ఆలయముగా చేసుకొనునుగాక. ఆమేన్.

**24-12-39లో రాజమండ్రిలో అయ్యగారు చేసిన ప్రసంగము**

**డిసెంబరు - 14వ తేదీ**

# క్రిస్మసు వార్తా హారులు

**యెషయా 7:14; లూకా 2:10-14; హెబ్రీ. 9:11-12.**

క్రిస్మసు కథ  మూడు భాగములు. క్రీస్తువారు పుట్టిన కథ. దేవుడు నరుల కొరకు పుట్టవలసి వచ్చినది. పుట్టకముందు పుట్టనైయున్నాడని పూర్వికులు నాలుగువేల సం॥లు చెప్పినారు.

1. మనిషి దేవుడై జన్మించుననేది మొదటి కథ.

2. ఆయన పుట్టవలసిన గడియలో కన్యకను ఏర్పరచెను. ఆయన పుట్టవలసి యుండెను. కన్యక ఎందుకనగా మామూలు స్త్రీ గర్భములో పుడితే తగాదేమి?

1. మనిషై పుట్టుట వింత 2. కన్యక గర్భములో పుట్టుట వింత.

కన్యక తన స్వగ్రామమునుండి 80మైళ్ళు నడచి బేత్లెహేములో ప్రవేశించెను. జనాభా లెక్క తీస్తున్నారు. ఈ కాలములోనే చక్రవర్తిగారు జనాభా లెక్క వ్రాయించిరి. గుడిలో కిక్కిరిసి ప్రజలు ఉన్నట్లు పట్టణములో కిక్కిరిసి యుండిరి. పశువుల పాకలో స్థలము దొరికెను. ఆయనను ఆమె ప్రసవించెను. ఆయనే శిశువు, లోక రక్షకుడు, దేవుడు. పరదేశులకు ఊయల లేదు. పశువుల తొట్టియే గతి. ఈ కథ నెరవేరుటకు 80 మైళ్లు నడిచి వచ్చెను ప్రజలు. తొట్టిలో శిశువు ఉన్నారు ఆయనకు బట్టలు లేక మరియమ్మ పేలికలలో పరుండబెట్టెను. 1. ఆకాశము 2. భూమి 3. రెండు లోకములు కలుగజేసిన తండ్రికి ఈ గతి వచ్చెను.

3. శిశువు జన్మించిన తరువాత దేవలోకమంతా వచ్చెను. అక్కడున్న దేవుడు ఇక్కడకు రాగా అక్కడున్న వారంతా ఇక్కడకు రారా? ఒక్క దూత వచ్చి వర్తమానము చెప్పగనే అందరూ దూతలు కలిసి పాటలు పాడిరి. "సర్వోన్నతుండగు". పూర్వికులు వస్తారని చెప్పిన ప్రభువు రానే వచ్చెను. మరియమ్మ, యోసేపు కాలములో అది నెరవేరెను.

1) గతించిన కాలములో<br>
2) భూలోకములో<br>
3) ఆకాశములో } క్రిస్మసు జరిగెను.

బేత్లెహేము మధ్య పాక, పాకమధ్య తొట్టె, తొట్టెమధ్య బాలుడు ఉండెను. ఆయన శిశువైన యేసుక్రీస్తు. ఈయనను గూర్చియే పండుగ చేస్తున్నాము. పట్టణము, పాక, తొట్టి కథకాదు, తొట్టిలోని బాలకుని కథ. మనకు ప్రభువు వస్తారని చెప్పిన పెద్దలు మరియమ్మ, గొల్లలు, దూతలు మనలను రక్షించరాలేదు. పట్టణములో పాక, తొట్టెకాదు వాటిని చూచుటకు తొట్టిలోని బాలుడు మనకు కావాలి. పొత్తి గుడ్డలవైపు కాదు ఆ బాలుని వైపు మనము చూస్తు ఆయకు నమస్కరిస్తే అదే క్రిస్మసు. ఆయన తట్టు చూచి నమస్కరించినవారే నిజమైన క్రిస్మసు పరులు. పూర్వము క్రిస్మసు చేసినవారు పండితులైనా, బాలుని తలంచే క్రిస్మసు చేసిరి. 20 వందల ఏడ్లంకు పుట్టిన ఆ పసి బాలుని చూస్తు నమస్కరించిన అదే క్రిస్మసు పిండివంటలు, భోజనములు మొదలైనవి సాధనాలు ఇవి ఉన్నా ఆక్షేపణ లేదుగాని (వీటిని చేసికొనుట తప్పులేదుగాని) అసలు క్రిస్మసు మాట ఉండాలి. ఆ బాలునివైపే దృష్టించుచుండాలి. అదే క్రిస్మసు. ఆ ప్రకారముగా చేయువారు ఈ దిగువ జాబితా వారంతా ధన్యులు.

1. పెద్దలంతా
2. మరియమ్మంతా
3. గొల్లలంతా
4. తూర్పు జ్ఞానులంతా
5. దేవదూతలంతా

} ఈ జాబితాలోని వారంతా ధన్యులు. ఈ మాటలు విన్నా మీరు దృష్టంతా ఆ బాలునివైపుంచి ధ్యానము చేస్తారా!

**ధ్యానము:-** 1. బేత్లెహేమును తలంచండి, పాక తలంచండి, తొట్టె తలంచండి, బాలుని తలంచండి. ఈ కండ్లతో కాదు మనస్సుతో తలంచండి. ఆయన జ్ఞాపకము రావడమే ఆయన కనబడటము.

2. ఆయన జ్ఞాపకము వచ్చినాడు గాన ఆయనకు నమస్కరించండి, ప్రేమతో నమస్కరించండి. పసి బాలుని ముద్దుపెట్టుకొన్న ప్రేమతో ఆ బాలునికి నమస్కరించండి అదే క్రిస్మసు అసలైన క్రిస్మసు అదే ప్రభువునకు ఇష్టమైన క్రిస్మసు. అలాగే ఆయనను జ్ఞాపకము ఉంచుకొనండి.

3. దేవా! మా నిమిత్తమై భూమిమీదకు వచ్చేటందుకు నీవు ఇష్టపడ్డావు. పాపలోకములోనికి, పాపులయొద్దకు, పాపులు కట్టిన పాకలోకి, పశువుల

నీళ్లు త్రాగే తొట్టిలోకి నీవు వచ్చేటందుకు నీవు వడబడ్డావు గనుక నీకు నమస్కారములు.

4. దేవా! సర్వలోకములను కలుగజేసిన దేవా మా లోకానికి వచ్చినావా! నీకనేక నమస్కారములు.

5. ఓ దేవా! నీవు మరియమ్మను పుట్టించినావు. నీవు పుట్టించిన ఆమె గర్భములో నీవు పుట్టినావు. అవమానమే, అగౌరవమే అయినను నీవు స్త్రీ గర్భములో పుట్టుటకు వడబడ్డావు. సిగ్గుపడలేదు. నేను పుట్టించిన గర్భములో నేను పుట్టినానని అందరకు తెలిసిన అవమానమని సిగ్గుపడలేదు. నీకనేక నమస్కారములు. దయగల ప్రభువా! నేడు 5 సంగతులు తలంచి ధ్యానించుటకు కృప దయచేసినందుకు నమస్కారములు. ఇంటివద్దను ఆ ఐదు సంగతుల ధ్యానమే ఈ దినమంతయును దయచేయుమని బేత్లెహేము బాలుడైన నిన్ను వేడుకొనుచున్నాము ఆమేన్.

Bible Mission HQ Guntur

### డిసెంబరు - 15వ తేదీ

# యేసుప్రభువు బిరుదులు

### యెషయా 7:14; లూకా. 2:29-32; 1తిమో. 1:1-17.

క్రిస్మసు మరలా వచ్చినది. ఈ వారం లోకమందంతట క్రిస్మసు ఆచరించే వారితో మనముకూడా ఆచరింతము.

యెషయా 9:6 యేసుప్రభువుకు బైబిలు అంతటిలో అనేకమైన బిరుదులున్నవి. పాతనిబంధన ఒక జాబితా, క్రొత్త నిబంధన ఒక జాబితా, యెషయా ఒక జాబితా ఈ మూడు చిట్టాలలోనివి ధ్యానించుటకు సమయము కలదా? ఇప్పుడు యెషయా లోని 9:6 ధ్యానించుకొందము. యెషయా 53లో ఉన్నదిగాని అది శ్రమను గురించి. ఈ దినము బిరుదులను గురించి ధ్యానించుకొందము.

1. శిశువు అనాది, అనంత దేవునికి వృద్ధిలేదు. ఎందుచేతనంటే ఆయనకు పుట్టుకలేదు, మరణములేదు, ఎవరికి పుట్టుక మరణము ఉండునో వారికి వృద్ధి అవసరము.

శిశువు వృద్ధిలో బాల్యము, యవ్వనము, కౌమారము, వృద్ధాప్యము ఉంటాయి కాని దేవునికి అవసరములేదు. అయినప్పటికిని మన నిమిత్తమై ఆయన శిశువైపోయినాడు. 740 సం॥లకు ముందే యెషయాకు కనబడినది. కాబట్టి ఆయన ఆ మాట చెప్పెను. మన నిమిత్తమై శిశువు పుట్టెను. ఇశ్రాయేలీయులు మోషేతో ఏమన్నారు? అయ్యా దేవుని చూడలేము ఆ యెహోవా అంటే భయముగా ఉన్నది మాకు వణకు గనుక నీవు మాకు బదులుగా మాట్లాడుము. సీనాయి కొండమీద ఉన్న స్థలమునకు కాక కొండచుట్టు ఉన్న గీత దాటితే భస్మమై పోవుదుము. తొట్టిలో ఉన్న శిశువు వద్దకు వెళ్ళేవారికి ఎవరికి భయములేదు. మన ఇండ్లలో శిశువు వద్దకు వెళ్ళగలము. భయములేదు చనువే. బంధువులు వచ్చి స్నేహితులువచ్చి, ఇతరులు వచ్చి ముట్టుకొనవచ్చును. కాబట్టి యేసుప్రభువు శిశువు యొక్క అవతారమెత్తెను. అందుచేత లోకములోనున్న అందరు ఆయనవద్దకు రావచ్చును.

ఇప్పుడు ఎదిగిన తర్వాత ఆయన వద్దకు వెళ్ళవచ్చును. ఎందుకంటే లోకమంతటిమీద ఒక మాట విసరెను. నాయొద్దకు వచ్చువారినెవరినైనను త్రోసివేయను. ప్రయాసపడి భారమును మోసికొనుచున్న సమస్తమైన వారలారా! నాయొద్దకు రండి అనెను, అట్లు అనుటకు శిశువైనాడు.

**యెషయా 7:14 ఇమ్మానుయేలు:-** యేసుప్రభువునకు ఈ పేరున్నది. అంతగొప్ప చనువైన రక్షకుడు మనకు దొరికి యున్నాడు. మోషేతో దేవుడేమన్నాడు? మోషే ఒత్తిగిలు ఈ ప్రజలు నామీద ఎదురు తిరుగుచున్నారు వారిని నాశనము చేసెదను. నీ సంతానమును వృద్ధిచేయుదుననగా అప్పుడు మోషే ఈ ప్రజలను నాశనము చేసినట్లయితే నాపేరు జీవగ్రంథములోనుండి తుడిపివేయుము అనెను. ఇప్పుడైతే మన ఇష్టము ముద్దుపెట్టుకొన వచ్చును. ఆరాధింపవచ్చు ఎందుకంటే ఇమ్మానుయేసు అనెడిపేరు ఉన్నది. అనగా దేవుడు మనకు ఇమ్మానుయేలు.

తోడు ఇమ్మానుయేలు అనగా దేవుడు మనతో కూడా యున్నాడు, మనకు తోడైయున్నాడు. పాపము చేసేటప్పుడు దానిని గురించి భయపడము ఎందుకంటే "క్షమించుము" అని అనగానే క్షమించు దైవకుమారుడైయున్నాడు.

**కుమారుడు:-** కుమారుడు ఇంకా ఎక్కువ సంబంధము కలిగి యున్నటువంటి మాట. శిశువైతే వేరేవారి శిశువై యుండవచ్చును. దేవుడు వచ్చినాడు గనుక దేవుని కుమారుడు అని అనవచ్చును. దూర ప్రయాణము చేయునపుడు మతోటివారు వెనుకబడిన వారికొరకు ఆగి కలిసికొని వెళ్ళుదము అట్లే దేవుని కుమారుడు మనకూడానే యున్నాడు.

**భుజముమీద రాజ్య భారముండును:-** ఆయన రాజైయున్నాడు. మనము ఆయన ప్రజలము ఆయన రాజ్యము సమాధానరాజ్యము. మనము మనకొరకు వచ్చిన శిశువని ఎవరిని గురించి ముసిరియున్నామో మనకు కుమారుడని ఎవరిని గురించి ఆలోచించినామో ఆయన మనకు రాజైయున్నాడు.

సరియైన మార్గమున దేశ జనమును నడిపించునట్లు, పోషించునట్లు సరియైన చట్టమును నడుపురాజు, ఆ రాజు ఇమ్మానుయేలైయున్నాడు. ఎక్కడో ఉండేరాజు కాదు. మనతోకూడా ఉండేరాజు. గనుక కూడా ఉండుట ఎందుకంటే ఇమ్మానుయేలై యున్నాడు. అది సంతోషకరమైన వర్తమానము. దూతలు ఇచ్చినది సంతోషకరమైన వర్తమానము. శిశువు, కుమారుడు, రాజు అనేవి సంతోషకరమైన వర్తమానములే.

**ఆశ్చర్యకరుడు:-** దేవలోకమునుండి మనకొరకు శిశువైనాడు. గనుక ఆశ్చర్యకరుడు. ఏ చక్రవర్తియైనా ఏ గుడిసెలోకైనా వెళ్ళి వారి మంచముమీద, చాపమీద, నేలమీద కూర్చొనునా? అట్లు చేస్తే ఆశ్చర్యము. ఎక్కడ సింహాసనము! ఎక్కడ పశువుల తొట్టి! ఎక్కడ దేవలోకము! ఎక్కడ పాపలోకము! ఎక్కడ దేవుడు!

Bible Mission HQ Guntur

ఎక్కడ పాపి! ఆశ్చర్యము. ఆయన దేవుడైయుండిన నరుడు. ఆయన నరుడైయుండియు దేవుడు. ఆయన కొండపై ప్రసంగము విని ఆశ్చర్యపోయిరి.

పిలాతు వీరు నేరము మోపుచున్నారు. నీ సంజాయిషి ఏమి? అని అడుగగా ఆయన జవాబు ఇవ్వకపోవుటవలన ఆశ్చర్యపడెను. ఆయన ఇమ్మానుయేలైయున్నాడు గనుక ఆశ్చర్యకరుడు. మనకు తోడైయున్నాడు. ఈ మర్మము విని హృదయము ఆనందించుగాక, ఆశ్చర్యపడునుగాక. పాపినైన నాకు తోడైయున్నాడు. "ఇమ్మానుయేలు" అని ఉన్నది అనగా "దేవుడు నా మొఱ్ఱ ఆలకించెను" అంతేకాదు, ఇమ్మానుయేలు అనగా దేవుడు నాకు తోడైయున్నాడు. ఆలాగుననే ఇంట్లో క్రిస్మస్ ఆరాధన చేసేటప్పుడు ఆశ్చర్యపడి ధ్యానించండి.

**ఆలోచనకర్త:-** కొన్ని నిముషములలో ఆ శిశువు ఎంతగా ఎంతవరకు ఎదిగెనో చూడండి. ఆ శిశువు కుమారుడంతగా, రాజు అంతగా, ఆశ్చర్యకరుడుగా ఇంకా అందరికి ఆయన చెప్పేవాడుగా ఉన్నాడు. యెరూషలేము వెళ్లెను. గలిలయ వెళ్లెను. యూదయకు వచ్చెను. అరణ్యమునకు వెళ్లెను.

కోర్డునకు వెళ్లెను. కొండమీదికి వెళ్లెను. పరలోకమునకు వెళ్లెను. ఎంతవరకు వెళ్లెను. ఒక కోర్టులో జడ్జిగారు నేరస్థునిమీద ప్లీడరు ఎంతగా వారి తరుపున వాదించినా వినలేదు. (Then the judge called him and gave him an advise) అప్పుడు జడ్జిగారు ఆ వ్యక్తిని పిలిచి ఒక సలహా ఇచ్చారు. నీవు రేపు కోర్టులో నాకు దయచూపండి, నేరుస్థుడనే కాని శిక్ష విధించుటకు కొంత దయచూపండి ఈలాగున అనమని ఆలోచన చెప్పునా? (But a king is a Judge and Counsellor) ఈయన మనతోకూడా ఉండి, తోడైయుండి ఆలోచన చెప్పే ఒక గొప్ప మహాశిశువు, ఆలోచన చెప్పేవాడైయున్నాడు.

**బలవంతుడైన దేవుడు:-** పరాక్రమశాలి మనము చేయలేని పని చేసిపెట్టగలడు. మన ఆలోచన చెప్పగలము గాని అన్ని చేసిపెట్టలేము. గాని ఈ శిశువు ఎటువంటిదైనా చేసిపెట్టగలడు. వట్టి మనిషి అయిన అన్ని విధముల సహాయము చేయలేడు. దేవుడు గనుక అన్ని విధముల సహాయము చేసిపెట్టగలడు. నీవు ఏమి భయపడనక్కరలేదు. నీకుకూడా చేసిపెట్టగల దేవుడు నీకూడా, నీవద్ద ఉన్నాడు. ఎందుకంటే ఆయన దేవుడు మాత్రమే కాదు ఇమ్మానుయేలునైయున్నాడు, బలవంతుడనేకాదు ఇమ్మానుయేలునై (ఎల్లప్పుడు తోడుగా) ఉన్నాడు.

**నిత్యుడగు తండ్రి:-** జడ్జిగారి కుమారుడు నేరస్థుడైనాడు. కోర్టుకు తీసికొనివెళ్ళిరి. తండ్రి ఎదుటికి కుమారుడు కోర్టుకు తెచ్చినప్పుడు కుమారుడు భయపడడు. ఎందుకంటే అన్యాయము చేయడు. తండ్రి ఇండియాలో ఉన్నా కుమారుడు బర్మాలో ఉన్నా ఇద్దరు ఒక్కచోటే ఉన్నట్లు. తండ్రిలేకపోయిన కుమారుడు ఉన్నాడు గనుక తండ్రితో ఉన్న పని కుమారునితో చెప్పవచ్చు. తండ్రి పరలోకములో ఉన్నాడు. కుమారుడు భూలోకములో ఉన్నా ఇద్దరు ఒక్కటే.

నిత్యుడగు తండ్రి అని యెషయా అనెను. శిశువును అనరు. ఒకవేళ అనిన ముద్దుకు కాని సృష్టికర్త అయియున్నాడు. గనుక ఆయనను తండ్రి అని అనవచ్చును. ఈయన ఇమ్మానుయేలునై యున్నాడు. గనుక ఈ నిత్యుడు మనకు తోడైయున్నాడు. మనకూడా ఉన్నాడు. ఈ 7కు ఇమ్మానుయేలు అని బిరుదు. చివరి బిరుదుకూడా ఇమ్మానుయేలు.

గనుక ఈయన మన ఇమ్మానుయేలైయున్నాడు. మనకు తోడైయున్నాడు గనుక ఇది క్రిస్మసురోజున చెప్పవలెను. కాని ఇప్పుడే చెప్పితిని గనుక ఆయనను ఇప్పటినుండి క్రిస్మసువరకు ఆరాధించండి. ఈ కొన్ని మాటలు మీ అందరి హృదయములలో క్రిస్మసు చెట్టువలెనుండునుగాక! ఆమేన్.

---

**21-2-52లో గుంటూరులో అయ్యగారు చేసిన ప్రసంగము**

**డిసెంబరు - 16వ తేదీ**

# యేసుప్రభువు వంశవృక్షము

**ఆది. 12:3; లూకా. 3:23-38; ఫిలిప్పీ 3:20.**

పరలోకమందలి తండ్రీ! మేము నీ కుమారునియొక్క వంశావళిగా ఉండేటట్లు మాకు వర్తమానములు దయచేయుము ఆమేన్.

అబ్రాహాముయొక్క కుమారుడును దావీదుయొక్క కుమారుడునునైన యేసుక్రీస్తు యొక్క వంశావళి గురించి ఈ దినము ఇక్కడ ఉన్న మీరు అబ్రాహామును తలంచుకొనవలెను. దావీదును తలంచుకొనవలెను. వీరిద్దరిమధ్యను యేసుప్రభువును తలంచుకొనండి. పోయినసారి మోషేనుగురించి, రెఫిదీమును గురించి విన్నాము. అది వేరు ఇప్పుడు ఒకవైపు అబ్రాహామును, ఒకవైపు దావీదును జ్ఞాపకము ఉంచుకొని వారిద్దరి మధ్య ప్రభువును ఉంచుకొని ప్రార్థించండి. అబ్రాహాము ఎందుకు ప్రసిద్ధికెక్కినాడంటే విశ్వాసమునకు. దావీదు ఎందుకు ప్రసిద్ధికెక్కినాడంటే రాజ్యపాలనకు. యేసుప్రభువు ఎందుకు ప్రసిద్ధికెక్కినాడంటే విశ్వాసమునకు, ఇంకా ఎందుకు ప్రసిద్ధి కెక్కినాడంటే దావీదువలె రాజ్యపరిపాలనకు. దావీదు లోక రాజ్యమునకు అయితే యేసుప్రభువు పరలోక రాజ్యమునకు. అబ్రాహాము ప్రసిద్ధికెక్కినాడంటే కొడుకు పుట్టకపోయినా పుట్టినట్టే ఆనందించాడు. దేవుడు చెప్పినప్పుడు నవ్వాడు అయిననుగాని నీ పనికి అనగా దేవునికి అసాధ్యమేమియులేదు, ముసలివాడికైనను కుమారుని ఇస్తాడు అని నమ్మాడు. యేసుప్రభువు ఉత్తర దేశములో సర్కీటులోనున్నపుడు శత్రువులు పట్టుకొని చంపేస్తారు. నేను లేచి బ్రతికిబైటకు వస్తాను అని శిష్యులకు ముందే చెప్పెను. ఈ మాట చెప్పిన 6 మాసములకు సిలువకార్యము జరిగింది. 6 రోజులకు ప్రభువును సిలువ వేస్తారనగా ఆయన బేతనియ వచ్చాడు. వీరు నన్ను చంపినా నేను మాత్రము బయటికి వస్తానన్నాడు. అదే మాదిరి అబ్రాహాము విశ్వాసము. నా కుమారుడు చస్తే మాత్రము బ్రతికివస్తాడు. ఆకాశ నక్షత్రములవలె అగుదురు. ప్రభువు అబ్రాహాము కుమారుని సంతానము ఆకాశ నక్షత్రములే నీ కుమారునిలోనుండి వచ్చును అంటే బాగుండును. కాల్వకు అడ్డు కట్టినపుడు నీరు ఏలాగు వెనుకకు తన్నునో అలాగే ఎన్నో సం॥లకు పుట్టబోయే యేసుప్రభువుయొక్క విశ్వాసము అబ్రాహాములోనికి తన్నినది. నేను గొప్ప పాపాత్ముడను అయినప్పటికి యేసుప్రభువు లక్షణములు ఉన్నవి అంటాడు. అయినా ఆ వంశావళి అబ్రాహాము, దావీదుల

వంశావళి అబ్రాహామునుయొక్క కుమారుడు ఎవరు? యేసుప్రభువు. యేసుప్రభువుకు తగిన తండ్రి ఎవరు? అబ్రాహాము.

పరలోక సంబంధముగా యేసుప్రభువు అబ్రాహాముకు తండ్రి. భూలోక రీతిగా అబ్రాహామే యేసుప్రభువుకు తండ్రి అయినాడు. దావీదు రాజు పరిపాలన చేయుటలో ప్రసిద్ధికెక్కెను. దావీదు కుమారుడైన యేసుప్రభువు పరలోక రాజ్యమునకు ప్రభువు, శరీరరీతిగా యేసుప్రభువు దావీదు కుమారుడు. విశ్వాసమును, పరిపాలన రెండు కలిస్తే క్రైస్తవ సంఘము. పాలస్తీనా దేశములో అబ్రాహామున్నపుడు శత్రువులనేకులున్నారు. వారందరు అబ్రాహామునకు నమస్కరించిరి. ఆ దేశములోని శత్రురాజులందరు అబ్రాహాము విశ్వాసమునకు (భక్తికి) లోబడి యున్నారు. గనుక యేసుప్రభువు అబ్రాహామువంటి ఒక విశ్వాసి, దావీదువంటి ఒక రాజును అయియున్నాడు. జరుగముందే జరిగిందని నమ్మి విశ్వాసులమువలె, పాపములను, శాపములను సైతానును పాపఫలితములను జయించు పరలోక రాజులవలె మనము నుండవలెను. మనము అబ్రాహాము దావీదులయొక్క వంశము మాత్రమేకాక యేసుప్రభువు వంశమైయున్నాము. అబ్రాహాము యుద్ధము లేకుండా శత్రువులను వశము చేసికొన్నాడు. అది జయమే, ఇదీ జయమే. ఆయన జయశాలి. ఈయన జయశాలి యేసుప్రభువు. జయశాలి సంఘమునకు జయము, అది మాత్రమేగాక తండ్రీ! వీరు ఏమి చేయుచున్నారో వీరికి తెలియదు క్షమించు అనుట జయము. శిక్షించు అనుట జయముకాదు క్షమించుము అంటే జయము. మనము జయము పొందవలెనంటే క్షమించవలెను. మనము అబ్రాహామువలె విశ్వాసులము, దావీదు వలె రాజులము ప్రభువును బట్టి సంఘముమీదికి శ్రమలు వచ్చునని రాకముందే ప్రభువు చెప్పెను. ఆ శ్రమ ఇప్పుడు వచ్చెను గనుక ప్రవచనము నిజమే. నెరవేరింది గనుక నమ్మవలెను.

శత్రువులను ఆపుచేయుము, క్షమించుము విశ్వాసము కాపాడుము అని అనవచ్చును గాని శిక్షించుము అని అనకూడదు. ముగ్గురిని గురించి ప్రార్థించాలి 1) సమాజము, 2) ఉపన్యాసకులను గురించి, 3) వారి సహాయకులను గురించి ప్రార్థించండి. కుమారుడనగా వచ్చినవాడని అర్థము అంతేగాని తల్లితండ్రికి పుట్టినవాడనికాదు.

**మరికొన్ని ప్రశ్నలకు జవాబు:-**

శక్తిగల దేవునికి మనుష్యులకు ఒక్క అవతారము చాలును. అనేక అవతారములు అనవసరము. 2) యోగాభ్యాసము కొంతమందికే కాని అందరు

చేయలేరు. గాని మేము చెప్పునది అందరు చేయగలరు. దినమునకు ఒక గంట చొప్పున సన్నిధి (ధ్యానములో) ఉంటే దేవుడు కనబడి మాట్లాడును. 3) కృష్ణుని యొక్క కథయు క్రీస్తుప్రభువు కథయు ఒకటికాదు. చాలా బేధమున్నది. ఒకటని చెప్పకూడదు. 4) దేవునియొక్క ఆయా పనులనుబట్టి ఆయా పేర్లు బిరుదులు కలిగినవి. క్రీస్తు 5 మెస్సియా, యేసు, యేసుక్రీస్తు, ప్రభువు, వాక్యము, క్రీస్తుయేసు, రెండవ ఆదాము, వెలుగు, దేవుని గొఱ్ఱెపిల్ల, యూదుడు, యెహోవా దూత, యెహోవా, శిల ఈ బిరుదులనుబట్టి దేవుని విషయములో మనము స్నేహితుడు, మనుష్య కుమారుడు, సోదరుడు అని సంతోషించుదుము.

ఒక ప్రక్క అబ్రాహాము, ఒక ప్రక్క దావీదు, వారిరువురకు మధ్య యేసుప్రభువు ఉన్నారని నిన్న చెప్పుకొన్నాము. అబ్రాహాము వంశము అంటే, ఏమనగా అబ్రాహామువల్ల వచ్చినవారిలో ఒకరు యేసుప్రభువు. అలాగే దావీదువల్ల వచ్చినవారిలో ఒకరు యేసుప్రభువు. యేసుప్రభువు వీరిద్దరిలో నుండి వచ్చినాడు గనుక యేసుప్రభువు అబ్రాహాము వంశమును దావీదు వంశమున్ను. అబ్రాహాముయొక్క వంశము వచ్చి వచ్చి యేసుప్రభువులో కలసి అంతమైపోయింది. అబ్రాహాము వంశములో ఎంతమంది ముఖ్యులున్నారో వారున్ను (రికార్డులో) దావీదు వంశములో ఎవరు ముఖ్యులైయున్నారో వారును యేసుప్రభువుయొక్క తండ్రులై యున్నారు. కాబట్టియేసుప్రభువు అబ్రాహాము దావీదుల వంశములోని వాడైయున్నాడు. యేసుప్రభువు దేవుడైనప్పటికిని మనుష్యులయొక్క వరుసలోనికి వచ్చియున్నాడు. గాన ఈ వంశ వృక్షము అబ్రాహాముయొక్క వంశవృక్షమా? యేసుప్రభువుయొక్క వంశవృక్షమా? అంటే యేసుప్రభువుకు కుమారుడుండాలి. ఆ కుమారునికి ఇంకొక కుమారుడు పుట్టాలి. ఆ కుమారునికి ఇంకొక కుమారుడు పుట్టాలి అది యేసుప్రభువు వంశవృక్షముగాని ఇది అలాగుకాదు. ఈ వంశవృక్షము ఒక విధముగా చూస్తే యేసుప్రభువు వంశవృక్షమేగాని అబ్రాహాము దావీదుల వృక్షముగా నుండును. దేవుడైన యేసుప్రభువు అబ్రాహాము యొక్క వంశ వృక్షములోను దావీదు వంశ వృక్షములోను చేరినందువల్ల అది యేసుప్రభువు వంశ వృక్షముగా అయింది.

ఉదా:- ఒక కన్యక ఒక ఇంటినుండి మరియొక ఇంటికి వివాహ మూలముగా పోయినందున మొదటి ఇంటిపేరు పోవును. మొదటి ఇంటిపేరున్న అంత ముఖ్యముకాదు. అలాగే దేవుడు మన వంశములోనే చేరాడు గనుక మన మనిషే. నరుడే, ఆయన దేవుడే గాని నరుడయ్యాడు. గనుక మన మనుష్యుడే.

వాక్యమున్నది. వాక్యము దేవుడైయున్నాడు. ఆ వాక్యమువల్ల సమస్తము కలిగినది. ఉన్నది ఏదైతే ఉన్నదో అది ఆయన లేకుండా ఆయన వాక్యము లేకుండా కలుగలేదు. యేసుప్రభువు అంతటికి, సృష్టికి, సృష్టిలో ఉన్నవాటికిని తండ్రి. గనుక కలిగియున్న దానిలో అబ్రాహాము, దావీదులు యేసుప్రభువుయొక్క వంశములోనివారు ఉన్నారు గాని మత్తయి ఆ కథ వ్రాయలేదు. యేసుప్రభువు అబ్రాహాము దావీదు వంశస్థుడు అని వ్రాసాడు.

భూలోకమంతటిలో ప్రజలున్నారు. ఆ ప్రజలలో క్రైస్తవ సంఘము లేచినది. మేము యేసుక్రీస్తు ప్రభువుయొక్క వంశము అని చెప్పుకొని గర్వించే సంఘము. ఆయన రక్తమువలన శుద్ధీకరింపబడి ఆనయలో చేర్చుకోబడిన సంఘము. తల్లిదండ్రుల యొక్క రక్తము, గుణములు, శక్తులు, శరీరము, అంతస్థు ఏలాగు బిడ్డలలోనికి వచ్చునో అలాగే యేసుప్రభువుయొక్క శక్తులు, లక్షణములు, రక్తము, పవిత్రత మొదలగు అన్ని లక్షణములు ఆయన బిడ్డలైన సంఘములోనికి వచ్చినవి. కాబట్టి క్రైస్తవ సంఘమునకున్న పవిత్రాశయము ఏమిటంటే మేము యేసుప్రభువు యొక్క వంశము. మేము ఆయనలోనుండి రక్తములోనుండి వచ్చినవారము. నీలోనుండి ఎవరైన ఏదైనా తీసివేయగలరు గాని నాలోని వంశమును తీసివేయలేరు. మీరు రోమీయుడనైన నన్ను బాధింతురా? అని పౌలు అనగా కొట్టుట మానివేసిరి. ఎందుకనగా అతడు గవర్నమెంటు వంశము గనుక జడిసి మానివేసిరి. కాబట్టి ఇప్పుడు భూలోకమునుండి వేరైనది క్రైస్తవసంఘము. తక్కినవారుకూడా దీనిలోనికి చేరవచ్చు. చేరుదురుకాని అది ఏర్పాటు. ఇప్పుడు అన్య సంఘములలో నున్న వారు ఈ ఏర్పాటు సంఘములోకి వస్తే వారుకూడా ఏర్పాటు సంఘమే. ఈ సంఘము కొంత దేవుని వాక్యముమీదను, కొంత వారి సొంత జ్ఞానముమీద అనుకొన్నందువల్ల బేధమువచ్చెను. ఆదిలో యిన్ని సంఘములు ఇన్ని మిషనులులేవు. ఒకటే సంఘము. ఒకరొక విధముగాను మరియొకరింకొక విధముగాను బోధించలేకపోయెను.

డిసెంబరు - 17వ తేదీ

# స-మా-ధా-న-ము

## నిర్గమ 32:30-34; లూకా 2:14; 1కొరింథి. 16:13.

లూకా. 2:14. యేసు పుట్టినప్పుడు దూతలు స్తుతించిరి. ఆయనకిష్టులైన వారికి సమాధానము అని.

సమాధానము అనగానేమి?

**1. స:-** సత్యవేధమును బాగుగా పఠించుట. 1) బైబిలు చదువుటేకాదు, 2) ధ్యానించువారు 3) సారాంశమును గ్రహించుట. అంటే ఈ వాక్యమును గురించి ఏమి చెప్పుచున్నది, సంఘమునుగూర్చి ఏమి ఉన్నది, ఇతరులనుగూర్చి ఏమున్నది, గ్రహించవలెను. అట్లు చేయక ఒక వాక్యములోనుండి మరియొక వాక్యములోనికి ఒక అధ్యాయములోనుండి మరియొక అధ్యాయములోనికి ఒక గ్రంథములోనుండి మరియొక గ్రంథములోనికి వెళ్లకూడదు అటువంటి వారిని ఆత్మ తండ్రి మెచ్చుకొనడు. గనుక వారికి వాక్యము అర్ధముకాదు.

**2. మా:-** మార్గోపదేశము చేయువారు. యోహాను 14:6 అనగా పరలోకమును గూర్చి బోధించేవారు. నేనే మార్గము, సత్యము, జీవము అని బోధించిన యేసు క్రీస్తునుగూర్చి బోధించువారు పాట (నరలోకమునుండి పరలోకమునకు).

**3. ధా:-** అనగా ధారాళముగా ప్రార్థించువారు. అంటే సర్వసృష్టిని గూర్చి దివారాత్రులు, విజ్ఞాపన ప్రార్ధన చేయువారు. యాకోబు. 5:16; నిర్గమ. 32:30-34; 1సమూ. 7:5-6; మత్త. 26:36-38, గెత్సేమనె తోటలో ప్రభువు ధారగా ప్రార్థించెను. జైలులో పౌలుసీలలు ధారగా పాడిరి, ప్రార్థించిరి. షద్రకు, మేషాకు, అబెద్నెగోలు ధారగా పాడిరి, ప్రార్థించిరి.

**4. న:-** నమ్మికతో జీవించువారు. అంటే కష్టాలలోను, నష్టాలలోను, ఇరుకులలోను, ఇబ్బందులలోను, అన్ని విషయములలోను ప్రభువే చూచుకొంటారు. ప్రభువు కొన్ని విషయములలో నీ నమ్మిక చొప్పున నీకు కలుగునుగాక అన్నారు. గనుక అపనమ్మికయుండకూడదు. నా

కొరకు దేవుడు నరుడుగా వచ్చినాడు అని నమ్మువారికే క్రిస్మస్ దీవెనలు కలుగును.

**5. ము:-** మురిసి మురిసి కానుకలిచ్చువారు. అంటే సంతోషముతో ఇచ్చువారు. సణగుట, విసుగుటకూడదు. హేబెలువంటి ఇష్టపూర్వకమైన కానుకలర్పించాలి. వారే దేవుని దృష్టికి నీతిమంతులు. నిజ విశ్వాసులు, నిజ క్రైస్తవులు, వారే దీవెన పొందువారు. హృదయపూర్వకమైన కానుకలర్పించువారే క్రిస్మసు దీవెన పొందుదురు. వీరికే సమాధాన దీవెన అందును.

1) స 2) మా 3) ధా 4) న 5) ము ఈ ఐదును ఎవరుచేస్తారో వారే క్రిస్మస్ చేయువారు. ప్రభువుని సంతోషపెట్టువారు. యుగయుగముల క్రిస్మస్ దీవెన పొందుదురు. ఈ ఐదు మాటలకు ఐదు పలుకులు 1కొరింథి. 16:13. ఈ క్రిస్మసునందు క్రీస్తు సమాధాన దీవెన మీకు అందునుగాక. ఆమేన్.



Bible Mission HQ Guntur

**డిసెంబరు - 18వ తేదీ**

# వాగ్ధాన క్రిస్మసు

ప్రభువు జన్మమునకు పూర్వము దేవుడు ఎన్నో వాగ్దానములను యిచ్చెను. ఒక వాగ్ధానమిచ్చెను, కొన్నాళ్ళయిన తరువాత ప్రజలకు ఏదో ఒక కష్టమురాగానే మరియొక వాగ్దానమిచ్చెను. ఏడ్చుచున్న ఆదాము, హవ్వలు వాగ్దానమును పొందగానే మిక్కిలి సంతోషించిరి. అట్లే మరియమ్మ వరకు వాగ్ధానము లిచ్చుచుండెను. మనకాలములోకూడా ఇట్లే జరుగు చున్నది.

నోవహు దగ్గర ఒక కష్టకాలము రాగానే ఒక వాగ్దానమిచ్చెను. ఇకనెన్నటికి అట్టి నాశనమును భూమిమీదకి పంపనని.

షేము కాలములో ఒక వాగ్దానమిచ్చెను. పిల్లలు మంచివారు కారు. ప్రతీ కుటుంబములోనూ ఇట్టి చిక్కు కనబడుచున్నది. తల్లిదండ్రులు మంచివారు కావచ్చును కాని పిల్లలు దుర్మార్గులగుదురు. ప్రతి కుటుంబములోనూ కన్నీటిధార కనబడుచున్నది. నోవహు ముగ్గురి కుమారులలో ఒకడు మంచివాడుకాడు. గాని ఒక గొప్ప వాగ్ధానము వారి కుటుంబమునందే చేయబడెను. షేము దేవుడైన యెహోవా స్తుతి నొందుగాక! ఆయన ఒక కష్టకాలమును రానిస్తాడు. తరువాత ఒక సంతోషకరమైన సంగతికూడా జరుగనిస్తాడు. విచారకరమైన సంగతి తరువాత మిక్కిలి సంతోషకరమైన సంగతి తరువాత అబ్రాహాము వచ్చెను. ఈయన సంగతి ముండ్ల తుప్పల మధ్యను ఒక పండు పడితే తీయుట ఎంతో అంత కష్టము. అబ్రాహాము సంగతి ఎక్కడ కష్టమున్నదో అక్కడే క్రిస్మస్. ఆదాముకు వచ్చిన వాగ్ధానముకంటే అబ్రాహాముకిచ్చిన వాగ్ధానము గొప్పది. భూమి నంతటిని కప్పివేయుచున్నది. కష్టము వచ్చిన తరువాత ఆయన జేసేపని ఆయన చేయును. శోధనలు, కష్టములు ఆయన రానిస్తాడు. అవన్ని వచ్చిన తరువాత అవన్నియు అంతరించి పోవునట్లు ఆయన చేస్తాడు. సూర్యుడురాగానే తేళ్ళు, పాములు, నక్కలు, తోడేళ్ళు మొదలగునవన్నీ వాటంతట అవే సర్దుకొనును. అట్లే దేవుని సహాయము వచ్చేముందు అవన్నీ ఒకటి తరువాత ఒకటి పారిపోవును. క్రిస్మసు వాగ్ధాన ప్రవచనము. కీడు వచ్చినది. దాని చాటున మేలు ఉన్నది. మేలు రానైయున్నదని తెలుసుకొనవలెను. ఒక వాగ్ధానము రానైయున్నది అనుకొనవలెను. అబ్రాహాము, ఇస్సాకు కాలములో కరువు వచ్చినది. వారు అచ్చటనే ఉండవలసినది గాని

వాగ్ధాన దేశము దాటి అన్యదేశము వెళ్ళవలసి వచ్చినది. అన్యరాజు దగ్గరుండవలసివచ్చినదని చాలా విచారించెను. అబ్రాహామునకు వినిపించిన వాగ్ధానమే ఇస్సాకునకు వినిపించెను.

1. కొందరికి కష్టకాలము వెళ్ళిపోయిన తరువాత వాగ్ధానము వినిపించును.

2. కొందరికి కష్టకాలములోనే వాగ్ధానము వినిపించును.

ఇస్సాకు = నవ్వు. ఇస్సాకు తన పేరునకు తగినట్టుగానే సంతోషమునను‌భవించెను.

యాకోబు తాతగారి ఆశీర్వాదము ఈయనకు కూడా వచ్చెను. విచారములో సంతోషము కుటుంబము గందరగోళము జరిగినపుడు దేవుడు దిగి ఇస్సాకుద్వారా యాకోబును ఆశీర్వదించెను.

యూదా తాతగారి, తండ్రిగారి వాగ్ధానము ఈ అబ్బాయిలో నెరవేరును. యేసు వారి జన్మ వాగ్ధానము యూదాలో కలదు అది కొదమసింహాము యోసేపునకిట్టి వాగ్ధానములేదు.

యాకోబు గోషెను దేశములో 17సం॥లుండెను. పరదేశము వచ్చినారు. ముసలివాడైన తండ్రి చనిపోవుచున్నాడు. బిడ్డలకు విచారమున్నదా? యూదా ఆశీర్వాదమును తక్కిన కుమాళ్లందరు విన్నారు. బిలాము ఇశ్రాయేలీయులను కొండెక్కి దీవించెను. ప్రకటనలో యేసుప్రభువునకు వచ్చిన పేరు వేకువ చుక్క. ఇశ్రాయేలీయులకు అరణ్యములో వనవాసమైన తరువాత ఏమి కష్టము వచ్చినది? బాలాకు ఇశ్రాయేలీయులను శపించుమనెను. గానీ బిలాము దీవించెను. కష్టకాలమున దేవుడు తన బిడ్డలను భయపడకుడి అని ఆదరించును. మరియొక ప్రక్కన దీవించుము.

**డిసెంబరు - 19వ తేదీ**

# క్రీస్తు జన్మ సమస్యలు

2012 సం॥ము క్రిందట ఇటలీ దేశములోని రోమా పట్టణమందు ఔగుస్తు అను పేరుగల ఒక చక్రవర్తి ఉండెను. ఆయన రోమా ప్రభుత్వమంతటికి అధిపతి. రోమా ప్రభుత్వమువారు ఆ కాలమందు సర్వప్రపంచమును ఏలుచుండిరి. సర్వ ప్రపంచమనగా అప్పటి ప్రపంచము. వారి అధికారము క్రింద పాలెస్తీనా దేశముకూడా నుండెను. అది యూదుల నివాసదేశము. దాని ప్రధాన పట్టణము యెరూషలేము. దాని సమీపమందు బేత్లెహేము అనునొక చిన్న పట్టణముండెను. ఆ దేశములో ఉత్తర భాగమందు చాలదూరమున నజరేతు అనునొక గ్రామముండెను. అక్కడ ఒక కన్యకయుండెను. ఆమె పేరు మరియాంబ. లోకరక్షకుడైన యేసుక్రీస్తు ప్రభువు కన్యకా గర్భమునందు జన్మించుననియు బేత్లెహేము ఆయన జన్మస్థానమనియు బైబిలులో కొన్నివందల ఏండ్లు క్రిందటే లిఖితమై యుండెను. ఉత్తరాదిని ఉన్న కన్యక దక్షిణ పరగణాలలోనున్న బేత్లెహేమునకు ఎట్లు రాగలదు? యూదుల స్త్రీలకు ఘోష నియమమున్నది. అయితే ఆమె రానియెడల దైవవాక్కు నెరవేరదు. అది నెరవేరుట ఎట్లు? నరులు ఈ సమస్యను విప్పలేరు. గానీ దేవుడే ఈ సమస్యను పరిష్కరించెను. ఏలాగనగా: లోకములోని అన్ని దేశములలో జనాభాలెక్క వ్రాయవలెను. అని ఔగుస్తు చక్రవర్తి ఆజ్ఞ ఒకటి జారీ చేయించెను. ప్రజాసంఖ్య లిఖిత కాలమందు పురుషులు మాత్రమే తమ పూర్వికుల పట్టణములకు వెళ్ళవలెను. అక్కడ వారు గవర్నమెంటు ఆఫీసులో తమపేరు వ్రాయించుకొనవలెను. స్త్రీలు రానక్కరలేదు. గనుక మరియాంబ కూడ రానక్కరలేదు. ఇదివరకు చెప్పినట్లు ఆమె రానియెడల లోక రక్షకుడు బేత్లెహేములో ఎట్లు జన్మింపగలడు?మరియాంబను వివాహమాడనైయున్న ఆయనపేరు యోసేపు. అతడు నీతిపరుడును మరియాంబ పవిత్రురాలు. ఆమె దైవ ప్రభావము వల్ల గర్భవతియాయెనని దేవదూత ప్రత్యక్షతవల్ల తనకు తెలిసినది. అందుచేత అతడు ఆమె విషయములో ఎట్టి సందేహము లేనివాడై యుండెను. ఆయన నజరేతులో బయలుదేరుచున్నప్పుడు, ఆమెకూడ ఆయనతో ప్రయాణము చేయగోరెను. ఇద్దరును యుక్త సమయమందు దక్షిణమందలి బేత్లెహేము చేరిరి. ఆ సమయములో పాలెస్తీనాయొక్క అన్ని దిక్కులనుండి యూదులువచ్చి బేత్లెహేములో బసచేసి

యుండిరి. అందుచేత మరియాంబకు సత్రములో స్థలము లేకపోయెను. కాబట్టివారు పశువుల పాకలోనికి వెళ్ళి బసచేసిరి. ఆ రాత్రి ఆమె ప్రసవించెను. మగశిశువును అనగా కొన్నాళ్ళకు యేసుక్రీస్తు అను నామమున ప్రసిద్ధికి రానైయున్న లోకరక్షకునికి ఆమె బేత్లేహేములో జన్మనిచ్చినందున ఈయన జన్మ ప్రవచనము నెరవేరినది. ఈ నెరవేర్పునకు మూలమేమై యుండును? (1) చక్రవర్తియొక్క ఆజ్ఞయా? (2) బేత్లెహేము వెళ్ళవలసిన అగత్యములేని మరియాంబ తన స్వంత ఇష్టము చొప్పున అక్కడకు వెళ్ళుటయా? దేవుడే చక్రవర్తి మనస్సులో ప్రజాసంఖ్య కార్య విషయమైన తలంపు కలిగించెను. దేవుడే మరియాంబ మనసున వెళ్ళవలెనను ఇష్టమును కల్గించెను. ఇదంతయు దైవసంకల్పన. సర్వలోక రక్షణార్థమై, సర్వలోక రక్షకుడైన యేసుక్రీస్తుప్రభువు, సర్వలోక ప్రజాసంఖ్య కాలమందు జన్మించుట బహుసవ్యముగా నున్నది. ఈ దైవ సంకల్పన వృత్తాంతమును సర్వజనులు అంగీకరింపదగినదై యున్నది. అట్టి అంగీకరించగల మనస్సును ఆది దేవుడు మీకనుగ్రహించునుగాక! తథాస్తు.

### డిసెంబరు - 20వ తేదీ

# క్రిస్టమస్ బోధ

ప్రియులారా! జ్ఞానులవలెను, గొల్లలవలెను మీరుకూడ ఉండండి, దూతలవలె ఉండండి. జ్ఞానులనగా భూలోక జ్ఞానముగలవారు. మీరు పరమార్ధ జ్ఞానులవలె ఉండండి. అనగా పరమార్ధములను తెలిసికొనువారు . గొల్లలవలె ముఖాముఖిగా, అనుమానము లేకుండా మహిమ వెలుగునుచూచి దూతల సైన్యముతో కలిసి స్తుతిలో ఏకీభవించినవారు, దూతలస్వరము విన్నవారు, ఆశ్చర్యపడినవారు, అభ్యంతరపడనివారు, దేవబాలుని మ్రొక్కినవారు; ఈ గొల్లల వరుసలోకి రండి. దూతల వరుసలోకి రండి. దూతలు మహిమలో మెలగి బయటకువచ్చి సువార్త చెప్పినవారు, శుభవార్త తెచ్చినవారు, మిమ్మును కాయువారు, పరలోక మహిమ సమాధానమును ప్రకటించినవారు, మొదట స్తుతిచేసినవారు; గనుక ఈ దూతల వరుసలోకిరండి!

చుక్క వరుసలోకి రండి! చుక్క సువార్తను జ్ఞానులకు చాటినది. జ్ఞానులు చుక్కనుచూచి గ్రంథములు చూచిరి, చదివిరి. చుక్క శిశువున్న ఇంటిమీద నిలిచినది. తొట్టె వరుసలోకి రండి. క్రీస్తును మోసినది తొట్టె. అది క్రీస్తు సింహాసనమైనది. మీ హృదయములను తెరచి ఆయనకు సింహాసనముగా వేయండి! మరియ వరుసలోకి రండి! సంతోషించండి, భయపడవద్దు, దూతను చూడండి, వర్తమానము అందుకొనండి. యోసేపు వరుసలోకి రండి! అనుమానించవద్దు, సందేహించవద్దు, నిజము తెలిసికొనండి. నిజము తెలియు నిమిత్తము ఆలోచించండి. స్వప్నములో దూతను చూడండి. దూత వర్తమానము అందుకొనండి. ఆ ప్రకారమే చేయండి. ఇన్ని వరుసలలోనికి వచ్చినయెడల నిజమైన క్రిస్టమస్ చేసినట్టు.

క్రీస్తు బాలుని వరుసలోనికి రండి! పరిశుద్ధుడనైన నేను పాపులకొరకు వచ్చియున్నాను. జ్ఞానులైన ప్రియులును, గొల్లలైన ప్రియులును నన్ను చూడవచ్చిరి. వృద్ధుడైన ప్రియుడు నన్ను గురించియు నా తల్లిని గురించియు ప్రవచించెను. నన్ను చూడవచ్చినవారి దీవెనకన్నను, నన్ను వరించిన వారి దీవెన గొప్పది. మరియ నా విషయమై ఆశించలేదు. ఆమె గర్భమున నేను వసించెదనని తలంచలేదు. ఆమె నాకు తల్లిగా పరిగణింపబడినది. అట్టి విశ్వాసము గలిగిన స్త్రీ

గర్భములో కత్తి దూసుకొని పోవునని ప్రవక్త ప్రవచించినాడు. ఆమె తన హృదయములో ప్రవక్త ప్రవచించినట్టి మాటను భద్రపరచుకొన్నది. ఆమె విశ్వాసము గొప్పది. అదేవిధముగా నేను చెప్పు మాటలను మీరు భద్రపరచుకొనవలెను. నేను పుట్టకముందు క్రిస్టమస్ జరిగినదా? జరిగినది. పాతనిబంధన ప్రవక్తలకు నన్ను గురించిన వాగ్దానము చేయబడినపుడు వాగ్దాన క్రిస్టమస్ జరిగినది. ఆకాశమధ్యమునకు పెండ్లి కుమారుడు వచ్చునప్పుడు క్రిస్టమస్ పండుగ జరుగును. దైవజనుడైన దేవదాసు అయ్యగారు పరలోకమునకు వచ్చినప్పుడు నేను స్వయముగా ఆహ్వానించెదను. అప్పుడు దైవజనుడు నన్ను స్తుతించగా అక్కడ క్రిస్టమస్ జరుగును. ఇట్టి క్రిస్టమస్ ప్రతివారియొక్క అంతరంగములో జరుగునుగాక! ఆమేన్.

### డిసెంబరు - 21వ తేదీ

# దైవ నక్షత్రము

**"ఉదయదిశి తస్య నక్షత్రం దృష్టవన్తోవయం తంప్రణిపతికుమాగతాః"మత్తయి. 2:2.**

ఈ నక్షత్రమువలన కొందరికి ప్రత్యేకమైన దైవసందేశము తెలిసినది. అందుచేత దీనిని దైవ నక్షత్రమని చెప్పవచ్చును. క్రీస్తునకు 720 సం॥లు ముందు పారశీక దేశములో జోరాష్టరు అను ఒక మహానుభావుడు ఇట్లు ప్రవచించెను. "కొన్ని దినములలో పరిశుద్ధ కన్యక గర్భవతియై కుమారుని కనగా ప్రకాశమానమగు చుక్క కనబడును. అందరికన్న ముందుగా మీరాయన చుక్కను చూతురు. దానిని వెంబడించి, ఆ పుణ్యపురుషుని పూజించి, సవినయముగా అమూల్యార్పణములను సమర్పించుడి. పరలోకమును సృష్టించినవాడు సర్వశక్తుడౌ ఆ వాక్యమే". దీనినిబట్టి ఆ దేశస్థులు ఆ నక్షత్రము కొరకు కనిపెట్టుచుండిరి. ఒకనాడది కనబడెను. ఈ ప్రవచన విషయము పరవాసులైన యూదుల వలన కూడ తెలిసినది. లోకరక్షకుడైన యేసుక్రీస్తు ప్రభువు జన్మించునపుడు ఒక నక్షత్రము పుట్టునని తమ మనోభావము వెల్లడించిరి. ఈ రెండు తెలిసికొన్న తూర్పుజ్ఞానులు క్రీస్తు పుట్టినప్పుడు బయలువెళ్ళి పాలస్తీనాలోని యెరూషలేము పట్టణమునకు చేరుకొని రాజైన హేరోదును యూదులరాజుగా పుట్టిన ఆయన ఎక్కడ అని అడిగిరి. ఆయనకు ఆ సంగతి తెలియనందున పండితులను పిలిపించి అడుగగా వారు బైబిలులోని మీకా అను పుస్తకమునందలి 5వ అధ్యాయము చదివి వినిపించిరి. అదేదనగా "బేత్లెహేము ఎఫ్రాతా! యూదావారి కుటుంబములలో నీవు స్వల్పమైన గ్రామమైనను నాకొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలోనుండి వచ్చును". వెంటనే వారు బయలుదేరి బేత్లెహేమునకు వెళ్ళి బాలరక్షకుని చూచి ఆరాధించి బంగారము, సాంబ్రాణి, బోళము అర్పించిరి. వారిని తమ దేశమునుండి యెరూషలేమునకు, బేత్లెహేమునకును నడిపించినది ఆ నక్షత్రమే. హేరోదు ఆ శిశువును చంపవలెనని తలంపుగలవాడై యున్నందున; ఆ ప్రాగ్దేశ జ్ఞానులు స్వప్నమందు దేవునిచేత బోధింపబడినవారై వచ్చినదారిన వెళ్ళక పెడదారిని తమదేశమునకు వెళ్ళిరి. ఈ చరిత్ర క్రిస్మస్ కాలచరిత్రకు సంబంధించిన చరిత్ర. క్రైస్తవులు డిసెంబరు నెలలోనే చదువుకొని ధ్యానింతురు. **చూచితిరా! తన కోటకు దగ్గరలో జరిగిన సంగతి హేరోదునకు తెలియదు. అట్టివారు నేడును కలరు. క్రైస్తవ మతము సమీపములో ఉన్నను ఆ**

**మత విషయములు తెలియని వారనేకులు గలరు.** పండితులు బైబిలు చదివి సత్యవృత్తాంతమును వినిపించినను, వారు వెళ్ళి ఆ బాలుని దర్శింపలేదు. వారికంటె ఎక్కువ తెలిసినవారెవరు? అట్టివారే దర్శింపలేదు. ఇది మిగుల ఆశ్చర్యముగా నున్నది. పాలస్తీనాదేశము ఆసియా ఖండములోని ఒక దేశము. తూర్పు దేశములలో నొకటి. క్రీస్తు మన ఆసియా ఖండస్థుడు. ఆయన మతము ఆసియా ఖండములో స్థాపింపబడిన మతము. తుదకది ఆయన శిష్యులవలన పడమటి దేశములకు వెళ్ళినది. ఆయన శిష్యులలో నొకరు మొదటి శతాబ్ధమునందే మన హిందూ దేశమునకు క్రీస్తుమతమును తీసికొనివచ్చెను. ఇప్పుడది సర్వలోక మతమైనది.

॥సీ॥ హృదయంపు పళ్ళెమందదిమి విశ్వాసము -
కానుకయిమ్ము బంగారమగును
హృదయధూపార్తిలో నిమిడించి ప్రార్థన -
రాజనిమ్మదియ సాంబ్రాణి యగును
హృదయంపుపాత్రలో నెగయు పశ్చాత్తాప - మునుబెట్టి
యిమ్మది బోళ మగును
బంగారమైన సాంబ్రాణియైనను బోళ -
మైనలేదనుచింత మానవలయు

తే॥ నివిగలిగి యుండినను మంచి హృదయమొకటి
లేనియెడల నేమైన గానరాదు.
కనుక నీ మూడుగుణములు గల్గియుండి
హృదయమును క్రీస్తునకు నీయ
నెరుంగవలయు॥

Bible Mission HQ Guntur

**డిసెంబరు - 22వ తేదీ**

# తూర్పు జ్ఞానుల విశ్వాస క్రియ

**మత్తయి. 2:1-12**

(1) పాత నిబంధనలోని యూదులవల్ల వీరు, తాము వినిన క్రీస్తు జన్మ ప్రవచనము నమ్మి ఎదురు చూచినారు. వీరి విశ్వాసము మెచ్చుకొనదగినది. ప్రవచనము నమ్ముట విశ్వాస క్రియ. (2) ఆ ప్రవచనము నెరవేరినదని వారు ఆకాశమండలములో కనబడిన నక్షత్రమునుచూచి తెలిసికొన్నారు. క్రీస్తు జన్మించినట్లు నమ్మినారు. నమ్మి ఆయన దర్శనము చేయుటకు బయలుదేరినారు. ఇట్లు బయలుదేరుట విశ్వాసక్రియ. ఇది మెచ్చుకొనదగినదే. ఎందుకనగా ఆయన పుట్టినాడని, చూచిన వారెవరును వారికి చెప్పలేదు. అయినను నమ్మినారు. (3) వారు యెరూషలేము క్రీస్తు యొక్క జన్మస్థలమును గూర్చి అడిగినారు. ఇది వారి విశ్వాసముయొక్క మరియొక క్రియ. (4) జ్ఞానులు తమ నక్షత్రమును మరల చూచి బహుగా ఆనందించి యెరూషలేమునుండి బేత్లెహేమునకు బయలు వెడలిరి. వారియొక్క సంతోషము వారి నిరీక్షణనుబట్టి, విశ్వాసమునుబట్టి కలిగి యున్నది. వారికి నిరీక్షణ, విశ్వాసము నక్షత్రమునుబట్టి కలిగినవి. వారట్లు యెరూషలేమునుండి బేత్లెహేమునకు బయలు దేరుట వారి విశ్వాసముయొక్క మరియొక క్రియ. (5) వారి విశ్వాసము: క్రీస్తు ప్రభువు జన్మించునని ఎదురు చూచుచు తమ స్వదేశములో వారు కలిగియున్న విశ్వాసముకంటెను, చుక్కను మొదటిసారి చూచినప్పుడు కలిగిన విశ్వాసముకంటెను, హేరోదునగరిలో శాస్త్రులవల్ల విన్న వాక్కులనుబట్టి కలిగిన విశ్వాసము ఎక్కువ. ఈరీతిగా వారు తమ విశ్వాసమును క్రమక్రమముగా వృద్ధిచేసికొనిరి. ఇది వారి విశ్వాసముయొక్క మరియొక క్రియ. (6) ఈ విశ్వాసానందముతో విశ్వాసమును కొనసాగించుచు, తమ ప్రయాణము సాగించి బేత్లెహేమునకు వెళ్ళి ఆ శిశువు ఉన్న ఇంటిలో ప్రవేశించి ఆయననుచూచి, పూజించి; వారి విశ్వాసము నెరవేరుటనుబట్టి సంతుష్టి పొందిరి. ఇది వారి విశ్వాసము యొక్క మరియొక క్రియ. నెరవేరిన వారి విశ్వాసము కాలక్రమేణ వృద్ధిపొందినదని తెలియుచున్నది. ప్రియులారా! మనకు విశ్వాసముండుట అవసరము అది వృద్ధిచేసికొనుట మరింత అవసరము. అది క్రియలో కనపర్చుట అంతకంటె అవసరము. విశ్వాసము సంపాదించుట, విశ్వాసము వృద్ధిచేసికొనుట, హృదయములోని విశ్వాసము క్రియలో బయలుపర్చుట అను ఈ మూడు లక్షణములును మనము కలిగియుండవలెను. అట్టి ధన్యత ఆత్మతండ్రి మనకు దయచేయును గాక! ఆమేన్.

Bible Mission HQ Guntur

**డిసెంబరు - 23వ తేదీ**

# ఒక క్రిస్మసు కథ

**ఆది. 3:15; మత్తయి 1:20-24; హెబ్రీ. 2:14-16.**

ప్రియులారా! ఈ మధ్య జరిగిన ఒక కథ చెప్పెదను. ఒక ఇంగ్లీషు బోధకుడు అట్లాంటిక్ సముద్రములో స్టీమరులో ప్రయాణము చేయుచు అమెరికాలో జరుగనైయున్న ఒక మీటింగునకు వెళ్ళుచుండెను. మధ్యరాత్రియందు ఆయన ఎదుట ఒక కొండ కనబడుచుండెను. అది మామూలు కొండకాదు, మంచుకొండ. మంచువలన ఏర్పడిన కొండ. ఆ కొండమీద ఒక మనిషి నిలువబడి స్టీమరువంక తదేకదీక్షతో చూచుచుండెను. అంతలో ఈ బోధకుడు అయ్యా మీరు ఎవరు అని ప్రశ్నించెను. మరియు మీరు మంచుకొండమీద నిలువబడినారు, మీకు చలిగా లేదా? మాకు చాల ఎక్కువ చలిగా నున్నదని చెప్పెను. అప్పుడా కొండమీదనున్న ఆయన ఇట్లు జవాబు చెప్పెను. అయ్యా నేను యూదా ఇస్కరియోతును. నేను ప్రభువును అప్పగించినవాడను. నేనిప్పుడు హేడెస్సు అనగా పాతాళ లోకములోనున్నాను. నేను చేసిన పాపము రక్షకుని మరణమున కప్పగించిన పాపము. అందుచేత నేను హేడెస్‌లోనికి వెళ్ళవలసి వచ్చినది. నేను భూమిమీద నున్నపుడు ఒకనాడు ఒక కుష్ఠురోగిని చూచి జాలిపడి వెంటనే నాపైనున్న పట్టు వస్త్రమును అతని కిచ్చియున్నాను. ఇట్టి మంచిపని చేసినందువలన ప్రభువు నన్ను కనికరించి ప్రతి సంవత్సరము క్రిస్మసురోజున నాకు సెలవు ఇచ్చి ఇష్టము వచ్చిన చోటికి వెళ్ళవచ్చునని చెప్పిరి. అందుచేత ఈ కొండమీదికి వచ్చి మీకు కనబడినాను. క్రిస్మసు అయిపోగానే మరల హేడెస్సునకు పోవలెను అని చెప్పెను. ప్రియులారా ఇస్కరియోతు యూదా గొప్ప పాపము చేసినప్పటికిని ఒక చిన్న మంచి క్రియ చేసినందున హేడెస్సునుండి ఒక దినము విడుదల కలిగినది. నా నామమందు ఎవరు గిన్నెడు చన్నీళ్ళ ఇస్తారో వారు తమ ఫలము పోగొట్టుకొనరని యేసుప్రభువు చెప్పిన మాట ఇక్కడ జ్ఞాపకము వచ్చుచున్నది. ఈ కథను గురించి మీరు ఏమనుకుంటారో అనుకోండి!

### క్రిస్మసు రాత్రి

ఈ వేళ పిల్లలు సంభాషణద్వారా కథలు చెప్పుదురు. పిల్లలు ఏమిచెప్పిన, బోధకుడు ఏమి చెప్పిన సంఘస్థులు విందురు. అయితే అయ్యగారు సంఘస్థులతో

ప్రసంగము చేయించుటకు వచ్చిరి. ప్రసంగము చేయుట బోధకుల వరుస అయితే సంఘస్థులు బోధకులే గనుక వారును చెప్పవలెను. ప్రశ్న : మీలో ఎవరైన బైబిలులోని వాక్యముకాకుండ మీ అనుభవములోని కథ ఒక్క వాక్యములో చెప్పండి. మరియమ్మ, యోసేపు, జెకర్యా, ఎలీసబెతు, గొల్లలు, జ్ఞానులు, దూతలు వీరి కథకాక మీయనుభవములోని కథ చెప్పండి. నేను చెప్పునది క్రిస్మసు కథ కాదుగాని ఆ కథకు సంబంధించినది నా బోధలోనిది. బైబిలులోనిదికాదు. అసలైన దేవుడు ప్రజలందరికొరకు అసలైన మనిషియై యేసుక్రీస్తు అనే పేరుపెట్టుకున్నాడు. ఆ యేసుక్రీస్తే నా యేసుక్రీస్తు.

క్రిస్మసువార్తలోని గొల్లల చరిత్రలో "రాత్రివేళ" అని ఉన్నది. ఆ రాత్రి అక్కడేకాదు లోకమంతటరాత్రి. ఇప్పుడున్న రాత్రికాదు, గాఢాంధకారరాత్రి, నిరాశరాత్రి, ఆయన ఇప్పుడేరాడు అనే రాత్రి ఆవరించినది. ఇప్పుడు లైట్లు ఆరిపోయి మరల వచ్చినట్లు గొల్లలచుట్టునున్న రాత్రిపోయి మహిమ వ్యాపించినది. ఆ మహిమ మన చుట్టు ఇప్పుడున్నది. లోకమంతటిచుట్టు ఉన్నది. సర్వలోక ప్రజాసంఖ్య అని గలదు. సర్వలోకము అప్పుడు రాత్రిలోనున్నది. ఇప్పుడు మనరాత్రివేరు. ఇప్పుడు మనకు రాత్రి అయిన అమెరికా వారికి వెలుగు, భూమి గుండ్రముగా నున్నది. గనుక సగము రాత్రి ఉండును. సగము పగలు ఉండును. అలాగే విశ్వాసుల జీవితములోను రాత్రి ఉండును. ప్రభువు విమోచనకర్త గనుక వాటినుండి తప్పించి వెలుగు వ్యాపింపజేయును. అదే క్రిస్మసు వెలుగు కీడునుండి తప్పించుమని పరలోక ప్రార్థనలో నున్నది. ఆ కీడు రాత్రివంటిది. ఆ కీడు తప్పించుటకు ప్రభువు వచ్చెను. కీడు అను రాత్రిపోయి ప్రభువు మహిమ వారిచుట్టు ప్రకాశించినట్టు ఆ ప్రకాశము మనమీదకి వచ్చునట్లు క్రిస్మసు పండుగ చేయవలెను. గొల్లలను దేవుడు ప్రేరేపించినట్లు, క్రిస్మసు చేయుటకు దేవుడు మిమ్మును ప్రేరేపించునుగాక! ఆమేన్.

క్రీస్తు జన్మ ప్రవచనములు : ఆది 3:15; 9:26; 12:3; 26:4; 49:9,10; సంఖ్యా 24:17; ద్వితీ 18:18; 2సమూ. 23:5; కీర్తన 72:10; యెషయా 7:14; 9:6; 11:1; మీకా 5:2; మత్త. 1:20,24.

Bible Mission HQ Guntur

## డిసెంబరు - 24వ తేదీ

# జ్ఞానుల క్రిస్మస్

### సంఖ్యా. 24:17; మత్తయి 2:1-12; 1కొరింథి. 1:1-19.

**ప్రార్థన:-** త్రియేక దేవుడవైన తండ్రీ! పరలోకమందు నీ సన్నిధిలో నిత్యారాధన చేయనైయున్నాము. ఆ నిత్యారాధన చేయకముందు ఈ ఆరాధన చేయనైయున్నాము. ఇక్కడ ఆరాధనలో పరలోకములో నిన్ను ఆరాధించుట జ్ఞాపకము తెచ్చుకొని, తూర్పు జ్ఞానులవలె నిత్యానంద భరితులై ఉండు కృప దయచేయుము, వారికి వర్తమానమిచ్చినట్లు మాకును వర్తమానమిమ్ము ఆమేన్.

**వాక్యములు :** మత్త 2:1-12. ఈ దినము డిసెంబరు 25వ తేది క్రిస్మస్. అప్పుడు తూర్పు జ్ఞానులు, గొల్లలు, దేవదూతల సైన్యము యేసుప్రభువును ఆరాధించినట్లు తెలిసికొన్నాము. ఈ వేళ ఆ బాలుని తూర్పు జ్ఞానులు ఆరాధించుచున్నట్లు వాక్యములో తెలిసికొంటున్నాము. ఈవేళ ఆవేళ గొల్లలు దూతలయొక్క క్రిస్మస్ అయినది. ఈవేళ తూర్పుజ్ఞానులైనవారు చూచుటకు నడచివచ్చిరి. క్రిస్మస్ పండుగ అయిన తరువాత వచ్చే పండుగ "ఎఫిఫానియా" పండుగ.

ఎఫిపానియా అనగా యేసుప్రభువును బైలుపర్చుట. ఎవరికి? ముఖ్యముగా అన్యులైనవారికి. మొదటి పర్యాయము గొల్లలైన యూదులకు ఇప్పుడు జ్ఞానులైన అన్యులకు బైలుపడుట. ఎఫిఫానియా అనగా బైలుపడుట. తన ప్రజలకు బైలుపర్చుకొనుట గనుక ఎఫిఫానియాలోని ఆదివారములలో యేసుప్రభువు బైలుపడుటకే పాఠములలో తూర్పుజ్ఞానుల కథ చదువుకొన్నాము. ఆ కథ మూలముగా ఆయన విషయము జ్ఞాపకము తెచ్చుకొనడము.

1. నక్షత్రము, ఆకాశములో కనబడకముందు వ్రాసిన ప్రవచనములు

2. చుక్క కనబడుట

3. ఆ చుక్కచేత నడిపింపబడగా జ్ఞానులు యేసు ప్రభువును చూచుటకు నడిచివెళ్ళిరి.

4. యేసుప్రభువునుగూర్చి మలాకీ గ్రంథములో వ్రాయబడిన ప్రవచనము అనగా యెరూషలేమునకు బెత్లేహేమునకును నాలుగు మైళ్ళ దూరము (1) పూర్వ

ప్రవచనము (2) చుక్క (3) వారు నడిచివెళ్ళుట (4) మలాకీ ప్రవచనము. ఆ విషయములు మొదటిగా వినుట ఆ తరువాత (5) బాలుని చూచి అత్యానందభరితులగుట. (6) శిశువును దర్శించుట (7) సాష్టాంగపడుట (8) పూజించుట (9) కానుకలర్పించుట (10) దైవప్రత్యక్షత అనుభవించుట. ఈ పది గొప్ప అంశములును తూర్పుజ్ఞానులు యేసుప్రభువును ఆరాధించిన ఆరాధనలోయున్న పది భాగములుగాని, ఈ పది భాగములు చెప్పను కష్టము. అవన్నీ ఎత్తి జ్ఞాపకము చేస్తున్నాను. కథ మీకు తెలుసును. అందు గొప్ప కాంతి కనబడుచున్నది. ఈ కాంతిలో కనబడుచున్న ఈ పది అంశములు ఇంటిలో ఆరాధించండని జ్ఞాపకము చేయుటకై చెప్పినాను. కృప మీకు తోడైయుండునుగాక!

యేసుప్రభువు జన్మించకముందు కొన్ని ఏండ్ల క్రిందట పర్షియాలోని గొప్ప అనుభవశాలి తన శిష్యులకు పరిశుద్ధమైన కన్యక కుమారుని కనగా గొప్ప చుక్క పుట్టును మొదట మీకే కనిపించును. మీరు మొదట వెళ్లి కానుకలు అర్పించండని చెప్పెను. ఆ విధముగానే పర్షియాలో ఈ గొప్ప నక్షత్రము పుట్టగానే చరిత్ర చదివి వెళ్ళి బాలునిచూచి కానుకలర్పించిరి. ఇది బైబిలులో లేదుగాని లోకచరిత్రలో ఉన్నది. బైబిలునకు సరిపోయిన చరిత్రగాన నేను ఎత్తుకొన్నాను.

నక్షత్రము నడిపించిన మార్గమున వెళ్ళిరి. ఇది మరొక భాగము. యెరూషలేములో రాజుగారుండే స్థానముగాన ఆయనను కనుగొన రాజదర్బారులో ప్రవేశించి అక్కడ అడుగగా తెలియదన్నారు వారు ధర్మశాస్త్రము తెలిసిన పండితులే. మలాకీ వ్రాసిన ప్రవచన వాక్యములున్న కట్ట చుట్ట ఉన్నవారే. అప్పటికి క్రొత్త నిబంధన రాలేదు. ఆయన శిష్యులు లేనిదే నలుగురు సువార్తికులు వ్రాయనిదే క్రీస్తు పనిచేసిన అపోస్తలులు రానిదే క్రొత్త నిబంధన ఏలాగు వస్తుంది. సంఘచరిత్ర వ్రాయబడుటకు క్రీస్తు రానిదే ఏలాగు తెలుస్తుంది?

వారు నాలుగుమైళ్ళ దూరములో ఉన్నారుగాని (ఆ పట్టణము వారికి) బేత్లెహేములో క్రీస్తు పుట్టిన వార్త తెలియదుగాని గ్రంథములో చదివి జ్ఞానులకు చెప్పిరి. బేత్లెహేములో పుట్టిన చుక్క రెండవసారి ధర్మశాస్త్రములో పుట్టినది.

1. పర్షియా ప్రవచనము 2. చుక్క కనబడుట 3. మార్గములో నడిపించుట 4. శాస్త్రము చదివి వినిపించుట 5. తిరిగి చుక్క మరొకసారి కనబడుట.

పూజించుటకు వచ్చితిమన్నారు. మనమును దేవాలయమునకు ఆయనను పూజించుటకు వచ్చితిమి. వారిని చుక్క నడిపెను. మనలను మనలోయున్న ఆశ బైబిలు జ్ఞాన చుక్క నడిపించుకొని వచ్చినది. వారును అత్యానందభరితులైనట్లు మనము అత్యానందభరితులౌతున్నాము. దానివలన సంతోషమెట్టిదో గ్రహించగలము.

1. సాష్టాంగపడుటవలన సంతోషము 2. దర్శించుట వలన సంతోషము 3. కానుకలిచ్చుట వలన సంతోషము.

మనమును దేవాలయమునకు జ్ఞాననిరీక్షణ నక్షత్రాలవల్ల మాత్రముకాదు. హేరోదు ఇంటిలో వినబడిన దైవవాక్య ప్రేరేపణ కలిగి వారివలె ఆయత్తపడుదామని దేవాలయమునకు వచ్చినాము. వారు యేసుప్రభువును చూచిరి. మనమును దేవాలయములోనికి వచ్చి ఎవరిని చూడాలి? ఎవరిని పూజించాలి? ఎవరిని ఆరాధించాలి? ప్రభువునే. అదే మన సంతోషము. అట్టి స్థితి ప్రభువు కృపవలన దయచేయునుగాక!

వారెవరనగా– జ్యోతిష్కులు, పండితులు, జమిందారులు, గొప్పవారు అయినను ఆ చిన్నబాలుని ఎదుట సాగిలపడిరి. చిన్న బాలుని ఎదుట గొప్పవారైన పెద్దలు సాగిలపడుదురా? రాజ్య సింహాసనముపై ఉన్నపుడు సాగిలపడవచ్చును వారికి యూదుల రాజని తెలిసినది రాజు గనుక పూజించుట, సాగిలపడుట న్యాయమే.

ఇది గొప్పరోజు. వారానికొకసారి ఆరాధన నిమిత్తమై ఆలయమునకు రావడము గొప్ప సంగతి. మనలో కొందరు కుటుంబములేనివారు వారే ఏకాంగులు. దినదినము ఆరాధన చేస్తున్నారు. కుటుంబీకులును దినదినము ఆరాధన చేస్తున్నారు. ఈరోజు ఏకాంగులు, కుటుంబీకులు ఈ ఆరాధనలో ఏకీభవించు చున్నారు. జ్ఞానులు ఏకాంగులు కుటుంబీకులు ఈ దేవాలయములోని వారిలాంటివారా? వారు ఏకాంగులుకారు. తూర్పుజ్ఞాని బేత్లెహేము వెళ్ళిరనిలేదు జ్ఞానులని వ్రాయబడెను. వారు ఎంతమందో, ఎందరో తెలియదు. మత్తయి జ్ఞానులని వ్రాసెను. జ్ఞానుల పూజ వారి ప్రయాణ సర్దాలో పడి వ్రాయలేదు. గాని కానుకలనుబట్టి వారు ముగ్గురని వ్రాయబడెను (బంగారము, బోళము, సాంబ్రాణి). నేనైతే ముగ్గురు గొప్పవారు, ముగ్గురు జ్యోతిష్కులు, ముగ్గురు జమిందారులని చెప్పుచున్నాను.

వారు అరణ్యముదాటి, క్రూర మృగములనుదాటి రావలెను గనుక సేవకులతో వచ్చియుండవచ్చును గాని జ్ఞానుల సంగతే తీసికొని వారు సాగిలపడి పూజించిరని నేర్చుకున్నాము. అత్యానందముతో హృదయము నింపుకొని కానుకలు తెచ్చిరి.

మనము ఆరాధనలో ఆరాధించుట మాత్రమేగాక ఆరాధనలో కానుకలిచ్చుట ఒక ముఖ్యభాగము. జ్ఞానులతో దేవుడు మీరు వేరే దారి వెళ్లండని చెప్పెను. అన్యదేశములలో దేవుడు మాట్లాడుట వారు ఎరుగరు ఇదే మొదటిసారి. వారికి చాలా పనులున్నను కట్టిపెట్టి వచ్చిరి. మనమును మన పనులను కట్టిపెట్టి ఆరాధనకు రావడము సవ్యముగా ఉన్నది ఇక్కడేకాదు. ఇంటియొద్ద దినమంతా ఎక్కువగా ఆయన తలంపు ఆయన వాక్యము చదువుట, ఆయన పాటలు పాడుట, స్తుతి, ధ్యానము ఎక్కువగా ఉండాలి. లోక పనులు కల్పించుకొనక, లోక సంభాషణలోనికి, లోక చింతలలోనికి దిగక ఆయననే ఆరాధించవలెను. పరలోక పరిశుద్ధులు నిత్యారాధనలో ఉన్నారు. ఇక్కడున్నవారిలో ఎందరు తగ్గించుకొందురో వారును ఎత్తబడినప్పుడు నిత్యారాధనలో పాల్గొందురుగాన లోకపు పనులు కల్పించుకొనకండి.

**10-1-54లో గుంటూరులో అయ్యగారు చేసిన ప్రసంగము**

**డిసెంబరు - 25వ తేదీ**

# నూతన సంవత్సరము

**ప్రభువైన యేసు క్రొత్త సంవత్సరము 1960 కొరకు ఇచ్చిన సందేశము.**

ప్రియులారా! పాత సంవత్సరము అని అనుకొనుచున్న 1959 ఆదిని క్రొత్త సంవత్సరముకదా! యీ క్రొత్త సంవత్సరము అనగా 1960 మీకు దానముగా అనుగ్రహింపబడుచున్నది. ఆయుష్కాలము గలవారై మీరు పాతసంవత్సరమును విడిచి క్రొత్త సంవత్సరములోనికి వచ్చియున్నారు గనుక ఆనందించండి. ఈ క్రొత్త సంవత్సరము మీకు నిండు సంవత్సరము. వెలితిలేదు. నిండు కుండ తొణకదు అను సామెత గలదుగదా! ఈ సంవత్సరము నిండుకుండ వంటిది. మీరు క్రొత్త సంవత్సరములోనికి ప్రవేశించినారు. క్రొత్త సంవత్సరము నిండైనది అని అనుటకు కారణము ఏదనగా దైవజనుడు మీతోకూడ ఉన్నాడు గనుక ఇది నిండైనదని నేను మీకు చెప్పుచున్నాను. ఏదినమునకు ఆ దినమే, ఏక్షణమునకు ఆ క్షణమే మీకు క్రొత్త. గతించిపోయిన రోజు ఒకటైనను తిరిగి మీయొద్దకు రాదు, ఈ క్రొత్త స్తంసరము మీకు క్రొత్తగానే కనబడును. క్రొత్త సంవత్సరములో క్రొత్త వింతలు చూచెదరు. క్రొత్త శ్రమలు చూచెదరు, క్రొత్త సన్నిధిని చూచెదరు, క్రొత్త వస్తువు వచ్చినపుడు పాత వస్తువుయొక్క నిలువ తగ్గినట్టుగానే మీరు పాత సంవత్సరములో ఉండి క్రొత్త సంవత్సరముయొక్క రాక కొరకు కనిపెట్టినారు. మీరు క్రొత్త సంవత్సరము కొరకు ఎంత కనిపెట్టినారో అంత సంతోషము క్రొత్త సంవత్సరములో చూచెదరు. అంత విచారముకూడ క్రొత్త సంవత్సరములో చూచెదరు. అసలైన విశ్వాసులు మాత్రమే ఈ క్రొత్త సంవత్సర సన్నిధిలో నిలువగలరు. అనగా అసలైన సన్నిధి జరుగగలదు. సీనాయి పర్వతముమీద మోషే సన్నిధిని ఆచరించినట్లు ఈ క్రొత్త సంవత్సరములో మీరు నా సన్నిధిని ఆచరింపవలెను. ఎప్పుడును నీ ముఖము మేము చూచుచునే ఉన్నాముగదా? యిపుడు ఏమి క్రొత్త అని అనుకొనవద్దు. మీరు ప్రతి దినము చూచినను నా ముఖములో క్రొత్త కాంతి కనుగొనగలరు. సన్నిధిని ఆశించువారు అనేకులుగాని సరియైన సన్నిధి చేయకపోయిన ప్రయోజనములేదు. మీరు సరియైన సన్నిధి చేసినయెడల నేను యుగయుగములు సజీవుడనై జీవించుచుండు రీతిగానే మీరును సజీవులుగా జీవించునట్లు చేయుదును. నేను శరీరారోగ్యముకన్న ఆత్మీయారోగ్యమునే ఎక్కువగా చూచువాడనైయున్నాను.

క్రొత్త సంవత్సరములో క్రొత్త శ్రమలచేతను, క్రొత్త జబ్బులచేతను బాధపడు జనులు ఎన్నడును ఎరుగని సన్నిధికి విస్తారముగా రాగలరు. మీరు జరుపుకొను సన్నిధి నిమిష నిమిషము క్రొత్త సన్నిధిగా యుండవలెను. మీరు స్వాతంత్ర్యముగల బిడ్డలు గనుక నా శక్తిని మీకు దానముగా ఇచ్చియున్నాను. స్వతంత్రముగా వాడుకొనండి. నన్ను మహిమపరచండి. దానియేలువలెను, షద్రకు, మేషక్కు, అబెద్నెగో అనువారివలెను నిజమైన దేవుని సేవకులము అని అనిపించుకొనండి. బిడ్డలైన మీరు బలముగా ఉన్నయెడల అది నాకు చాలును. బలము అనగా శరీర బలము కాదు ఆత్మీయ బలము. సన్నిధి చేయుచున్న మీరే బలముగా నాకు కనబడుచున్నారు. ఆది అపోస్తలులవలె మీ నీడ రోగులమీద పడిన చాలును అని మీరు ఆశించు రోజులు మీమీదికి క్రొత్త సంవత్సరములో వచ్చునని కనిపెట్టండి. బైబిలు మిషనే క్రొత్త. బైబిలు మిషనులోని బోధలే క్రొత్త, బైబిలు మిషను సిద్ధాంతములే క్రొత్త అని లోకులు ఇప్పుడు అనుకొనుచున్నారు. రాబోవు సంగతులను చూచి ముక్కుమీద వ్రేలువేసుకొనెదరు కొందరు. క్రొత్త సిద్ధాంతములను చూచి తల్లడిల్లుదురు కొందరు. తప్పులు పట్టుటకు క్రొత్త ప్రశ్నలు వెదకువారును శోధించువారును నా ఉపమాన ప్రసంగము వినినప్పుడు భూలోక జనులు తల్లడిల్లినట్లుగా బైబిలు మిషను క్రొత్తబోధలు విని వీరును తల్లడిల్లుదురు. నేను శాస్త్రుల నోరు మూయించితిని. అట్లు జరుగులాగున బైబిలు మిషనువారైన మీకు నా జ్ఞానమువలన క్రొత్త సంవత్సరములో క్రొత్త జవాబులు అందించుచుందును. క్రొత్త సంవత్సరములో విప్పవలసిన అనేక మర్మములు విప్పెదను. అనేకమైన గుర్తులు జరుగును. పరలోక వాస్తవ్యులను భూలోక వాస్తవ్యులతోను కలిపెదను. ఇదివరకు పొందని క్రొత్త వరములను ఇచ్చెదను. మీరు నా సన్నిధిలోనికి వచ్చి నా సన్నిదిని ప్రత్యేక దీవెనలు పొందినట్లయిన ఆ దీవెనలు మీకు ఇహమందును, పరమందును తృప్తినిచ్చును గనుక ఆనందమయమైన నా సన్నిధి దీవెన మీరు పొందవలెను. ముమ్మరముగా మీరు సన్నిధి చేసిన యెడల గాలిలో తేలెడి వారినిగా నేను మమ్మును సిద్ధముచేసెదను. పేతురు నీళ్ళమీద తేలి నడువలేదా? మీరు గాలిలోను, నీటిమీదను తేలి నడచువారినిగా నేను మిమ్మును సిద్ధము చేసెదను. మీరు నా కొరకు కనిపెట్టుచున్నారు గనుక మీరు నూతన బలము పొందుదురు. పక్షి రాజువలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు. అలయక పరుగెత్తుదురు. సొమ్మసిల్లక నడిచిపోదురు. ఇట్లు మీకు జరుగగలదు. నన్ను మాత్రము విడువకుండినట్లయిన ఇవన్నియును వాటివాటి కాలమందు జరుగగలవు. కాలము సంపూర్ణమైనప్పుడు కన్యక గర్భవతియై

కుమారుని కనెను. అదే విధముగా కాలము సంపూర్ణమైనప్పుడు బైబిలుమిషను అను కన్యక నడుము కట్టుకొని వీధులలో తిరిగి తన నాధుని సౌందర్యమును చాటింపగలదు. గదిలోనుండి మీరు ఆర్జించుచున్న సన్నిధి మహిమ ఒక్కసారి బైటకు వచ్చి పనిచేయునపుడు మీరు నన్ను మహిమ  పరచెదరు. ఇదిగో నా బాహువే మీ పక్షముగా బైబిలు మిషను అను ఓడను ఏలుచుండగా మాకేమి కొదువ? శక్తిగల దేవుని సన్నిధియే మిమ్మును యేలుచుండగా మీకేమిలేదు. మహిమ గలిగిన రాజు మీ దేవుడైయుండగా మీకేమి తక్కువ? ఇదిగో యీ నా బాహుబలము వలననే దైవజనుడు బయటికి వచ్చియున్నాడు. ఈ బాహువే ఆయనను ఇంతవరకు నడిపించి యున్నది. ఇక ముందునకును విడువదు అని గ్రహించండి. నేను ఇచ్చు బహుమానములు నా చేతిలో ఉన్నవి. వాటిని ఊహింపగలవాడెవడు? ఎవడు వాటిని అనుభవింపగలడో వానికే తప్ప మరి ఎవరికిని వాటిని ఊహించుటకు జ్ఞానము చాలదు గనుక సిద్ధపడండి. ఇదిగో నేను స్వయముగా మీ పాపములన్నియు తుడిచి వేసియున్నాను. ఏ పాపమైనను మిగులకుండగ హరించి వేసియున్నాను. నేను దొరుకు సమయములో మీరు నన్ను వెదకి పట్టుకొనియున్నారు గనుక మీకు ఫలితము దొరికినది. నేను మీకు దొరికియున్నాను. మీకు తోడైయున్నాను. మిమ్మును నా చేతితో చేసియున్నాను, నా ఆత్మను ఊదియున్నాను. నమ్మకముగా తోడైయున్నాను. నమ్మకముగా సన్నిధిలోనికి వచ్చినాను. నమ్మకముగా మాట్లాడియున్నాను. నమ్మకముగా సత్యమైన మాటలు పలికియున్నాను. అంతయు నేను నమ్మకముగానే చేసియున్నాను. నేను నమ్మకముగా మిమ్మును క్రొత్త సంవత్సరములోనికి తీసికొని వచ్చియున్నాను. నమ్మకముగా వాగ్ధానములు ఇచ్చినాను. నా పని నేను నమ్మకముగానే చేయుచున్నాను. నన్ను మీరు నమ్ముదురు. మీకు క్రొత్త సంవత్సరపు దీవెన కలుగును గాక! ఆమేన్.

Bible Mission HQ Guntur

**డిసెంబరు - 26వ తేదీ**

# నూతన సంవత్సర ప్రసంగము

మనమందరము ఒక దేవుని బిడ్డలమును ఒక మానవ జన్మోత్పత్తి గలవారమును గనుక ఏ మతమునైనను, ఏవ్యక్తినైనను తుంచనాడకూడదు.

**ప్రార్థన:-** ఓ మా తండ్రీ! నేడు నూతన సంవత్సరములోని మొదటి ధ్యానమున నీకృపనుబట్టి మొదటి వర్తమానము వినిపించుమని స్తుతికి కారణ భూతుడవైన నిన్ను వేడుకొనుచున్నాను. ఆమేన్.

ప్రియులారా ఒక క్రొత్త సంవత్సరములో మొదటిగా ప్రవేశించినామని అనుకొనవద్దు. చాల సంవత్సరములు దాటియున్నాము. కాబట్టి అన్ని సంవత్సరములను గూర్చి స్తుతించవలెను. మీకందరికి ఈ 1961వ సంవత్సరము ఆశీర్వాద సంవత్సరముగా నుండునుగాక! క్రొత్త సంవత్సరము మొదటి దినము మీద "యేసు" అని వ్రాయబడియున్నది. ఇది ఆయనకు పేరు పెట్టిన దినము. గనుక దేవాలయములలో ఈ ప్రసంగము చేయుదురు. ఈ దినము బైబిలు విప్పి దేవుని వాగ్ధానములన్ని గుర్తుపెట్టిన గంపెడు వాక్యములు దొరుకును. కొన్ని వాగ్ధానములు శరీర జీవనమునకు, కొన్ని ఆత్మీయ జీవనమునకు, కొన్ని ఇతరులకు, కొన్ని సృష్టికి. ఇవన్నీ దీవెనలే శాపములుగావు. మనము త్రియేక దేవుని అనగా తండ్రి, కుమార పరిశుద్ధాత్మలను తలంచుకొందము. ఈ ముగ్గురు ఇచ్చిన వాగ్ధానములు నూతన సంవత్సర దీవెనలే.

**1. తండ్రియైన తండ్రి వాగ్ధానము:-** "నేను యెహోవాను, సర్వశరీరులకు దేవుడను నాకు అసాధ్యమైన దేదైననుండునా" యిర్మియా 32:27. ఈ సంవత్సరము పొడుగున చిక్కులు, పాప శోధనలు, జబ్బులు ఏలాగైన రావలసియున్నవి. ఒకప్పుడు తప్పించుకొనలేనంత గావచ్చును. ఎంత ప్రార్థించిన విడిపోనంతగా నుండును, అవి మనకు చిక్కు, మనకు అసాధ్యము, మనకు కష్టముగాని మన తండ్రి నాకేమియు అసాధ్యముకాదు అని చెప్పుచుండెను. అవి వచ్చినను పర్వాలేదు. పరిహారము చేయు తండ్రి ఉన్నాడని ధైర్యముగా నుండవలెను. ఇది మా తండ్రికి అసాధ్యముకాదు అని చెప్పుకొనవలయును. వాగ్ధానముల గంప ఉన్నది. నెరవేర్పుల గంపుకూడా నున్నది. రెంటిని ఆధారము చేసికొని కనిపెట్టవలెను. యుక్తకాలములో నెరవేర్పు కలుగును.

**2. కుమారుడైన తం్రడి వాగ్ధానము:-** “నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును” యోహాను 14:14. ప్రభువు నాకు అప్పగించిన పని కష్టమైనను నేను బలహీనుడనైనను నా పక్షమున ప్రభువుచేయును. “నేను చేయలేని వన్ని నీవె చేసిపెట్టినావు” ॥రక్షకా॥ ‘ఏమి అడిగిన’ అను మాటకు అంతము లేదు. సృష్టి ఆది మొదలు అంతము వరకు ఏది అడిగినను చేయుదునని అర్థము. అద్భుతకరమైన స్వేచ్ఛగలదు. ఆదాము హవ్వలు స్వేచ్ఛగా తోట అంతయు తిరుగవచ్చును అని దేవుడు చెప్పినది జ్ఞాపమునకు వచ్చుచున్నది. మన ఇష్టమువచ్చినవి అడుగుటకు స్వతంత్రతగలదు. చిక్కులుగలవారు నాకసాధ్యమైనదని ఉన్నదా అని చెప్పినావుగదా! ప్రభువా ఇది చేయుము అని ఎరచూపించవలెను. బల్లపై మిఠాయి ఉంచినారు. పిల్లలు దానిని చూచి అడుగువలెను. ఆలాగే వాగ్ధానాలు పెట్టి ఎరచూపించెను. అడిగి, అడిగి నిరాశలోనికి పోకుండ యిర్మియా 32:27. నాకసాధ్యమైనది ఉన్నదా అని వ్రాయించెను. మనము అడుగుటకును, ఆయన చేసిపెట్టుటకును వ్రాయించెను.

**3. పరిశుద్ధాత్మ తం్రడి వాగ్ధానము:-** ...మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించు వాటన్నిటికంటెను అత్యధికముగా చేయశక్తిగల దేవునికి మహిమ కలుగును గాక” ఎఫెసీ. 3:20,21.

పాతనిబంధన వ్రాత తం్రడికి సంబంధించినది. సువార్తలలోనివి కుమారుడు చెప్పినవి. పెంతెకొస్తు కాలములో ఆత్మవచ్చిన తర్వాత పరిశుద్ధాత్మ పని చేయించెను. పై వాగ్ధానములలో తం్రడి, కుమారుల పేర్లు ఉన్నవిగాని పరిశుద్ధాత్మ పౌలుచేత తనపేరు లేకుండ విచిత్రముగా వ్రాయించెను. ఆత్మ తం్రడి వ్రాయించిన వాగ్ధానములోని రెండు మాటలు గుర్తించండి. 1. అడుగువాటన్నికంటె 2. ఊహించువాటన్నిటికంటె అను మాటలు. గుర్తించండి. మన ఊహలోనున్నవికూడ ప్రభువు నెరవేర్చును. ‘అత్యధికముగా’ అను మాటకూడ గుర్తించండి. ఆయన అత్యధికముగా నెరవేర్చును. కొందరు అంశము చెప్పక మా కొరకు ప్రార్థించండి అని చెప్పుదురు. వారి ఉద్దేశములో నున్నవి ప్రభువు నెరవేర్చును. కొందరికి నాలుగు అంశములు ఉండును గాని రెండు మాత్రమే చెప్పుదురు. వారిమనస్సులోనున్న మిగత అంశములుకూడ నెరవేర్చును. గనుక సంవత్సరము పొడుగున ఈ వాగ్ధానములోని మూడు భాగములు తీసికొనండి.

బైబిలులో 12 గోత్రములున్నవి. వాటి చరిత్ర ఉన్నది. 12 మంది శిష్యులున్నారు. వారి చరిత్ర ఉన్నది. వాగ్ధానముల నెరవేర్పు వాటియొక్క చరిత్రయై యున్నది. వీరి చరిత్రలోని వాగ్దానముల నెరవేర్పులు తీసికొని ప్రార్థింపవలెను. 12 గోత్రములు 12 మంది శిష్యులు 12 నెలలున్నవి. పరిశుద్ధాత్మ వ్రాయించిన ప్రకటన 4వ అధ్యాయములో సింహాసనములపై 12+12=24 పరిశుద్ధులున్నారు. విశ్వాసులు వారివారి చరిత్రలను బట్టి పై 24 గుంపులలోనికి లేక తరగతులలోనికి వెళ్లుదురు. ఒక్కొక్క తరగతిలో కోట్లకొలది విశ్వాసులుందురు. ప్రకటన 12 అధ్యాయము మిక్కిలి కఠినమైనది. ఇది ప్రభువు నేర్పవలెను. నూతన యెరూషలేము 12 పునాదులు 12 గుమ్మములు గల పట్టణము. ఇవన్నియు దేవుని వాగ్దానములే. అవన్నీ మర్మములు. ఇన్ని వాగ్దానములు నెరవేర్పుల చరిత్రలు ఉండగా ఇంకను, చిక్కులు, ఇబ్బందులు రక్షణ అనిశ్చయత కలిగియున్నారు. ఇవన్నియు మరణము వరకు వెంటాడును. గనుక పై వాగ్దానములు చూచి పేద అరుపులు మానవలెను. ఈ వాగ్దానములన్ని ఆశీర్వాదములే గనుక సంతోషించండి. పేద అరుపులు వద్దు, పేద అరుపులు మానువరకు ప్రభువురాడు. సంఘము ఎత్తబడదు. బైబిలులో పన్నెండులన్నియు, నూతన సంవత్సరముయొక్క పన్నెండు నెలలు మిమ్ము నాదరించునుగాక! పై మూడు వాగ్ధానములు సంవత్సరము పొడుగున వాడి జయము పొందుదురుగాక!

**డిసెంబరు - 27వ తేదీ**

# నూతన సంవత్సరము

"ప్రభువు దృష్టికి ఒక దినము వెయ్యి సంవత్సరములు". వెయ్యి సంవత్సరముల రాకపోకల ఆశీర్వచనములు కలుగును గాక! మీకందరకు నూతన సంవత్సరముయొక్క మరనాత. మన ఇంటిలోనున్న బంధువులు ఉదయము వెళ్ళిపోవునపుడు వెళ్ళి రండి అని చెప్పుదుము, కొంత దూరము సాగనంపి, Shake hand ఇచ్చి వస్తాము. ఇంతలో క్రొత్త ఆయన వచ్చిన అయ్యా! దయచేయండి, కూర్చొనండి అని సత్కరింతుము అనగా వెళ్ళిపోవు వారిని సానంపి, వచ్చువారికి స్వాగతము చెప్పుదము. వెళ్ళేవారికి వీడ్కోలు (Fare-well) వచ్చువారికి స్వాగతము (Wel-come) ఇస్తాము. అలాగే దేవుడిచ్చిన పాత సంవత్సరము సాగనంపి క్రొత్త సంవత్సరమును సత్కరించుటకు కూడియున్నాము. లోకమంతయు ఈవేళ తిరిగిచూచిన బోధకులు తమ ఇష్టము వచ్చిన వాక్యమును తీసికొని ప్రసంగింతురు. ప్రతివారి ప్రసంగములోను ఒక ప్రశస్తమైన రాయి ఉండకపోదు. ఈ దినము ఒక వాక్యము జ్ఞాపకము చేయుదును. దేవుని దృష్టిలో ఒకదినము వెయ్యి సంవత్సరములు, వెయ్యి సంవత్సరములు ఒక దినము. ఇది ఏలాగు మనకు తెలియును. పేతురు తన పత్రికలో ఈ సంగతి వ్రాసెను. అనగా వెయ్యి సంవత్సరములలో చేయవలసిన పని దేవుడు ఒక దినములోచేయును. ఆయన సర్వశక్తిమంతుడు గనుక వెయ్యి సం॥లు ఆయనకు ఒక దినము. మరియు ఒక్క దినము చేయు పని వెయ్యి సం॥లు సాగదీయగలడు. ఇది మన అనుభవములో కనబడును. కొందరు రెండు రోజులు చేయవలసిన పని తొందరగాచేసి ఒక్కరోజులోనే ముగిస్తున్నారుగదా. అవసరమునుబట్టి అలాగు ముగించుచున్నారు. కొందరు రెండు రోజులలో ముగించవలసిన పని, ఎక్కువరోజులు సాగదీయుదురు గదా, ఆలాగే దేవుడు కూడ చేయగలడు. మనుష్యులమైన మనము ఆలాగు చేయుచున్నప్పుడు దేవుడెందుకు చేయలేడు? చేయగలడు. అయితే ఒక గొప్ప ప్రశ్న లోకమంతటగలదు. అదేమనగా యేసుప్రభువు రేపో మాపో వచ్చి సంఘమును తీసికొని వెళ్లును. వారికి మరణము ఉండదు అని అంటున్నారు. మన కాలములోనే ప్రభువువచ్చి తన భక్తులను తీసికొని వెళ్ళును. అనగా క్రైస్తవులలోని భక్తులను అనగా రాకడకు సిద్ధపడియున్న

వారిని తీసికొని వెళ్ళును. అయితే క్రైస్తవులలో కొందరికి రాకడ తెలియును. తెలిసినను నమ్మేటంత వివరముగా తెలియదు. ఏలాగు వారు రాకడకు సిద్ధపడుదురు? ఇతరులకైతే అసలు రాకడే తెలియదు. ఇట్లు తెలియకుండ నున్నప్పుడు క్రీస్తుప్రభువు ఏలాగు వస్తాడు అనే ప్రశ్న లోకములో నున్నది. అట్టివారికి ఈ వాక్యము చూపించు చున్నాను. మరి రెండు సంగతులు చెప్పుదును. నా నామమును బట్టి నన్నేమి అడిగినను చేయుదునని చెప్పినాడు. రెండు మనవులు మొదటిభాగము దేవుని సృష్టి, రెండవ భాగము మనిషియొక్క సృష్టి. దేవుని సృష్టి అనగా సూర్య చంద్ర నక్షత్రములు, గాలి జీవరాసులు, వర్షము, పురుగులు, మనిషి మొ॥నవి. మనిషికూడ సృష్టి చేయుచున్నాడు. కుండలు, మండలు, బిందెలు, ఓడలు, కుర్చీలు, నేలమీద, నీటిమీద, గాలిలో ప్రయాణముచేయు వాహనములు, చాపలు, వైద్యశాలలు, పాఠశాలలు, పుస్తకములు మొదలైనవి. మొదటివి దేవుడు చేసినవి. తర్వాతవి మనిషి చేసినవి. రెండునూ మానవునికి ఉపయోగము. పాత సంవత్సరము ఉపయోగమే, క్రొత్త సంవత్సరము ఉపయోగమే. దేవుడు చేసినవి ఉపయోగమే, మనిషి చేసినవి ఉపయోగమే. రెండు ప్రార్థనలు చేసియున్నారు. 1. ప్రభువా నీవు రాకముందు సృష్టి అంతటికి సువార్త ప్రకటన అయ్యే ఏర్పాటులను చేయుము. అట్లు సువార్త ప్రకటన అగువరకు నీవు రెండవసారి రావద్దు. ఎందుకనగా నీ నామమును బట్టి ఏమి అడిగినను చేస్తానన్నావుగదా! ఇట్లు ప్రార్థించుటకు వాగ్దానము నాకు దొరికినది, అందుకని అడుగుచున్నాను. ఒకవేళ నాది తప్పు అయినయెడల క్షమించుము. ప్రభువా! సువార్త తెలియనివారికి, నమ్మినవారికి అందే ఏర్పాటు చేయుము. ప్రతివారికి సువార్త కావలెను. సువార్త వారికి అందవలెను గనుక నీవు కలుగజేసిన సృష్టిలోని ప్రతి వస్తువునకు నరవాక్కు దయచేయుము. ప్రవక్తయైన బిలామునకు గార్ధభముచేత చెప్పించలేదా? అదే నాకు ఆధారము. చెట్లు చప్పట్లు కొట్టుననియు, నిన్ను స్తుతించుననియు బైబిలులోనున్నది. గనుక జీవరాసులతో సువార్త చెప్పించుము, రోడ్లుమీదన్ను చెట్లతో సువార్త చెప్పించుము. సముద్రముతోకూడ సువార్త చెప్పించుము. సముద్రముతో నీవు మాట్లాడినావుగదా! గాలి నీమాట నెరవేర్చినదికదా! నీవు మోషేతో ఆ బండతో మాట్లాడు నీరు వచ్చునని చెప్పినావుగదా. ఆలాగైన కొండకు చెవులు లేకపోయినను వింటాయన్న మాటేగదా. నిజ దేవునికి అసాధ్యముకాదు. అయితే దేవుడు నా తలగడకు, బల్లకు వాక్కు

ఇస్తాడు. అవి ఎవరి ఇంటిలో వారికి సువార్త చెప్పుచు ఈ రీతిగా ఒక్క దినమున లోకములో అందరికిని సువార్త అందును. రేపు ఆగి ఎల్లుండి యేసుప్రభువు మేఘాసీనుడై వచ్చును. ప్రభువునకు స్తోత్రము. అందరు ఈ నూతన వత్సరములో ప్రభువు రాకడకు సిద్ధపడుదురు గాక! **ప్రార్థన:-** ఓ ప్రభువా! దైవసృష్టి అందరికి సువార్త అందించిన తరువాత, నీవు స్వప్నములోనికి లేదా దర్శనములోనికి వెళ్ళి అందరికి బోధించుము. ఆమేన్. అని ప్రార్థించినానను, నేనును ఆలాగు బోధించినాను. దేవుడు నా ప్రార్థన కొట్టివేస్తాడా? మీరందరు నావలె ప్రార్థించండి. అప్పుడు ఈ నూతన సంవత్సరములను మించిన గొప్ప నూతన శకములో, నూతన యెరూషలేములో ప్రవేశింతుము.

Bible Mission HQ Guntur

**డిసెంబరు - 28వ తేదీ**

# నూతన సంవత్సరము

**సంఖ్యా. 6:22-26; లూకా. 2:21-32; అపో॥కార్య. 4:12.**

**ప్రార్థన:-** త్రియేక దేవుడవైన ఓ తండ్రీ! నూతన సంవత్సరములో నీ సన్నిధిలోకి, రాగల కృప దయచేసినందుకు నీకు వందనాలు. ప్రతి దినముకూడా మేము నీ సన్నిధికి రావలసి యున్నది. నీవు మా దగ్గరకు రావలసి ఉన్నది. గడిచిపోయిన దినములన్నియు సంవత్సరములన్నియు గడిచిపోయినవిగాని నీవు గతించక మాయొద్దనున్నావు అనేకులు గతించి మాలో వెళ్ళిపోయినారుగాని, నీవు మమ్ములను సజీవులుగా ఉంచినావు. నీ పని ఇప్పుడు మమ్మును ఆశీర్వదించుటయైయున్నది. నీకు, ఒకపని, మాకు ఒక పని, నీ పరిశుద్ధ చరిత్రనుండి మాకు వర్తమానము అనుగ్రహించవలెనని వేడుకొనుచున్నాము.

**ప్రసంగము:-** ప్రియులారా! నూతన సంవత్సరము ఆరాధన వాస్తవ్యులైన విశ్వాసులారా! ప్రభువు నామమందు పరిశుద్ధ చరిత్రలోని సంగతులు మీకు అందించవలెనని అనుకొను చున్నాము. నేను ఇప్పుడు మీకు జ్ఞాపకం చేసేది ఏమిటంటే

స్నేహితులెవరైనా సరే కనబడినప్పుడే హేపీ న్యూఇయర్ అందుము. దూరమునుండి ఉత్తరాలు వ్రాసి అందులో క్రొత్త సంవత్సరము ఆశీర్వాదములు కలుగునుగాక అని అంటున్నారు. ఈ రెండు విధములుగా ప్రపంచమంతటిలో ఈ దినమున అభినందించుకొందురు. మీకుకూడా ఆలాగే ఆశీర్వాదములు కలుగునుగాక. వెంటనే ఆశీర్వాదము మీకుకూడా కలుగునుగాక అంటాము. ఇద్దరము ఏకీభవిస్తున్నాము. అది ఒక చరిత్ర. అది ఆలాగుండగా ఇంకా ఏమున్నదంటే మనుష్యులైన మనవారు, మనకు నూతనమైన ఆశీర్వాదము కోరుచున్నట్లు దేవునివాక్యము కోరుచున్నది. వారు మనయొద్ద నిలువబడునట్లు దేవుని వాక్య గ్రంథము నిలువబడుచున్నది. మనుష్యులకంటె అధికముగా ఈ గ్రంథము చెప్పుచున్నది.

1. ప్రవచన ఆశీర్వాదము

2. వాగ్ధాన ఆశీర్వాదము

3. నెరవేర్పు ఆశీర్వాదము (ఆశీర్వాదముయొక్క వృత్తాంతము) ప్రవచన వాగ్ధానం.

4. ఆశీర్వాదము.

(1) ఈలోకమునకు రక్షకుని పంపిస్తానని, పంపక ముందు దేవుడు సెలవిచ్చెను. ఒక రక్షకుని మాత్రమేకాదు. ఇతర విషయములుకూడా రాబోయే సంగతి. (2) నీవీ ప్రకారము నడిస్తే నేను ఇటువంటి బహుమానము ఇస్తాను. అది వాగ్ధానము. (3) చరిత్ర అనగా ప్రవచనముయొక్క నెరవేర్పు. వాగ్ధానము యొక్క నెరవేర్పు. ఈ మూడు ఆశీర్వాదములే. నెరవేర్పు అయితే ఆశీర్వాదముయొక్క వృత్తాంతము. (4) ఇది ప్రవచనముకాదు, వాగ్ధానముకాదు, నెరవేర్పుకాదు, గాని ఒక ఆశీర్వాదం. ఒక చరిత్ర, ఒక ఆశీర్వాదము చరిత్రలోనుండి నలుగురు లేచి మనకు సెకండు ఇస్తున్నారు. ప్రవచన విషయం లూకా 1వ అధ్యాయములో క్రిస్మసు కథ ఉన్నది. ఆ కథలు మనకింక జ్ఞాపకములున్నవి. అవి, ఈ మంగళవారము ఒకపేరుగల మంగళవారమే అనగా (ఒక వారములో) క్రిస్మసు కథలో ఉన్న వర్తమానం మరియమ్మతో, దేవదూత కుమారుడు పుట్టునని చెప్పినపుడు మరియమ్మ ఒక మాట అన్నది. "నీ మాట చొప్పున నాకు జరుగునుగాక" లూకా 1:38. బల్లమీద నాలుగ రకములైన బహుమానములుంటే (ఆశీర్వాదములు) వీటిలో ఏదోయొకటి తీసికోమంటే ఒకరు ఒకటి మరియొకరు మరియొకటి తీసికుంటారు. ఎవరికేది ఇష్టమో అది తీసికొంటారు. అనగా 'నీ మాట చొప్పున జరుగునుగాక' అని అనుటయే. దేవుని వాక్యమందు ఆశీర్వాదము మనయెదుట ఉంటే, ఇది మనకు సంతోషకరమైన సంవత్సరము అన్నట్టే. నీ మాట చొప్పున నాకు జరుగునుగాక" అంటే ఫాలో ఇంద సేమ్ అన్నట్టే. మనుష్యులతో అన్నప్పుడు దేవునితో ఎందుకు అనకూడదు?

లూకా. 2:45 ప్రభువు ఆమెకు.....నమ్మిన ఆమె ధన్యురాలు అని ఎలిజబెత్తు అనెను. మరియమ్మ నమ్మెను. (జెకర్యా నమ్మలేదు) ప్రభువు చెప్పిన వర్తమానము ఆమె నమ్మింది గనుక ఆమె ధన్యురాలు. మరియమ్మ తొందరపడి

ప్రశ్నవేసింది గాని ఈ శుభవచనమేమిటో అని ఆలోచనలోకి దిగినదిగాని అవిశ్వాసముకాదు. విశ్వాసములోనుంచి నిశ్చయము తెలిసికొనుటకు అడిగినది ప్రశ్నమాత్రమే, గనుక నమ్మితే మనము ధన్యులము. 1. ప్రభువు చెప్పిన వర్తమానమునకు జవాబిచ్చుట. మరియమ్మ ఇచ్చింది. ఇది మనము నేర్చుకొనవలసినది. 2. రాబోయే సంగతి అనగా ప్రవచనము అదికూడా ఒక గొప్ప ఆశీర్వాదమే. యోహాను 11వ అధ్యాయములో ఏమి ఉన్నది! లాజరు చావు కథ ఉన్నది. అయినను అది దేవుని గ్రంథములో ఉన్నది. గనుక ఏది ఉన్న అశు భముకాదు. "నీకును నీ సంఘమునకు నిత్యమును జయము జయము".

మరణ చరిత్ర అంతా చదివితే ఒక్క మరణమే ఉన్నదా? ప్రభువు ఏమన్నాడు? నీవు నమ్మితే దేవుని మహిమ చూస్తావు. అది మరణ చరిత్రకాదు గాని జీవచరిత్ర. మరణ చరిత్రలో పునరుత్థాన చరిత్ర ఉన్నది గనుక భయపడుట ఎందుకు? దేవుని గ్రంథములోనివన్నీ శుభవచనములే. ఆమె నమ్మింది గనుక దేవుని మహిమను చూడగలిగెను.

1) మన విశ్వాసమునుబట్టి ఆశీర్వాదము

2) దేవునిని బట్టి ఆశీర్వాదము.

3) మనలనుబట్టి ఆశీర్వాదముయొక్క ఫలితము. ఆశీర్వాదము యొక్క ఫలితమునుబట్టి దేవునియొక్క సేవ. దేవుని వాక్యము తీస్తే ఒకరికి ఉరిపెట్టుకొనెను అని వచ్చింది గాని అది శుభంకాదు అనుకుంటారు గాని శుభమే. నీవు ఉరిపెట్టుకోవద్దు లేక ఆ పాపము చేయవద్దు అని గద్దింపుకొరకు వ్రాయించినది. ఆశీర్వాద వాక్యాలు వ్రాయబడితే, అతనికి ఆశీర్వాదము ఇచ్చాను నీకివ్వనా? అని చెప్పడానికి వ్రాయబడినది గనుక ఈ దినమందు ఇంకొక ఆశీర్వాదము కలుగునుగాక అని చెప్పెను. గనుక ఈ బైబిలును మీకు చూపించి ఈ ఆశీర్వాదము పొందండి అని చెప్పుతున్నాను.

క్రిస్మస్‌రోజు పండ్లు, మిఠాయిలు, అన్నంపెట్టి మీరు తీసికొండి అంటారు. అలాగే దైవగ్రంథములో మీకేవి కావలెనో అవి తీసికొనండి నేను చెప్పినవికాదు మీకిష్టమైనవి తీసికొండి.

షిమ్యోను కథలో ఏమి వ్రాయబడియున్నది? "ప్రభువుయొక్క క్రీస్తును చూడకముందు, మరణము చూడనని చెప్పబడెను. ఇది ప్రవచనము. అతడు నిరీక్షించాడు. ఆ ప్రకారం చూచాడు. ప్రవచనము ఆయన నిరీక్షణనుబట్టి నెరవేరింది. వాగ్ధానము మనము నెరవేర్చిన విధినిబట్టి నెరవేరెను.

ఉదా:- సిలోయము కోనేటికి వెళ్లడము, కడుగుకొనడము, అప్పుడు స్వస్థత రావడము. బైబిలంతా వెదకండి, తప్పకుండా ఈ మూడు ఉండును.

సంఖ్యాకాండములో దేవుడు తన భక్తులకు తెలిసిన ఆశీర్వాదం వారిని ముమ్మారు దీవించుమని, బోధకులు ముమ్మారు ఆశీర్వాదం సంఘమునకియ్యవలెను. సంఘము పొందవలెను. మీరిచ్చితే నేనిచ్చినట్లే అని దేవుని భావము. బోధకులయొక్క ఏర్పాటు ఇచ్చినట్లు 1) బోధకులు దేవుడిచ్చిన ఏర్పాటునుబట్టి ఇస్తే వాటిని పుచ్చుకోకపోతే ఎవరిది తప్పు? 2) ఆ ప్రకారము నేను చెప్పిన ఎలిజబెత్తు, మరియమ్మ, షిమోన్యు కథ, మార్త కథ సంఖ్యా కాండములోనిది. గుడిలో పాదిరిగారు ఇస్తే ఆశీర్వాదము నమ్మండి. నమ్ముట కథ అంతా ఉన్నది. ఈ నాలుగు కలిపి ముగిస్తాను.

ఉదా:- సూర్యుడు ప్రకాశించేటప్పుడు కిరణములు భూమిమీదకు వస్తున్నవి. మనము ఆ కిరణములోకి, వెళ్లకపోతే, అవి మనమీదికి వచ్చునా? అలాగే మనముకూడా ఈ నాలుగింటిలో మీరెక్కడ నిలువబడితే, అక్కడ ఆ కిరణము మామీద పడుతుంది. మీకు ఇష్టము మీకేది అవసరమో అక్కడ నిలువబడిన యెడల మీమీదకు ఆ కిరణములు పడును. క్రొత్త సంవత్సర ఆశీర్వాదములు మీకందరకు కలుగునుగాక!

**1-1-52లో గుంటూరులో అయ్యగారు చేసిన ప్రసంగము**

Bible Mission HQ Guntur

**డిసెంబరు - 29వ తేదీ**

# నూతన సంవత్సరము

**దా॥కీర్తన. 90:1; లూకా. 24:29; 2కొరింథి. 5:17**

**ప్రార్థన:-** త్రియేక దేవుడవైన ఓదేవా! నీయందు విశ్వాసముంచే వారికి నూతన సృష్టి అనుగ్రహిస్తావు. నీయందు విశ్వాసముంచువారికి సమస్తమును అనుగ్రహించినావు. విశ్వాసులందరికి క్రీస్తునందు నూతనసృష్టి ఇచ్చిరి. సృష్టియైనను కన్నులకు కనబడని నూతన సృష్టి అనుగ్రహించినావు గనుక వందనములు. రెండు విధములైన బహిరంగ నూతన సృష్టులను అనుగ్రహించినవు. మేము నూతన సృష్టికొరకు తయారయ్యే కృప ఇమ్మని వేడుకొనుచున్నాము.

పోయిన సంవత్సరము మాలో కొందరు చివరి దినమందు మధ్యరాత్రిలో ఒక వాక్యము ధ్యానించినాము. బేతేలు గృహములో ఆ వాక్యము సాయంకాలము కావచ్చినది. ప్రొద్దు గ్రుంకినది అనే వాక్యము. యెరూషలేమునుండి ఎమ్మాయికు ఒక బాట ఉన్నది. అది ఆమడ దూరమున్నది. ఇద్దరు శిష్యులు ఆ ప్రయాణములో ఉండగా ఆ దినమే పునరుత్థానము. ఆ వెంటనే వారితో సంభాషించుచు ప్రయాణము చేసిరి. వారితో కలిసికొని ఎమ్మాయి వెళ్ళేసరికి గొప్ప సంభాషణ జరిగినది. ఆ వేళకి ప్రొద్దు గ్రుంకినది. అది బహిరంగముగా ప్రపంచములో కనబడుకాలము. అలాగే ప్రొద్దుగ్రుంకిన పిమ్మట ఒకరోజు గడిచిపోయి ఒకదినమైనట్లు సంవత్సరారంభమునుండి చివరి దినమువరకు సంవత్సరమైపోయినది. అదే సాయంకాలముయొక్క ప్రొద్దుగ్రుంకుట. అది గతించిన సంవత్సరముయొక్క చివరి దినము వరకు సంవత్సరమైపోయినది. అదే సాయంకాలము యొక్క ప్రొద్దుగ్రుంకుట. అది గతించిన సంవత్సరముయొక్క చివరి దినము. మనయెదుట క్రొత్త సంవత్సరమును, మన వెనుక పాత సంవత్సరమును ఉన్నది. లూకా, క్లెయోపా ప్రభువు నడిచి వచ్చినది గతించిన కాలము. పాత సంవత్సర కాలము. వారి ఎదుట ఉన్నది. క్రొత్త సంవత్సర కాలము మనమందరమును వెనుక కాలమును, ముందు కాలమును చూడవలెను. 53వ సంవత్సరములో ప్రభువు ఎటువంటి ఉపకారములు చేసినాడో వాటి జాబితా నిమిత్తము స్తుతించుటకు చూడాలి. ముందుకెందుకు చూడాలంటే ఈ నూతన సంవత్సరములో ఏ దీవెన

ఉపకారములు చేస్తావో అని అడుగుటకును వెనుక సంవత్సరములోవలె ఈ సంవత్సరములోను ఎన్నో ఉపకారములు చేస్తాడని విశ్వాసమును బట్టి నమ్మి చూడాలి. రెండు వరుసలైనవి.

మూడవ వరుసయు, ఆ కథలోనేయున్నది. అది సాయంకాల ప్రొద్దుగ్రుంకు పాత సంవత్సరము వంటిదే. అది కథలోనేయున్నది. శిష్యులు సంభాషణ ఎత్తలేదు. ప్రభువే ఆరంభించెను. దానిలో ఎన్నో క్రొత్త సంగతులున్నవి. వానిలోని సంగతులు మూడవ వరుస.

**1.గద్దింపు:-** ఎందుకు మీరు దుఃఖముఖులైయున్నారు. నేను లేచినానుగా ఇక దుఃఖమెందుకు? అన్నట్లున్నది. ఇది మూడవ వరుసకు చేర్చిన మొదటిమాట. ఇది దుఃఖము గనుక సాయంకాలము వంటిదే.

**2. మరుపు:-** క్రీస్తు చనిపోయి అనుమాట లేఖనములో యున్నది. ఇది వరుసలోని రెండవమాట. ఇది సాయంకాలమువంటి మబ్బులోనిదే.

**3. అవివేకులు:-** వీరికి పాతనిబంధన బాగా తెలుసును. వారికి రక్షకుని నిరీక్షణ ఉన్నది. ఇప్పుడది తొలగిపోయింది. మందమతులారా ఇంకా ప్రొద్దుగ్రుంకి కారుమబ్బు వచ్చుచున్నది. ఈ మాటలు ప్రభువు నోట రావచ్చునా? ప్రొద్దుగ్రుంకి సాయంకాలమగు బాహ్యకాలము, లూకా, క్లెయోపాకు కనబడుచున్నది. అంతరంగములోని దుఃఖము, మరుపు, మందము కనబడినది.

**4. కనబడిన వరుస:-** ప్రభువు వారి హృదయములోని పొరపాట్లు ఎత్తిచూపగా వారు లేవలేకపోయిరి. నిద్రమత్తులన్నట్లుగానే ప్రభువా! సాయంకాలమైనది, ప్రొద్దుగ్రుంకినది, మాతో రమ్ము మా ఇంటిలో ఉండుమనిరి గాని వారు ప్రభువును గుర్తించకపోవుట ఇంకా ప్రొద్దుగ్రుంకుటే. లోపలికి వెళ్ళినా, భోజన బల్లయొద్ద కూర్చుండినా రొట్టె తీసికొని స్తుతించినా వారు గుర్తుపట్టలేదు.

బాటమీద కలిసికొని ప్రభువా! మా ఇంటికి రమ్మని అనడము ఒక సాయంకాలము. ఇప్పుడు పై నాలుగున్నవి.

దీపమును గుర్తించలేదు. సాయంకాలమై ప్రొద్దు గ్రుంకినా ఇంకా గుర్తించుటలేదు. పై నాలుగుచూస్తే ప్రొద్దు గ్రుంకుట మాత్రముకాదుగాని దాని

తర్వాత కాలము సూర్యుడు మరుగై అంధకారము క్రమ్మును. అలాగే గతించిన సంవత్సరములో విచార వార్తలు కలిగినప్పుడు దుఃఖముఖములై యుండలేదా? వారేకాదు. వారి ఎదుట ప్రభువున్నట్లు మనయెదుట ప్రభువు ఉన్నను ఏడ్చినాము. వారిలోని గుణములు మనలో ఉన్నవి. వారికంటె మనమింకా అజ్ఞానులము. వారికి ఒక నిబంధన తెలుసు. మనకు రెండు నిబంధనలు తెలుసు. దీనినిబట్టి దుఃఖముఖులమును, అవివేకులమును కాకూడదని నేర్చుకొన్నాము. 52 ఆదివారములు పాటాలు నేర్చుకొని, విచారాలప్పుడు, దుఃఖించినప్పుడు ప్రభువు మన ఎదుట ఉండి అవివేకులారా! మందమతులారా! అని గద్దించునని నేర్చుకొండి. డా॥మార్టిన్ లూథర్‌గారి భార్య నల్లగౌను వేసికొని ఇంట్లో తిరుగుచుండెను. కేథరిన్ ఎవరు చనిపోయిరి? ఇలాగు ధరించినాననగా ఎవరోకాదు ప్రభువే చనిపోయెనని చెప్పెను. ఆయన లేచినాడు అని ఆయన అన్నారు. ఇంకా లేవనట్లే దుఃఖముగా ఉన్నావు గనుక ఆయన లేచినాడనే సంతోషము నాలో చచ్చిపోయినది. గాన ఈ గౌను వేసికొన్నానని చెప్పియున్నది. ఆలాటిదే ఈ ఇద్దరిలో ఉన్న దుఃఖము.

లూకా, క్లెయోపా, పౌలు క్రీస్తునందు అభిమానులు. మోషే ధర్మశాస్త్రమెరిగినవారు. అభిమానులు వీధి ప్రసంగాలు చేసిన 70 మందిలో ఉండి చేసినవారే కాని గద్దింపు విన్నారు. అవివేకులు, మందమతులు అనే నిందలు వీరికి వచ్చినవి. మనమును ఎన్ని ఎరిగియున్నను మనమును అట్టివారమే. 1953వ సం॥ము పోయి 1954వ సంవత్సరము వచ్చినా 53వ సంవత్సరపు మందము, అవివేకమున్నా అట్టివారికి క్రొత్త సంవత్సరము 53వ సంవత్సరమే అని చెప్పాలి. వారిలో పాపములేదు. కాని సంగతులు చాలా ఎరిగినను మందమతి, అవివేకము, గుర్తించలేకపోవుట, పొరపాట్లు, దుఃఖముఖము, అవివేకమువల్ల మందమతివల్ల, మరుపు వచ్చినట్లుగా యున్నది. నీలోను అట్టివేవియు మీలోను అట్టివేవియు తీయకుండా సంతోషముగా యుండరని అట్లు చెప్పినాను. లోపలికి వెళ్ళి కూర్చుండుట, రొట్టెపట్టుకొని, స్తుతి చెల్లించుట మీరు గ్రహించగలరు.

రొట్టెవిరిచి వారికిచ్చినప్పుడు వారు గ్రహించిరి. ధర్మశాస్త్రము ఎరిగి బోధించినవారు దుఃఖమువల్ల గ్రహించలేదు. మనము వారికంటె

లోపంబుగలవారము. ఇంటి వెలుపల కథలో కండ్లకు మరుగనియు ఇంటిలోని కథలో కండ్లు తెరువబడుననియు ఉన్నది. మనకును ముందు కనబడి మన కండ్లలోని ముసుగు తొలగించి మన హృదయములోను ప్రభువు కనబడవలెను. ఉదా:- పంతులమ్మ గారికి గుండెనొప్పి, ఆమె అయ్యగారితో చెప్పి మిక్కిలి బాధలోనుండి బాధపడుచుండగా ప్రభువు బాధతీసివేయక నిలువబడి వాడుకొనెను. గనుక ప్రియులారా! మనమడుగునది దొరకకపోయినా ప్రభువు లేడనకూడదు. ఆయన వినలేదనలేదు, ఊరుకున్నారని విసుగుకొనకూడదు. తప్పక ఆయన కొంతకాలమునకైనా జయమిచ్చును.

1. నీకండ్లు తెరచి నీకు ప్రభువు ఈ సంవత్సరము కనబడి, సంతోషము అనుగ్రహించునుగాక! ఇది దీవెన 2. దుఃఖము, అవివేకము, మందము తొలగించివేసి ఆయన మీ ఎదుట ఉండి ఈ సంవత్సరము పొడువునా మీ కన్నులు తెరచి మీకు దర్శనభాగ్యమనుగ్రహించి మిమ్మును కాపాడును గాక! ఆమేన్.



Bible Mission HQ Guntur

డిసెంబరు - 30వ తేదీ

# క్రిస్మసు సంభాషణ (డ్రామా)

**లూకా. 2:** ప్రవేశం. క్రిస్మసు మరలా వచ్చెను. అతిథి అను పాట పాడవలెను.
(గొఱ్ఱెల కాపరులు మందకాచుకొంటు 6గురు కూర్చొని యుండుట).

1. దేవదూత (నిలిచి ప్రకాశమానమైన వెలుగుండవలెను) గొల్లలు భయపడుట. దేవదూత వారికి చెప్పుట.

**దూత:** భయపడకుడి. ఇదిగో ప్రజలకందరికి కలుగబోవు మహాసంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయు చున్నాను.

**గొల్లలు:** (అది విని ఆ మాటలు ఆశ్చర్యముతో దేవదూత వంకచూస్తు ఆలకించుచు నిలువబడవలెను). అయ్యో అయ్యో అనవలెను. దూతసైన్యము వెళ్ళిపోయే వరకు భయముతో ఉండవలెను).

**దూత:** దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీకు పుట్టియున్నాడు ఈయన ప్రభువైన క్రీస్తు. దేవదూత ఏమి చేయునో అది గొల్లలు ఇంకా ఏమిచెప్పునో అని ఆశతో ఎదురుచూచుట.

**దూత:** దానికిదే మీకానవాలు. ఒక శిశువు పొత్తి గుడ్డలతో చుట్టబడి యొక తొట్టిలో పండుకొనియుండుట మీరు చూచెదరు.

**దూత:** (దూత అక్కడ ఉండగా పరలోకసైన్యము వారిని చేరి కలిసికొందురు. అప్పుడు వెంటనే ఈ మొదటి దూత వారితో కలిసి నిలువబడుట. ఇప్పుడు దూతలు చేయు స్తోత్రములు. అందరి కలిసి) "సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయనకిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానమును కలుగునుగాక" (దూతలు వెళ్లిపోవుదురు).

(దేవదేవ అను పాటపల్లవి అందరును ఒక్కొక్క చరణమును ఒక్కొక్కరు పాడవలెను. సంఘముతో గొల్లలు తమలోతాము సంభాషించుకొనుట జరిగిన ఈ కార్యమును ప్రభువు మనకు తెలియజేయించియున్నాడు. మనము బేత్లెహేము వరకు వెళ్లిచూతము రండి (కూర్చుని).

**గొల్లలు:** (శిశువువద్దకు నడిచివెళ్లుట. మరియమ్మ, యోసేపు, శిశువు ప్రభువునుచూచి నమస్కరింపవలెను. గొల్లలు జరిగిన వృత్తాంతమంతయు

మరియమ్మతో చెప్పవలెను. గొఱ్ఱెల కాపరులు మరియమ్మకు జరిగిన సంగతులు చెప్పుట).

**1వ అమ్మాయి:–** మేము మందను కాచుకొనుచుండగా ప్రభువుదూత మాయొద్దకు వచ్చి నిలువబడెను.

**2వ అమ్మాయి:–** అప్పుడు ప్రభువుయొక్క మహిమ మా చుట్టు ప్రకాశించినది. మాకు చాలా భయమువేసింది.

**3వ అమ్మాయి:–** అప్పుడు ఆ దేవదూత మాతో చెప్పినది ఏమంటే "భయపడకుడి ఇదిగో ప్రజలకందరకు కలుగబోవు మహాసంతోషకరమైన వర్తమానము నేనుమీకు తెలియజేయు చున్నాను. అని చెప్పగా విన్నాము.

**4వ అమ్మాయి:–** మరియు ఆ దూత చెప్పినదేమంటే "దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీకొరకు పుట్టియున్నాడు.

**5వ అమ్మాయి:–** ఆయన (దూత) ఇంకొక మాట చెప్పెను. అదిఏమంటే "ఈయన ప్రభువైన క్రీస్తు దానికిదే మీకానవాలు. ఒక శిశువు పొత్తి గుడ్డలతో చుట్టబడి ఒక తొట్టిలో పండుకొనియుండుట మీరు చూచెదరు.

**6వ అమ్మాయి:–** వెంటనే పరలోక సైన్య సమూహము ఆ దూతయొద్దకు వచ్చిరి.

**7వ అమ్మాయి:–** వారందరు దేవునికి స్తుతి చేసినారు.

**8వ అమ్మాయి:–** ఏలాగంటే సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమ.

**9వ అమ్మాయి:–** ఆయనకిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానము కలుగునుగాక!

**10వ అమ్మాయి:–** ఆ దూతలు మావద్దనుండి పరలోకమునకు వెళ్లిపోయిరి.

11వ అమ్మాయి:– జరిగిన ఈ కార్యమును ప్రభువు మాకు తెలియజేయించినారు.

12వ అమ్మాయి:– మనము బేత్లెహేము వరకు వెళ్లి చూతము రండి అని ఒకరితో ఒకరము చెప్పుకొని వచ్చినాము.

13వ అమ్మాయి:– అమ్మా దూత మాకు చెప్పినట్లుఇప్పుడు చూచుచున్నాము. చాలాసంతోషము. వెళ్లివస్తాము. తథాస్తు.